ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha


Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 180 పేజీలు: 12 వెల: 6.50

మన ఒలింపిక్స్ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం: ప్రధాని మోడీ

అమర్‌నాథ్‌కు రికార్డు స్థాయిలో భక్తుల రాక 5లో

# పేదరిక నిర్మూలనే లక్ష్యం



- తొలి 10 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకోవాలి
- వృద్ధిరేటు 15% లక్ష్యంగా పనిచేస్తాం
- 2047 నాటికి భారత్ మొదటి మెట్టుపైకి రావాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 28,ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఆయన ఢిల్లీ పర్యటనలోని కీలకంశాలు, నీతిఆయోగ్ సమావేశ విషయాలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్‌లో వివరించారు.పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికి సంక్షేమ వర్తింపచేయవచ్చునన్నారు. తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు.

వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పేదరికంలేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లో కృతిమమేధ (ఎఐ)ను అనుసంధాం చేసామన్నారు. రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు.వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటరీ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు. విభజన కష్టాలు అధికమించి >>2



# పాత పథకాలకు కొత్త పేర్లు..

## డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజనం

## సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యామిత్ర

**విజయవాడ,జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాలకు ప్రస్తుతమున్న పేర్లను ప్రభుత్వం తీసివేసింది. విద్యావ్యవస్థలోని పలు పథకాలకైతే గత ప్రభుత్వం పెట్టిన పేర్లను ప్రస్తుత గవర్నమెంట్ తొలిగించింది.ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తన ఎక్స్ ఖాతాలో ఈ విషయంపై స్పష్టతను ఇస్తూ పోస్టింగ్ పెట్టారు.రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకతీతంగా తీర్చిదిద్దాలని పలు పథకాలకు కొత్తపేర్లు పెడుతున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు.జగనన్న అమ్మఒడి స్థానంలో తల్లికి వందనం, జగనన్న విద్యాకానుక స్థానంలో భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, జగనన్న గోరుముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడిభోజనం,"మన బడి నాడు.నేడు" స్థానంలో 'మన బడి- మన భవిష్యత్తు' పేర్లు ఖరారు చేసారు. ఇక విద్యాసంస్థల్లో కౌమర బాలికలకు నిర్దేశించిన 'స్వేచ్ఛ' పథకం స్థానంలో బాలికా రక్ష. జగనన్న ఆణిముత్యాలు స్థానంలో అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లను ఖరారు చేసినట్లు తన ట్వీట్ మంత్రి నారా లోకేష్ వివరించారు.ప్రభుత్వం మంచి పథకాలకు జాతి గర్వించదగిన >>2

# కేంద్ర పథకాల్లో మార్పులు చేయొద్దు

## సిఎంల సమావేశంలో ప్రధాని మోడీ

### కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం ఉండరాదన్న పిఎం




ఆదివారం బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 28:** వికసిత్‌భారత్ లక్ష్యసాధనకోసం కార్యాచరణను మరింత వేగవంతంచేసుకోవాల్సిన అవసరంఎంతైనా ఉందని ప్రధానిమోడీ బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేసారు. ఆదివారం రెండోరోజు కూడా బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులతో మోడీ సమావేశం అయ్యారు. 13 బిజెపిపాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 15 మంది డిప్యూటి సిఎంలు ఈసమావేశంలో పాల్గొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల ఉపముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలమధ్య ఉమ్మడి సమన్వయంపై ప్రధానిమోడీ ప్రత్యేకించి అవగాహన, సమన్వయ లోపం ఉండకూడదని పేర్కొన్నారు. ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ లక్ష్యం సాధించే అంశంపై కూడా చర్చించారు. కొత్త విద్యా విధానంపైనా విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయి. విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కూడా హాజరయి విద్యాశాఖపై డిజిటల్ నివేదికిచ్చారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమతమ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజెంటేషన్లు ఇచ్చారు.

రెండురోజుల ముఖ్యమంత్రి మండలి శనివారం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. కేంద్రం అమలు చేస్తున్న పేద సంక్షేమ పథకాలను తారుమారుచేయరాదని, పథకంలో ఎలాంటి తగ్గింపుచేయడం, లేదా ఏమీ జోడించకూడదని కూడా ప్రధానిమోడీ సూచించారు. ప్రధానమంత్రి అన్నయోజన కింద కేంద్రప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఐదు కిలోల >>2



# వరద ధాటికి పల్లెలు విలవిల

## ఉప్పొంగుతున్న గోదావరి, శబరి

## డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో జలదిగ్బంధంలో 191 గ్రామాలు

## నదులను తలపించిన రహదారులు

గోదావరి-శబరి సంగమం వద్ద నీటమునిగి శబరి వంతెన

**చింతూరు జులై 28 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులకు పోటెత్తిన వరద గ్రామాలకు గ్రామాలను ముంచెత్తింది.డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో జలదిగ్బంధంలో 191 గ్రామాలు చిక్కుకోగా, రహదారులన్ని నీట మునిగి నదులను తలపించాయి. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 53అడుగులు దాటి ఆదివారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది.శబరినదికి ఉపనది అయినా సీలేరు నదిపై ఉన్న డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో చింతూరు మండల కేంద్రంతో పాటు శబరినదికి ఇరువైపుల ఉన్న వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. శనివారం రాత్రి నుంచి వరదతాకిడి పెరగటంతో గోదావరి,శబరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోయింది.వేలాది కుటుంబాలు సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించి పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.ఒక్క అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో మొత్తం 191 గ్రామాలు వరద ముంపునకు గురైనట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. గోదావరికి భద్రాచలం వద్ద 58.5అడుగుల ఎత్తులో వరద వచ్చినప్పుడు వరదముప్పునకు గురయ్యే గ్రామాలు ఈసారి 53అడుగుల వద్దే శబరి నది ప్రభావంతో మునిగిపోయాయి.

నాలుగు మండలాల్లో 35746 కుటుంబాలు ముంపునకు గురైనాయి. వీటితో పాటు దేవిపట్నం మండలంలోని చాలా గ్రామాలు నీటమునిగాయి. గోదావరి, శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో ఉన్న మొత్తం ప్రాజెక్టుల్లో కేవలం మూడు ప్రాజెక్టులు తప్ప అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నాయి.గోదావరి,శబరి వాటి ఉపనదుల పరివాహ ప్రాంతాల్లో తుఫాన్లు,భారీ వర్షాలు సంభవిస్తె పెనుప్రమాదం పొంచిఉంది.ఇప్పటి వరకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మూడవ ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులను దాటి క్రమంగా తగ్గుతుంది. 1986లో భద్రాచలం వద్ద గోదావరికి అత్యధికంగా 75.60 అడుగులు మేర వరద వచ్చింది.ఈ తరువాత 2022లో 71.30అడుగులు వరద స్థాయి వచ్చింది.ఈ ఏడాది అంతకంటె అధిక వర్షపాతం నమోదుకావటం, పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో ఇంకా భారీ వరదలు వస్తాయన్న భయం మాత్రం ముంపు గ్రామాల ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తుంది.ఇప్పటి వరకు వచ్చిన వరదలను పెద్దగా లెక్కలోకి తీసుకోకపోయినా రానున్న రోజుల్లో ప్రమాదం మాత్రం పొంచి ఉంది.శబరి నది ప్రభావంతో ఒక్క రోజులో ముంపు గ్రామాల సంఖ్య 191 చేరింది.

దాదాపు 10రోజులుగా గోదావరి,శబరి నదుల్లో వరద పెరగటం,తగ్గటంతో ప్రజలు,అధికారులు సైతం తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. 191 గ్రామాలు ముంపునకు గురి అవ్వగా >>2

## సహాయక చర్యల్లో ప్రమాదం బోటు బోల్తాపడి యువకుడి దుర్మరణం 3లో

# తెలంగాణ, ఎపి కర్ణాటక మధ్య కొత్త జాతీయ రహదారి

**విజయవాడ.జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ రహదారుల అనుసంధానంలో భాగంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కార్యచరణను వేగంగా అమలు చేస్తోంది.ఇందులో భాగంగా పలు నూతన జాతీయ రహదారులను ఏర్పాటు చేస్తోంది. 'మాస్టర్ ప్లాన్ ఫర్ నేషనల్ హైవేస్ విజన్-2047' జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుంది. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్- కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ నూతన జాతీయ రహదారి నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు భవిష్యత్తులో ట్రాఫిక్ అవసరాల కోసం మరో జాతీయ రహదారి అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రస్తుతం నాలుగు వరుసల హైవే ఉంది. అదనంగా నూతన రహదారిని నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 'మాస్టర్ ప్లాన్ ఫర్ నేషనల్ హైవేస్ విజన్-2047'లో ఈ రహదారిని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించింది.

నాగ్‌పూర్- హైదరాబాద్ - బెంగళూరు నగరాల మధ్య రాకపోకలను మరింతగా పెంచాలని కేంద్రం రెండేళ్ల కిందట నిర్ణయించింది. ప్రయాణ సమయాన్ని మరింతగా తగ్గించేలా ఈ మేరకు రహదారిని అందుబాటులోకి తీసుకురావాలన్నది వ్యూహం..నాగ్‌పూర్ నుంచి బెంగుళూరు వరకు జాతీయ రహదారి నిర్మాణానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది హైదరాబాద్ నుంచి బెంగుళూరునుకూడా అనుసంధానించాలని నిర్ణయించింది. అందుకోసం సవివర నివేదిక (డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు- డిపిఆర్)ను రూపొందించేందుకు కసరత్తు చేపట్టింది. >>2

# ఢిల్లీలో ఘోరం ఐఎఎస్ స్టడీ సెంటర్‌లోకి వరద నీరు

## తెలంగాణ విద్యార్థిని సహా ముగ్గురు మృతి



తానియా సోని (ఫైల్)

**న్యూఢిల్లీ,జులై 28:** దేశరాజధాని నగరంలో రావూస్ ఐఎఎస్ అకాడమీలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. సివిల్స్ సాధించాలన్న కలతో శిక్షణ కోసం వచ్చి ఇలా ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలిచివేసింది. భారీ వర్షాలతో కోచింగ్‌సెంటర్ బేస్‌మెంట్‌లోకి భారీగా వరదనీరు పోటెత్తడంతో తెలంగాణకు చెందిన తానియా సోని, యుపికి చెందిన శ్రేయా యాదవ్, కేరళకు చెందిన నవీన్ డెల్విన్‌లు ప్రాణాలు కోల్పోయారు. సివిల్ సర్వీసెస్‌పై ఇష్టంతోనే ఏప్రిల్‌లో శ్రేయా యాదవ్ ఘజియాబాద్‌నుంచి ఢిల్లీకి వచ్చినట్లు ఆమె కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఆమె మరణ వార్తను వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘటనలో కోచింగ్ సెంటర్ అధికార యంత్రాంగం తీరును శ్రేయ అంకుల్ శుభాంగ్ యాదవ్ తీవ్రంగా తప్పుపట్టారు. నిన్న సాయంత్రం టివిలోన్యూస్ చూస్తుంటే ఈఘటన తెలిసిందని, వెంటనే శ్రేయకోసం కాల్‌చేసా కాని మాట్లాడలేకపోయానని అటు కోచింగ్‌సెంటర్‌కానీ, ఇటు అధికారులు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, తీరా మార్చురీ దగ్గరకువెళ్లి మృతదేహాలను గుర్తించేందుకు చూపించాలని అడిగితే నిరాకరించారని, ఇది పోలీస్ కేసు అని చెప్పారు. చివరికి >>2




# 'ఉచిత బస్సు'పై నివేదిక రెడీ

- ఆర్టీసీపై నెలకు రూ. 250 కోట్ల అదనపు భారం
- పథకంపై నేడు సిఎం సమీక్ష

**విజయవాడ, జులై28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ప్రచారం సమయంలో 'సూపర్ సిక్స్' పేరిట ఇచ్చిన హామీల్లో అత్యంత ప్రాధాన్యత అంశం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం అమలుపై ఆర్టీసి అధికారులు అధ్యయన నివేదికను సిద్ధం చేశారు. ఈ నివేదికను అనుసరించి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎపిఎస్‌ఆర్టీసికి నెలకు రూ.250 కోట్ల వరకు భారం పడుతుందని అంచనాగా ఉంది. ఇప్పటికే ఈ పథకం అమలుచేస్తున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లిన అధికారులు అక్కడ ఏయే బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ ఎలా తదితరాలన్నీ అధ్యయనం చేశారు. సిఎం చంద్రబాబు ఆర్టీసి, రవాణా శాఖలపై సోమవారం నిర్వహించనున్న సమీక్షలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుపై కీలక చర్చ జరగనుంది.

ఈ నేపథ్యంలో అధికారులు ముందుగా నివేదికను రూపొందించారు. ఎపిఎస్‌ఆర్టీసిలో నిత్యం సగటున 36-37 లక్షల మంది ప్రయాణిస్తున్నారు.ఇందులో 40 శాతం మంది అంటే 15 లక్షల వరకు మహిళలు ఉంటున్నారు. వీరికి ఉచిత ప్రయాణం అమలుచేయాల్సి ఉంటుంది. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు, హైదరాబాద్ నగరంలో తిరిగే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారు. కర్ణాటకలోనూ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో, బెంగుళూరులోని సిటీ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించే విధానం అమలు చేస్తున్నారు. తమిళనాడులో చెన్నై, కోయంబత్తూరు నగరాల్లోని సిటీ సర్వీసుల్లో మాత్రమే మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు.

ఎపిలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులతో పాటు, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోని సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసుల్లో ఉచిత సదుపాయం కల్పించేందుకు వీలుంది. తెలంగాణ, కర్ణాటకల్లో మహిళలకు జీరో టికెట్ జారీ చేస్తున్నారు. ఆటికెట్‌పై ఛార్జీ సున్నాఅనేఉన్నా టికెట్లిచ్చే యంత్రంలో మాత్రం అసలు ఛార్జీ నమోదవుతుంది. ఇలా మహిళలకు జారీచేసిన సున్నా టికెట్ల మొత్తం విలువను ఆర్టీసీ అధికారులు లెక్కించి రీయింబర్స్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాది స్తున్నారు. తెలంగాణ, కర్ణాట >>2



ఆదివారం అనంతపురంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ

# సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటాం

## వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

## గత ప్రభుత్వం అనేక రకాలుగా ఉద్యోగులను వేధించింది

## ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ

**అనంతపురం న్యూటౌన్, జులై 28 ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కలిసి కట్టుగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ, ఉద్యోగుల, కార్మికుల, పెన్షనర్ల ఐక్య వేదిక ఛైర్మెన్ కె.ఆర్,సూర్యనారాయణ వెల్లడిం చారు. ఆదివారం నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో గ్రామ-వార్డు సచివాలయల ఉద్యోగుల రాష్ట్ర సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మొదట నగరంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ...సచివాలయ వ్యవస్థ గత ప్రభుత్వ హాయంలో ఎలాంటి దిశా నిర్దేశం లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను లీగలైజేషన్, సర్వీసు రూల్స్, ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు వర్తించకుండా నూతన విధానాలతో వారిని తీవ్ర నిర్ల క్ష్యం చేశారని మండిపడ్డారు. సచివాలయ వ్యవస్థలో ఉద్యోగాలు సాధించిన వారికి ప్రత్యేకమైన టెస్టులు నిర్వహించి వారికి ఇబ్బందులను ఎదుర్కొనేలా చేశార న్నారు. ఆటెస్టులు ప్రస్తుతంఉన్న ఆర్డీవోలు >>2



భారీ చేపను సముద్రం నుండి క్రేన్ సహాయంలో బయటకు తీస్తున్న దృశ్యం

# 1500 కిలోల భారీ చేప

## మచిలీపట్నం సముద్రంలో లభ్యం

## కొనుగోలు చేసిన చెన్నై వ్యాపారులు 3లో



చింతూరులో నీటమునిగిన ప్రధాన రహదారి

# పల్లెలు విలవిల

>> మరో 135 గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. కూనవరం–వి. ఆర్. పురం మండలాలను కలిపే శబరి వంతెన నీటమునిగింది. శబరి నది ప్రభావంతో చింతూరు మండల కేంద్రంతో పాటు చింతూరు మండలంలోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, కూనవరం, వి. ఆర్. పురం మండలాల్లో శబరినది ప్రభావం తీవ్రంగా ఉంది. కూనవరం, వి. ఆర్. పురం మండల కేంద్రాలు నీటిమునిగాయి. చింతూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి నీటిమునిగిపోయింది. చింతూరు నుండి చట్టి గ్రామాలను కలిపే రహదారితో పాటు యన్. హెచ్. 30, యన్. హెచ్. 326పూర్తిగా వరదనీటిలో మునిగిపోయాయి. భద్రాచలం నుంచి విలీన మండలాలతో పాటు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లను కలిపే అన్ని మార్గాలు వరదనీటి చిక్కుకున్నాయి. శబరినదికి భారీగా వరద చేరటంతో ఎక్కడి వాహనాలు అక్కడే చిక్కుబడిపోయాయి. అధికారులు, లాంచిలు పడవల సహాయంతో సహాయక చర్యలను చేపట్టగా స్థానికులు, జెకె ట్రస్ట్, వివిధ యూనియన్లు మునిగిపోతున్న ప్రజల ఇండ్ల నుండి సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు వేలకుటుంబాలు పునరావా కేంద్రాలు తరలిపోయాయి అంటె పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టె అర్ధం చేసుకోవచ్చు. వరదలతో విసిగి వేశారిన ప్రజలు ఇక ఇబ్బందులు మేము పడలేం. ఈ నరకం మాకొద్దు. పరిహారం ఇవ్వండి పంపించండి అంటు నాలుగు మండలాల్లోని అనే గ్రామాల్లో వరదనీటిలో దిగి ఆందోళన చేపట్టారు. చింతూరులో ప్రధాన రహదారిపై ప్రజలు ఆందోళనకు దిగటంతో అక్కడకు చేరుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని హామి ఇచ్చారు. ఇప్పటికే ముంపు మండలాల్లో వరద పరిస్థితిని చక్క దిద్దటానికి రూ॥5కోట్ల నిధులు విడుదల చేయగా, బియ్యం, నిత్యవసరాలు, ఇతర సౌకార్యాలతో పాటు ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి రూ॥3వేల నగదు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేసింది. ఇలా వరద పేరుతో ఎటా ప్రభుత్వానికి రూ॥10 నుంచి 20కోట్ల వృదా ఖరు పెట్టాల్సి రాగా, వందల కోట్ల ఆస్తి నష్టం సభవిస్తుంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటె ఆగష్టు నెలను తలుచుకోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది గోదావరి, శబని నదుల ఉగ్రరూపంతో వరద ప్రభవిత గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితి.

# నిర్మూలనే లక్ష్యం

>> మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులు లేవు.. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్ వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. వాళ్లు దాచుకున్న సొమ్మును లాగేశారు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ. 40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు. అయిదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ విధానాలు ఇప్పటి ఆర్ధిక పరిస్థితులు, సంపద సృష్టి తదితరంశాలు చర్చించామన్నారు. కేంద్ర ఆర్ధిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ. 15వేల కోట్లు కేటాయించింది. నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ. 12500కోట్లు నిధులు కేటాయింపుతో పాటు, కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. గత ప్రభుత్వ హాయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు. ప్రాజెక్టులపై మూలధన వ్యయం 56శాతం తగ్గించారన్నారు. శ్వేత పత్రాలతో ఏపీకి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు. మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. 2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది. 2019–24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ. 1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక, ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ. 19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు.

16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. లాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. ఆదాయ వృద్ధి పరిమితంగా ఉన్నప్పటికి ఖర్చులు అపరిమితంగా ఉన్నాయన్నారు. అప్పులు చెల్లింపు బాధ్యతలు బాగా పెరిగాయన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ. 4వేలు పెంచామన్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్ధం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు అమరావతి, పోలవరం, ఇంధనశాఖ, రెవెన్యూ, ఆర్థికశాఖ, శాంతిభద్రతలు, ఇసుక అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసామన్నారు. ప్రజలందరికి అందుబాటులో ఉంచేందుకు వీలుగా అంతర్జాలం ఉంచామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా తమ ప్రభుత్వ అభ్యున్నతి బాటలో అడుగులు ముందుకు వేస్తోందన్నారు, ఎపి అంటేనే అమరావతి, పోలవరమన్నారు. ఈ విషయాన్ని అందరు గమనించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.



పారిస్ ఒలింపిక్స్‌కు హాజరైన నటుడు రామ్‌చరణ్ అభిమానులతో కలిసి ఫోటోకు ఫోజ్ ఇచ్చిన దృశ్యం

# మార్పులు చేయొద్దు

>> బియ్యం ఇస్తున్నదని ఇందులో ఏ ఆహారపదార్థాన్ని పెంచకూడదు తగ్గించకూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అన్ని రాష్ట్రాల్లో నూరుశాతం అమలుచేయాలని, కానీ కేంద్ర పథకాల్లో ఎలాంటి మార్పులుచేయవద్దని బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు, డిప్యూటి సిఎంలకు సూచించారు. ప్రభుత్వపథకాలు నిశితంగాపరిశీలించి ప్రజలపై ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్ధంచేస్తుందని అందుకే అందులో ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రధాని వెల్లడించారు. బిజెపి పాలితరాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమపథకాలు విస్తృత వ్యాప్తిలో ఉండాలని ఆ అవసరం పార్టీకి ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని చెప్పారు. వీటిని సుపరిపాలనకు ఉదాహరణలుగా చెప్పాలని తెలిపారు. సమాజంలోనివివిధ వర్గాలకు ముఖ్యంగా పేదలకు సాయం చేసేందుకు బిజెపిపాలిత ప్రభుత్వాలుచేస్తున్న ప్రయత్నాలను ప్రధాని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలుతెలిపాయి. ముఖ్యమంత్రుల మండలి సమావేశానికి యుపినుంచి యోగి ఆదిత్యనాథ్, అస్సాం నుంచి హిమంతబిశ్వశర్మ, రాజస్థాన్‌నుంచి భజన్‌లాల్‌శర్మ, ఒడిశానుంచి మోహన్‌చరణ్‌మాఝీ, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, హర్యానా, మణిపూర్, ఛత్తీస్‌ఘర్ సిఎంలు హాజరయ్యారు.

# స్టడీ సెంటర్‌లోకి వరద నీరు

>> మృతుల్లో శ్రేయా యాదవ్‌పేరు ఉన్న పేపర్‌ని చూపించాని వాపోయారు. ఇదిలా ఉంటే కోచింగ్ సెంటర్‌లో ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీపోలీసులు వేరువేరు బృందాలు ఏర్పాటుచేసారు. కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అరెస్టు చేసారు. హత్యానేరంతోపాటు పలు సెక్షన్లకింద రాజేందర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదుచేసినట్లు డిసిపి హర్షవర్ధన తెలిపారు. అభిషేక్‌గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. బేస్‌మెంట్ నుంచి మూడు మృతదేహాలను తీసామన్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. స్టోర్‌రూమ్‌ను లైబ్రరీగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలతో వరదసంభవించిన సమయంలో 18 మందికిపైగా విద్యార్థులు అక్కడ ఉన్నారని, బేస్‌మెంట్‌గేట్ మూసివేసినా వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో నీరు లోపలికి ప్రవేశించిందన్నారు. ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజి పరిశీలిస్తున్నామని, ఇన్‌స్టిట్యూట్‌కు సమీపంలోని వ్యక్తులను గుర్తించి వారిని ప్రశ్నిస్తున్నట్లు డిసిపి తెలిపారు. స్టడీ సర్కిల్‌వద్ద వందల సంఖ్యలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కోచింగ్‌సెంటర్ నిర్వాహ కులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఐదు ఫైరింజన్ల సాయంతో వరదనీటిని తొలగించారు. కొన్ని గంటల తర్వాత తానియా, శ్రేయ నవీన్‌ల మృతదేహాలను వెలికి తీసారు.

# కాలిఫోర్నియాలో ఆగని కార్చిచ్చు!

**కాలిఫోర్నియా, జులై 28:** ఉత్తర కాలిఫోర్నియాలో ఒక వ్యక్తి చేసిన పనితో మొదలైన కార్చిచ్చు 'ది పార్క్‌ఫైర్' అంత్యంత వేగంగా వ్యాపిస్తోంది. గంటలకు 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చొప్పున అడవిని కాల్చి బూడిద చేస్తోంది. ఒక వ్యక్తి కావాలని అడవికి నిప్పు పెట్టడంతో నాలుగు రోజుల క్రితం ఈ కార్చిచ్చు. మొదలైనట్లు అనుమానాలున్నాయి. ఓ వ్యక్తి కాలిపోతున్న కారును రోడ్డు పక్కకు దొర్లించడంతో మంటలు మొదలైనట్లు సమాచారం. దాంతో 42ఏళ్ల అనుమానితుడిని అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఇది ఈశాన్య చికోలో 3,48,000 ఎకరాలను దహనం చేసింది. కాలిఫోర్నియాలోని బుట్టే టెహమ్మా కౌంటీ స్టేట్ ఎమర్జెన్సీ ప్రకటిస్తున్నట్లు గవర్నర్ గవిన్ న్యూసమ్ ప్రకటించారు. ఇప్పటి కార్చిచ్చును ఆర్పేందుకు దాదాపు 2,500మంది అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నా పెద్దగా పురోగతి లేదు. 16 హెలీకాప్టర్లను మోహరించారు. ముఖ్యంగా ఎత్తైన కొండలు, గాలుల కారణంగా అదీనిని అడ్డుకోవడం కష్టంగా మారింది. కొన్ని చోట్ల మంటల సుడులు ఏర్పడుతున్నాయి. ఈ ఏడాది కాలిపోర్నియాలో రాష్ట్రంలో ఎదుర్కొన్న అదిపెద్ద కార్చిచ్చు ఇదే. కాల్‌ఫైర్ సంస్థ కమాండర్ బిల్లీ సీ మాట్లాడుతూ ఈ మంటలు గంటకు పైగా 5,000 ఎకరాలకు వ్యాపిస్తున్నాయని చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది సంఖ్యను మూడు రెట్లు పెంచినట్లు వెల్లడించారు అయినా సరిపోవడం లేదని చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భారీగా గడ్డి పెరగడంతో దళాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఒక్కరోజు 1.5 లక్షల ఎకరాలు కాలిపోయినట్లు వెల్లడించారు. కాగా, ప్రస్తుతం వందల సంఖ్యలో కార్చిచ్చులు అమెరికా, కెనడాల్లో వ్యాపించాయి. ది నేషనల్ ఇంటర్ ఏజెన్సీ ఫైర్ సెంటర్ ప్రస్తుతం అమెరికాలోని పశ్చిమ తీరంలో వ్యాపించిన 102 కార్చిచ్చులపై దృష్టి పెట్టింది.

# కొత్త జాతీయ రహదారి

>> ఈ మేరకు డిపిఆర్ తయారీకి గుత్తేదారును ఎంపిక చేసేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ టెండర్లు ఆహ్వానించింది. టెండర్ల దాఖలుకు ఈ ఏడాది సెప్టెంబరు 12వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని నూతన మార్గాన్ని ఆరు వరుసల్లో నిర్మించాలన్నది ప్రతిపాదన. తొలుత 12 వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలన్న ప్రతిపాదన వచ్చినప్పటికీ ఆరు వరుసలకే పరిమితమైనట్లు ఉన్నతాధికారి చెప్పారు. అయితే ఒకేసారి ఆరు వరుసలుగా నిర్మిస్తారా? తొలుత నాలుగు వరుసలు నిర్మించి, తర్వాత మరో రెండు వరుసలను విస్తరిస్తారా? అన్నది ప్రస్తుతానికి స్పష్టత లేదు. డిపిఆర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆ అధికారి వివరించారు.

# పాత పథకాలకు కొత్త పేర్లు..

>> మహనీయుల పేర్లు పెట్టడం సముచితమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు మహనీయులు పేర్లు పెట్టిన సిఎం చంద్రబాబు, మానవ వనరుల మంత్రి లోకేష్‌కు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తమ నిర్ణయాన్ని స్వాగతించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యామంత్రి నారాలోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం నుంచి అధికారంలో ఉన్న నేతల పేర్లతోనే ఆయన సంక్షేమ పథకాలను కొనసాగించడం ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఆ ఆనవాయితీకి స్వస్తి చెప్పింది. దేశాధ్యక్ష పదవితో పాటు, ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపసంచాలకునిగా వ్యవహరించిన సర్వేపల్లి రాధాకృష్ణ పేరు పెట్టడం స్వాగతించదగిన విషయంగానే చెప్పాలి. విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చారు. ఆయన పేరిట జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించబడుతుంది. డొక్కా సీతామ్మ గోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన ఈ మహనీయురాలు అడిగిన వారికికాదనకుండా అన్నదానం చేసి. ఖ్యాతి గడించారు. తమిళనాడుకు చెందిన వారైనప్పటికి అబ్దుల్ కలామ్ అజాద్ మన రాష్ట్రంలోనే కేంద్రీకరించి, విజ్ఞానరంగంలోను అంతరిక్ష రంగంలో అనేక అద్భుతాలు సృష్టించారు. రాష్ట్రపతిగా చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు.

# 'ఉచిత బస్సు'పై నివేదిక రెడీ

>> కల్లో గతంలో ఆర్టీసి బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియా 65–70 శాతం ఉండగా మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాక 95 శాతానికి చేరింది. ఎపిఎస్‌ఆర్టీసిలో ఒఆర్ 69–70 శాతం మధ్య ఉంది. ఉచిత ప్రయాణం అమలైతే అది 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ కర్ణాటకల విధానమే ఇక్కడా అమలుచేస్తే ఎపిఎస్‌ఆర్టీసికి నెలకు రూ. 250 కోట్ల వరకు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. టికెట్ల రూపంలో వచ్చే రాబడి, స్టూడెంట్, సీజనల్ పాస్‌లు, తదితరాలన్నింటి రూపంలో ప్రతి నెలా ఆర్టీసికి రాబడి తగ్గుతుంది. మరోవైపు ఆర్టీసికి టికెట్ల ద్వారా నెలకు సగటున రూ. 500 కోట్లు వస్తుండగా, ఇందులో రూ. 220 కోట్ల వరకు డీజిల్‌కే వెచ్చిస్తారు. ఆర్టీసి ఉద్యోగుల జీతాలను ప్రభుత్వం చెల్లిస్తున్నందున రాబడిలో నెలకు సగటున రూ. 125 కోట్లు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తే ప్రభుత్వం ఆర్టీసి నుంచి ప్రతి నెలా 25% సొమ్ము తీసుకోకుండా వదులుకోవాలి. మరో రూ. 125 కోట్ల వరకు ఆర్టీసికే ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ఎంత పరిధి వరకు అమలు చేయాలి, ఏయే సర్వీసులకు వర్తింపజేయాలనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

>> పాస్ కాని పరిస్థితి ఉండేదని దీంతో ఆ పరీక్షను రద్దు చేసేందుకు ఎపిజిఇఎ ముందుండి పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. వివిధ ఆసోసియేషన్లకు సంబంధించి తాము తప్పుడు మాటలు చెప్పానని, ఎప్పటికీ ఎన్నటికీ ఉద్యోగుల పక్షాన పోరాడిన ఏకైక అసోసియేషన్ తమదేనని స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగుల గౌరప్రదమైన జీవన విధానానికి ప్రత్యేక దృష్టితో చూడాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వ హాయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి న వచ్చిందన్నారు. తనను చంపడానికి కూడా గత ప్రభుత్వం వెనుకాడలేదన్నారు. అన్ని ఒడిదడుకులను ఎదుర్కొని తాను బలంగా నిలబడి ఆనాటి ప్రభుత్వంతో పోరాటం చేశానన్నారు. నాయకుడికి ఉండాల్సి న ప్రధాన లక్షణాలలో అన్ని లక్షణాలు కలిగి ఉండి ఉద్యోగులకు గౌరవ ప్రదమైన ఔన్నత్యాన్ని అందించే లక్ష్యంతో తాను ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడతానన్నారు. ఇతర సంఘాల లాగా ప్రభుత్వాలకు కొమ్ముకాయడం, వారు చెప్పినట్లు తల ఊపడం తనకు చేతకాదన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దల మన్ననల కోసం ఉద్యోగులను తాకట్టు పెట్టిన అంశాలు అనేకం ఉన్నాయని, వాటిని ఏనాటికి లెక్కచేయకుండా ప్రభుత్వంతో పోరాడి తమ సమస్యలను పరిష్కరించుకోవడమే లక్ష్యంగా పోరాటాలను సాగిద్దామని పిలుపునిచ్చారు. ఇతర సంఘాల నాయకుల తప్పుడు మాటలను నమ్మకూడదని పిలుపునిచ్చారు. వివిధ సంఘాలను ఏర్పాటు చేసుకొని ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం సబబు కాదన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు పోరాడుతానన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు వివిధ శాఖల్లోని రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి కేవలం సచివాలయ వ్యవస్థ ద్వారా 1.36 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి మిగతా ఉద్యోగాలను భర్తీ చేయకుండా మోసం చేసిందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏ ఒక్క శాఖకు సంబంధం లేకుండా అనేక శాఖలతో ఏర్పాటు చేయడం ద్వారా వీటికి ఎలాంటి విధి విధానాలు లేకుండా రూపొందించడం ద్వారా 12 శాఖల అధికారులు సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులపై తమ పెత్తనాన్ని చెలాయిస్తున్నారని మండిపడ్డారు. దీనిని అధిగమించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని సచివాలయ ఉద్యోగుల కోసం పోరాడుతానన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఉద్యోగులు తమ ఎపిజిఇఎకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు కె. హరికృష్ణ, ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్, నగర ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి నాగరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సాంబశివమ్మ, నాగార్జున, ఒబిరెడ్డి, సుధాకర్, మౌలా సాహెబ్, ఈశ్వరయ్య, సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, వివిధ జిల్లాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 921565
2nd Prize Rs.7000/- 27294
3rd Prize Rs.3500/-
24042 36828 48911 52584 57229
60352 70169 77500 80299 98540
4th Prize Rs.200/-
1092 1692 3177 3922 4530
4867 6293 6444 7747 8914
5th Prize Rs.100/-
0213 0610 1998 4887 6053
7085 7483 7885 8367 8964
6th Prize Rs.50/-
0079 1734 3420 5354 6946 8307
0113 1812 3470 5419 6947 8312
0118 2341 3526 5425 7138 8558
0387 2405 3563 5484 7158 8746
0587 2436 3689 5588 7185 8848
0658 2451 3927 5648 7289 8940
0760 2462 4178 5714 7385 9177
0855 2640 4227 5767 7573 9201
1044 2714 4291 6000 7643 9278
1128 2719 4307 6054 7648 9283
1202 2810 4478 6358 7728 9332
1245 2846 4512 6485 7763 9336
1296 2906 4782 6684 7821 9568
1602 3153 4860 6701 7867 9610
1604 3316 5167 6791 7935 9925
1679 3337 5281 6816 8020
1717 3374 5340 6865 8282

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 985504
2nd Prize Rs.7000/- 79666
3rd Prize Rs.3500/-
04936 15380 20168 20814 21462
34330 56349 73323 80904 97946
4th Prize Rs.200/-
0231 1582 2725 2831 3880
4258 4782 5500 6300 9071
5th Prize Rs.100/-
0679 3076 3338 4472 5384
5411 5911 7334 8110 8700
6th Prize Rs.50/-
0040 1511 3407 5426 7898 8926
0097 1634 3419 5618 7972 8956
0264 2010 3562 5951 8033 9045
0452 2074 3657 6109 8243 9072
0458 2234 3855 6173 8264 9153
0665 2366 4413 6256 8272 9406
0680 2502 4489 6318 8332 9485
0751 2560 4559 6345 8347 9531
0829 2606 4861 6512 8359 9574
0886 2635 4901 6851 8380 9656
0887 2706 4930 6889 8526 9760
0969 2766 5090 7072 8573 9771
0976 2925 5105 7133 8626 9774
1085 2944 5225 7141 8661 9956
1329 3003 5247 7362 8724 9999
1419 3018 5259 7678 8725
1449 3215 5313 7762 8903

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 136942
2nd Prize Rs.7000/- 84648
3rd Prize Rs.3500/-
05349 44292 45905 50759 54080
60314 74658 75768 79929 83769
4th Prize Rs.200/-
0544 1395 1596 1885 3119
3603 3754 4866 7368 8764
5th Prize Rs.100/-
0344 3187 4872 6720 7049
7267 7523 8179 8382 9904
6th Prize Rs.50/-
0004 1745 3216 4863 6883 8711
0028 1846 3236 4958 6905 8755
0102 1869 3240 5300 7177 8839
0166 1875 3308 5376 7207 8860
0181 1933 3459 5439 7224 9027
0412 2080 3690 5456 7424 9069
0677 2088 3950 5842 7658 9121
0740 2304 4026 5865 7855 9195
0752 2456 4090 5934 7874 9268
0864 2458 4124 5962 7866 9401
1146 2489 4188 6000 8059 9408
1181 2538 4383 6091 8110 9461
1203 2766 4630 6269 8231 9591
1333 2835 4749 6353 8262 9694
1480 2960 4796 6407 8414 9991
1690 2985 4837 6624 8536
1693 3151 4842 6722 8622

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 965530
2nd Prize Rs.7000/- 38235
3rd Prize Rs.3500/-
06011 27947 29714 36268 55361
57442 73057 92206 92652 97809
4th Prize Rs.200/-
0567 0705 2189 3553 4638
6349 6841 7436 8006 9915
5th Prize Rs.100/-
0338 1982 2434 2876 5014
5876 6973 7573 8534 9401
6th Prize Rs.50/-
0010 1528 3700 5401 6848 8985
0091 1923 3876 5467 7003 9007
0183 2096 3902 5485 7110 9022
0223 2242 3929 5516 7136 9167
0305 2257 3940 5521 7159 9238
0384 2295 4084 5525 7228 9275
0402 2466 4157 5754 7667 9278
0505 2636 4273 5778 7718 9309
0545 2779 4366 5861 8050 9348
0653 2867 4372 6147 8136 9443
0938 3131 4709 6328 8345 9473
0946 3237 4711 6393 8386 9502
0947 3347 4937 6467 8391 9506
1131 3485 5053 6502 8420 9970
1275 3548 5065 6592 8449 9993
1291 3572 5091 6778 8621
1502 3601 5382 6843 8679

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 548983
2nd Prize Rs.7000/- 60014
3rd Prize Rs.3500/-
01387 03410 16767 28906 38023
41286 66502 68064 75631 99462
4th Prize Rs.200/-
0521 1857 2138 2249 3499
6495 6933 8465 9754 9849
5th Prize Rs.100/-
0715 1032 1065 1717 1781
2667 4856 6276 7649 7833
6th Prize Rs.50/-
0033 2011 3809 5897 7147 9069
0088 2270 4026 5974 7181 9168
0295 2485 4079 6052 7318 9176
0600 2544 4287 6062 7349 9262
0664 2604 4434 6180 7678 9277
0682 2790 4437 6237 7877 9448
0728 2801 4628 6248 7921 9475
0987 2851 4824 6268 8228 9513
1006 2917 4899 6305 8270 9537
1024 2988 5074 6383 8474 9646
1105 3118 5206 6462 8597 9699
1199 3204 5210 6534 8599 9702
1262 3215 5353 6582 8651 9913
1352 3328 5576 6698 8655 9983
1423 3336 5804 6986 8748 9985
1592 3416 5850 6999 9021
1686 3629 5886 7001 9068

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 412415
2nd Prize Rs.7000/- 12394
3rd Prize Rs.3500/-
15041 42361 46736 60079 69689
72280 75696 83707 92762 95845
4th Prize Rs.200/-
0598 1266 4427 4517 4631
4758 4861 6025 6332 6433
5th Prize Rs.100/-
0102 1773 2841 2901 4651
6272 7090 7966 8585 9687
6th Prize Rs.50/-
0021 2309 3896 5134 6793 8928
0042 2375 3954 5294 6771 9059
0196 2647 4128 5405 7130 9102
0264 2659 4173 5440 7253 9129
0677 2665 4219 5530 7388 9171
0729 2689 4253 5569 7629 9179
0891 2868 4367 5584 7734 9303
0907 2884 4370 5700 8070 9476
0995 2949 4402 5936 8171 9507
1018 2988 4508 6008 8275 9512
1090 2995 4522 6009 8403 9659
1115 2997 4549 6110 8413 9700
1144 3155 4563 6349 8502 9808
1171 3445 4641 6573 8597 9933
1275 3456 4738 6576 8661 9960
1360 3548 4899 6587 8921
1584 3734 5093 6599 8814

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 638549
2nd Prize Rs.7000/- 95447
3rd Prize Rs.3500/-
16132 16534 27385 49592 49796
51492 62456 73520 84395 95245
4th Prize Rs.200/-
0176 0879 1039 3293 4646
6585 7463 8091 8297 9128
5th Prize Rs.100/-
1435 3142 3460 5117 5223
6546 8370 8674 8834 9607
6th Prize Rs.50/-
0221 1866 3695 5045 6310 8519
0234 2224 3803 5214 6463 8683
0280 2290 3848 5270 6500 8804
0357 2517 4079 5460 6996 8835
0659 2656 4092 5550 7007 8924
0708 2693 4407 5649 7304 8968
0712 2785 4537 5691 7426 8979
0895 2759 4539 5731 7538 9362
0910 2760 4593 5778 7547 9455
0990 2803 4628 5822 7575 9467
1023 2933 4649 5839 7717 9499
1291 2937 4683 5843 7750 9631
1339 3093 4742 5908 7803 9760
1366 3246 4752 5913 7861 9872
1451 3430 4766 5963 8002 9997
1493 3437 4888 5993 8106
1590 3629 4969 6125 8208

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 761931
2nd Prize Rs.7000/- 94519
3rd Prize Rs.3500/-
15821 26572 37949 48423 48890
59626 61325 72292 72645 83510
4th Prize Rs.200/-
0625 1260 1278 3682 3741
3900 7290 8067 8281 8451
5th Prize Rs.100/-
0292 1223 2069 3981 4944
5169 5989 6068 6741 7477
6th Prize Rs.50/-
0216 2447 4257 5873 7551 8966
0530 2483 4304 5874 7605 9061
0741 3120 4316 6101 7716 9072
0745 3247 4345 6140 7845 9098
0790 3425 4509 6214 7910 9107
1450 3505 4759 6273 8040 9131
1545 3530 4782 6346 8178 9375
1699 3607 4867 6548 8203 9430
1909 3699 5026 6982 8298 9549
1986 3828 5295 7058 8521 9708
2205 3904 5423 7097 8578 9711
2238 3962 5448 7143 8621 9809
2260 3994 5494 7277 8622 9824
2280 4018 5511 7397 8668 9861
2310 4053 5532 7402 8694
2362 4213 5759 7412 8877

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 472663
2nd Prize Rs.7000/- 98347
3rd Prize Rs.3500/-
20133 22519 26744 27838 58311
67854 69815 82298 84611 91205
4th Prize Rs.200/-
0648 1324 1663 2314 3182
3193 5565 6278 7620 9953
5th Prize Rs.100/-
0057 0402 1110 1635 1963
2334 2834 4542 8049 8186
6th Prize Rs.50/-
0580 2252 4495 6464 7424 8435
0724 2385 4758 6612 7575 8541
0787 2430 4813 6703 7583 8780
0961 2469 4834 6748 7715 8896
1003 2634 4991 6830 7860 9049
1230 2681 5099 6844 7907 9163
1576 2800 5108 6878 8048 9165
1672 3056 5319 6881 8053 9322
1687 3087 5361 6926 8069 9476
1733 3222 5626 6955 8101 9526
1752 3589 5770 7012 8134 9656
1817 3776 5815 7064 8194 9753
1921 3817 5946 7096 8212 9780
1954 3972 6112 7130 8388 9835
2035 4211 6145 7196 8390 9898
2069 4335 6238 7206 8394
2160 4461 6353 7255 8398

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 316262
2nd Prize Rs.7000/- 18979
3rd Prize Rs.3500/-
02423 07440 30573 55008 63584
67493 82412 92143 97396 99958
4th Prize Rs.200/-
2294 3626 3657 3902 5396
6452 8601 8974 9336 9929
5th Prize Rs.100/-
0226 0295 3201 3951 7248
8001 8174 8747 9228 9880
6th Prize Rs.50/-
0007 2058 3579 4935 6780 8408
0043 2246 3588 4971 6899 8421
0194 2431 3754 5253 6953 8643
0460 2542 3824 5104 7032 8667
0579 2599 3843 5316 7237 8768
0654 2621 3902 5412 7313 8873
0877 2758 4101 5431 7372 8877
0992 2771 4119 5656 7457 8955
1161 2843 4121 5771 7481 9115
1171 2959 4130 5900 7557 9207
1206 3293 4135 5984 7634 9233
1502 3357 4259 6030 7908 9278
1537 3363 4372 6263 7921 9353
1566 3415 4482 6408 7943 9568
1668 3549 4559 6594 7982 9708
1746 3552 4717 6657 8226 9895
2040 3555 4751 6769 7999

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:28/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 288906
2nd Prize Rs.100000/- 656331
3rd Prize Rs.7000/- 27684
4th Prize Rs.3500/-
09810 22769 24987 45305 53460
54229 67460 70520 83633 83747
5th Prize Rs.200/-
3239 3669 4060 4187 5001
7680 8626 8635 9046 9658
6th Prize Rs.100/-
1194 3225 5309 6007 7864
9053 9249 9762 9777 9981
7th Prize Rs.50/-
047 184 204 364 450
524 672 711 867 955
8st Prize Rs.100000/- 288906
9st Prize Rs.50000/- 88906
10st Prize Rs. 30000/- 8906
11st Prize Rs. 1000/- 906
12st Prize Rs. 100/- 06
13st Prize Rs. 10/- 6

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 857918
2nd Prize Rs.100000/- 742249
3rd Prize Rs.7000/- 43522
4th Prize Rs.3500/-
10938 12752 15995 28500 44590
50029 61510 64757 67195 97155
5th Prize Rs.200/-
1823 2022 2877 3975 6009
6338 6655 7301 7931 8071
6th Prize Rs.100/-
0013 0833 4329 4350 5638
6696 6994 7473 9582 9812
7th Prize Rs.50/-
017 109 213 339 485
560 643 712 879 911
8st Prize Rs.100000/- 857918
9st Prize Rs.50000/- 57918
10st Prize Rs. 30000/- 7918
11st Prize Rs. 1000/- 918
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8


## వారం - వర్జ్యం

తేది : 29-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
నవమి సా. 5.56
భరణి ఉ. 10.54
వర్జ్యం రా. 10.38–12.12
దు.మ. 12.48–1.40, 2) మ. 3.23–4.15
శుభసమయం : ఉ9.00–9.40,
సా. 4.30–5.10
రాహుకాలం - ఉ. 7.30–9.00

## వార్తాఫలం

**మేషం :** రుణాలు కొంతవరకు తీరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం:** ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి. నూతన వస్తు, వస్త్రా, ఆభరణాలు కొనుగోలు.

**కర్కాటకం :** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** శుభవార్తలు అందుకొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. విందు, వినోదాలు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**ధనుస్సు:** వ్యవహారాలలో పురోగతి పొందుతారు. భూవివాదలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మీనం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 41సి నోటీసులిచ్చి మోహిత్‌రెడ్డి పంపేసిన పోలీసులు

## 100 కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు

## అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసారు

## తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మోహిత్ రెడ్డి

**తిరుపతిరూరల్, జులై 27 ప్రభాతవార్త:** స్నేహితుడు పెళ్లికి దుబాయి వెళుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. బెంగళూరు ఎయిం పోర్ట్‌లో 4గంటల విచారణ అనంతరం కర్ణాటక పోలీసు స్టేషన్‌లోను విచారణ చేసి ఆదివారం ఉదయం ఎస్వీ యూనివర్శిటీలో పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ పోలీసుస్టేషన్‌లో కొద్దిసేపు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని విచారించి, 41సి నోటీసు జారీ పంపించి వేసారు. ఎప్పుడు విచారణకు పిలిచినా అందుబాబులో ఉండాలని పోలీసులు మోహిత్‌రెడ్డికి సూచించారు. విదేశాలకు వెళ్ళరాదనే షరతులతో విడుదల చేసారు. హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి 41సి నోటీసులు జారీ చేసి, పంపడం జరిగిందని డియస్పీ రవిమనోహరాచ్చారి తెలిపారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్ట్ తెలిసాక పెద్దఎత్తున వైకాపా శ్రేణులు ఎస్వీ యూనివర్శిటీ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. అభిమాన నేత అరెస్ట్ నుండి బయటకు రావడంతో వైకాపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేసారు.

**100 కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు: మోహిత్‌రెడ్డి:** అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసి, భయాందోళన కలిగించేలా పోలీసులు వ్యవహరించారని ఇలాంటి కేసులు వందపెట్టిన భయపడే ప్రసక్తే లేదని తుడ మాజీ ఛైర్మెన్ స్పష్టం చేసారు. ఆదివారం ఎస్వీ యూనివర్శిటీ పోలీసు స్టేషన్ నుండి బయటకు వచ్చిన మోహిత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, తీవ్రవాదికి, ఆర్థిక నేరస్థుడికి జారీ చేసినట్టుగా లుక్ అవుట్ నోటీసులు ఇవ్వడం బాధాకర మన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం 52రోజు లుగా ఇంట్లో, బెంగళూరు, ఢిల్లీలో ఉన్నానని, ఏ ఒక్కరూ తనను విచారణకు పిల వలేదన్నారు. కేసులకు భయపడనని, ప్రజా పోరాటానికి సన్నద్ధమైతామని తెలిపారు.

# టెట్ పరీక్షకు గడువు పెంపు లేదు

## స్పష్టం చేసిన పాఠశాల విద్యాశాఖ

**విజయవాడ,జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** టెట్ పరీక్షకు ఎటువంటి గడువు పెంపు అవకాశం ఇవ్వలేదని ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది.టెట్ గడువు పెంచుతున్నారంటూ కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.దీంతో నిరుద్యోగ ఉపాధ్యాయులు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు దరఖాస్తుకు ముందు ప్రకటించినట్లు ఆగస్టు 3వ తేదితో ముగుస్తుందని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.ఎటువంటి గడువు పొడిగింపు ఉండదని తెలిపింది. అర్హత కలిగిన అభ్యర్దులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఏపీ ప్రభుత్వం త్వరలో మెగా డీఎస్సీని నిర్వహిస్తుంది.

# తిరుమల సమాచారం



# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

## వీలైనంత త్వరగా దర్శనం చేయించాలి

## ఆకస్మిక తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల, జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు దర్శనం చేయించడంలో అసౌకర్యం కలగకుండా చూడాలని, వీలైనంత త్వరగా సామాన్యభక్తులకు దర్శనం కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి నిర్దేశం చేశారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, కాలినడక దివ్యదర్శనం భక్తులకు ఏమేరకు దర్శనం చేయిస్తున్నారనేది ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుపథం మార్గంద్వారా చిన్నపిల్లల తల్లిదండ్రులు, దాతలతోబాటు వివిధ దర్శనాలకు సంబంధించి అనుమతిస్తున్న విధానాన్ని తెలుసుకుని స్వయంగా పరిశీలించారు. ఏఏ దర్శనాలకు ఎంత సమయం పడుతోంది, ఈ సమయంలో మార్పులుచేయాల్సిన విషయంపై ఆయన అధికారులతో చర్చించారు. అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన 24గంటల్లో ఆయన ఆదివారం సాయంత్రం తిరుమలలోని వైకుంఠమ్ క్యూలైన్లు, సుపథం మార్గం, టైమ్‌స్లాట్ సర్వదర్శనం క్యూలైన్లను, భక్తులు టోకెన్ల స్కానింగ్‌ను పరిశీలించారు. ఈ దర్శనాల్లో ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు కొన్ని నిర్ధేశం చేశారు. అన్ని రకాల దర్శనాలకు ఎంత సమయం పడుతుందనేది ఆయన ఆయా ప్రాంతాల్లో ఎఇఒల నుండి వివరాలు సేకరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్లను, ఫోటో క్యాప్చర్ విషయాలను పరిశీలించారు. భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, నిరంతరాయంగా పాలు, తాగునీరు. అన్నప్రసాదాలు పంపిణీ జరగాలని అధికారులకు వెంకయ్యచౌదరి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అనంతరం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వెంట ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒలు నందకిశోర్, గిరిధర్ , ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒఆశాజ్యోతి, రవాణా జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఉన్నారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి మాజీ సిఎం గారు

## పిసిసి అధ్యక్షురాలు షర్మిళ



**విజయవాడ,జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీకి వెళ్ళకపోతే మాజీ సీఎం జగన్మోహనరెడ్డి రాజీనామా చేయాలని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ,ఆంధ్రప్రదేశ్ (పీసీసీఏపీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ "ఎక్స్" వేదికగా చేసిన ట్వీట్‌లో డిమాండ్ చేసారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే జగన్ అసెంబ్లీకి వెళ్తాననడం సరికాదన్నారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను జగన్ గౌరవిం చాలన్నారు. ఆయన ఎంఎల్ఏగానైనా ప్రజల గొంతుకను అసెంబ్లీలో విన్పించాలన్నారు.ఆయన తన ఇంట్లో ఉండి కుడా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం ఎంత వరకు సరైందన్నారు,ఇది సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. ప్రతిపక్షహోదాతో అసెంబ్లీలో అడుగుపెడతాననడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు.ఇంతకు మించి పిరికితనం, చేతగాని తనం,అహంకారం ఎక్కడ కనపడవు,వినపడవు,మోసం చేయడం మీకు కొత్తేమీ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా,వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందన్నారు. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరు తనం అన్నారు.మీ అయిదేళ్ళ పాలన అంతా అవినీతి, దోపిడి అని రాష్ట్రాన్ని మీరు అప్పులు కుప్ప చేసి పెట్టారని నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే,తాపీగా ప్యాలస్‌లో కూర్చుని మీడియా మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది. గత మీ పాలనపై విమర్శలకు, అసెంబ్లీలో ఆప్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా ? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ అఫ్‌ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా ?,అసెంబ్లీకి పోనని చెప్పే మీరు ప్రతిపక్ష హోదాకేకాదు, ఎమ్మెల్యే హోదాకు కుడా అర్హులు కారు.వెంటనే రాజీనామా చేయండి అంటూ షర్మిల ట్వీట్ చేసారు.

# కావలిలో బాలికపై అత్యాచారం

## కావలిలో తీవ్ర సంచలనం

**కావలి, జులై 28 ప్రభాతవార్త:** సభ్య సమాజం తల దించుకునేలా 9 ఏళ్ల బాలికపై 53 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి చేసిన అత్యాచారం కావలిలో తీవ్ర సంచలనం సృష్టించింది. 4వ తరగతి చదువు తున్న ఈ బాలికపై జరిగిన అత్యాచారం కావలి నివ్వెరపోయింది.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించి ఆదివారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావు కథనం మేరకు కావలి పట్టణ వెంగళరావు నగర్ లో నివసిస్తున్న ఈ దంపతులకు 9 సంవత్స రాల బాలిక, 11 సంవత్సరాల బాలుడు వున్నా డు. బాలిక ఒక్కతే ఉన్న సమయంలో ఇంటి పక్కన బేల్దారి పనికి వచ్చిన 53 సంవత్సరాల మహబూబ్‌బాషా కళ్లు ఆ బాలికపై పడింది. శనివారం మధ్యాహ్నం బాలిక చేతిలో వున్న సెల్‌ఫోన్‌ను లాక్కొని అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కాడు. ఆ బాలిక సెల్‌ఫోన్‌లోనే అర్ధనగ్న ఫోటోలు తీశాడు.

అనంతరం అత్యాచారానికి పాల్పడ్డట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. రాత్రి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాధితురాలు జరిగిన వివరాలు తెలియజేసింది. వెంటనే బాలికను తీసుకొని తుఫాన్‌నగర్‌లో నివసిస్తున్న మహబూబ్‌బాషా ఇంటికి వెళ్లారు. అత్యాచారం చేసిన నిందితుడిని బాలిక గుర్తించడంతో టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలి కను వైద్య పరీక్షలు నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఈ విషయం తెలుసు కున్న కావలి డిఎస్పీ వెంకట రమణ బాధితు రాలు నివాసానికి వెళ్లి వివరాలు సేకరించారు. కావలిలో 9 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిం దన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.

# వందేభారత్‌కు అదనపు హాల్టింగ్..



**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 22232/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా యాద్గీర్ స్టేషన్‌లో హాల్టింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. ఆగస్టు 03, 04 తేదీల నుంచి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో యాద్గీర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం హాల్టింగ్ కల్పించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 03న రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న రిమోట్ వీడియో లింగ్ ద్వారా జరిగే కార్యక్రమంలో జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణంలోఓ గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 04 నుంచి య ఆద్గీర్ స్టేషన్లఓ హాల్టింగ్ కల్పిస్తున్నట్లు సంబంధిత ఉన్నతాధజకారులు తెలిపారు.

**వందేభారత్ తాజా వేళలు** :బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే వందేభ్రారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి తాజా వేళలు. ఆగస్టు 03న బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రాయచూరుకు రాత్రి 07:45/47, యాద్గీర్ 09:44/45, గుల్బర్గాకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 04 నుంచి గుల్బర్గా నుంచి ఉదయం 05-15 గంటలకు బయల్దేరి యాద్గీర్ 05:54/55, రాయచూరు 06:53/55 గంటలకు బయల్దేరి బెంగుళూరు వెళ్తుంది.



# భక్తులకు త్వరగా గోవిందుని దర్శనం!

## గంటల తరబడి నిరీక్షణ లేకుండా చూడటంపై అదనపు ఇఒ దృష్టి

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండల వాడ వేంకటరమణా గోవిందా ...గోవింద" అంటూ దేశం నలుమూలల నుండి తిరుమలకు ప్రతిరోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు సకాలంలో, త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు. ఏఏ దర్శనాలకు ఎంత సమయం పడుతోంది అస్సలు దర్శనాలకు గంటల తరబడి సమయం ఎందుకు నిరీక్షణ ఉంటుంది క్యూలైన్లు నియంత్రణ తదితర అంశాలపై ఆయన బాధ్యతలు చేపట్టిన 24గంటల్లోనే కసరత్తుచేపట్టారు. ఆదివారం సాయంత్రం అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆకస్మికంగా తిరుమలలోని సుపథం ప్రవేశ మార్గం, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు క్యూలైన్లు, టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి, దివ్యదర్శనం క్యూలైన్లను తనిఖీ చేశారు. అక్కడ భక్తులు ఎన్ని గంటలకు వచ్చారు?వారికి ఎన్ని గంటలకు దర్శన సమయం కేటాయించారు అనే వివరాలు ఆరా తీశారు.స్వయంగా భక్తులతో మాట్లాడి దర్శనాలకు ఎప్పుడు కంపార్టుమెంట్లలోనికి చేరారు అంటూ తెలుసుకున్నారు. గంటల తరబడి సామాన్యభక్తులు నిరీక్షించకుండా వీలైనంత త్వరగా దర్శనమ్ కల్పించడంలో ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. వీలైనంత వరకు క్యూలైన్లను నియంత్రించి భక్తులకు సంతోష,సాఫీగా దర్శనం చేయించా లనేది ఆయన తొలిప్రాధాన్యతగా చెప్పారు. రోజువారీగా తిరుమలకు ఎంతమంది భక్తులు చేరుకుంటున్నారు, ఎంతమందికి స్వామివారి దర్శనం చేయిస్తున్నారనేది వివరంగా పరిశీలించారు. తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా పనిచేస్తానని, భక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం, సేవలు అందిస్తామని చెప్పిన మాటప్రకారం పనితీరు మొదలు పెట్టారు. 2013లో అప్పట్లో టిటిడి ఇఒగా పనిచేసిన డాక్టర్ దొండపాటి సాంబశివరావు తరహాలో ప్రస్తుతం అదనపు ఇఒ వెంకయ్య చౌదరి సామాన్యభక్తులకు త్వరగా దర్శనం చేయించడం, క్యూలైన్ల నియంత్రణపై తొలిప్రాధాన్యతగా భావిస్తున్నారు. దర్శనాల్లో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా ఆయన కదులుతున్నారు. స్వామివారి దర్శనాలు సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలని ఆయన యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతోష దర్శనమ్ చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయనేది స్పష్టమవుతోంది. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నా రోజుకు సరాసరి 75వేలమంది వరకు భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. అయితే ఈ సంఖ్యను పెంచడంతోబాటు టైమ్‌స్లాట్, దివ్యదర్శనమ్ భక్తులకు మరింత త్వరగా సులభంగా దర్శనం చేయించాలనేది ఆయన ఫోకస్ చేస్తున్నారు. తిరుమలకు చేరుకున్నభక్తులు క్యూలైన్లలో వేచిఉండే సమయం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన 24 గంటల్లోనే సామాన్యభక్తులకు మరింత త్వరగా దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. స్వామివారి దర్శనం సంతృప్తి కరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తాననేది ఆయన మాటనిజం కాబోతోంది.

# ఏకతాటిపై పద్మశాలీసంఘాలు

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** ఇకపై రాష్ట్రం లో పద్మశాల సంఘాలన్నీ ఏకతాటిపై నిలిపి పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీ సంఘం త్రిసభ్య కమిటీ సమావేశంలో అన్ని పార్టీలకు చెందిన పద్మశాలీ సంఘ నేతలతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రాజకీయంగా పద్మశాలీలకు న్యాయం జరిగేలా పయనిస్తామన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న పద్మశాలి సంఘ నేతలు శ్రీరామచంద్రరావు, వేంకటేశ్వరరావు తదితరులు

నేతలు ముట్టె శ్రీరామచంద్రరావు, మెరువ వేంకటేశ్వరరావు, కౌతవరపు ప్రసాద్‌లు వెల్లడించారు. ఆదివారం విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా వున్న పద్మశాలీ ప్రముఖులతో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి డా సింగరి సంజీవ్‌కుమార్, గంజి చిరంజీవి, వైకె, పద్మశాలి ఇంటర్నేషనల్ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు తదితర 300 మంది ప్రముఖులు పాల్గొన్నారు.



ఆదివారం గుత్తిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ఎన్‌డిఎ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**గుత్తి, జులై 28 ప్రభాతవార్త:** వైకాపా అరాచకపాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఎన్‌డిఎ కూటమి నేతృత్వంలో రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన అనంతపురం జిల్లా గుత్తిలోని పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌తో కలిసి ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం కోలుకోలేని రీతిన అప్పుల కుప్పలా మారిందన్నారు. రాష్ట్రాన్ని గాడినపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు, ఔటర్ రింగ్‌రోడ్డు, అమరావతికి రైల్వేలైన్, జాతీయ విస్తరణ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన వివరించారు. రాబోయే కాలంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్య క్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, తెలుగుయువత కన్వీనర్ కరిడికొండ సుధాకర్‌నాయుడు, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడలో అల్లరిమూకలు దాడి ముమ్మిడివరం వాసి మృతి

## మరో ముగ్గురికి గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 28, ప్రభాతవార్త:** కాకినాడలో శనివారం అర్ధరాత్రి అల్లరి మూకలు దాడిచేసిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలు అయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముమ్మిడివరం మండలం సోమదేవరపాలెం పంచాయతీ సూరయ్య చెరువు గ్రామానికి చెందిన సుమారు 10 మంది టాటా మేజిక్ వాహనంలో శనివారం రాత్రి తలుపులమ్మ లోవకు బయలు దేరారు. రాత్రి సుమారు 11.55 గంటలకు జగన్నాథపురం మునుసుబు సెంటర్ శివాలయం వద్దకు వచ్చేసరికి బైక్‌మీద ముగ్గురు వ్యక్తులు వచ్చి వారి వాహనాన్ని ఆపారు. తూరంగి శివాలయం దగ్గర మమ్మల్ని డాష్ ఇచ్చింది మీరే కదా అని కేకలు వెయ్యడం ప్రారంభించి గొడవ చేశారు. మాకు తెలియదు అని చెబుతున్నా వినిపించుకోకుండా మీతో పాటు మరో రెండు వాహనాలు కూడా ఉంటాయి అని గట్టిగా అరుస్తూ ఎవరికో ఫోన్ చేయగా కొద్ది సేపటికే నాలుగు బైకుల మీద మరి కొంతమంది వచ్చి టాటా మేజిక్ వాహనం అద్దం పగులకొట్టారు. వాహనంలో ఉన్న వారు కిందకి దిగగానే బైక్‌మీద వచ్చిన వాళ్లు రాళ్లతో వీరిని కొట్టి పరార్ అయ్యారని బాధితులు తెలిపారు. గాయపడిన వారిని ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా అప్పటికే చేట్ల గాలి దేవుడు (46) మృతిచెందాడు. ముగు ్గ ్గరిలో ఉందుర్తి సాయి రామకృష్ణకు తలమీద, ఉందుర్తి వెంకట కుమారస్వామి కుడి కన్ను కింద మట్టపర్తి నాగేశ్వరరావుకు నుదుటి మీద గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అల్లరి మూకల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



:మచిలీపట్టణం గిలకలదిండి వద్ద సముద్రంలో మత్స్యకారులకు చిక్కిన భారీ టేకు చేప

# మత్స్యకారులకు చిక్కిన 1500కిలోల భారీ చేప

**విజయవాడ,జులై28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టఫం గిలకలదిండి వద్ద సముద్రంలో మత్స్యకారులకు భారీ చేప చిక్కింది. గిలకలదిండి వద్ద సముద్రంలో వేటకు వెళ్ళిన మత్సకారులకు సుమారు 1500ల కిలో ఉన్న టేకు చేపచిక్కింది.ఈ చేపను ఒడ్డుకు చేర్చడానికి మత్స్యకారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరికి క్రేన్ సహాయంతో ఈ టేకు చేపను బయటకు దీసారు.భారీ చేపకావడం,టేకు చేపలకున్న డిమాండ్ ఉన్న రీత్యా దీన్ని కొనుగోలు చేయడానికి పలువురు చేపల వ్యాపారులు ఆసక్తి చూపించారు. చివరికి చెన్నయికి చెందిన చేపల వ్యాపారులు ఈ టేకు చేపను కొనుగోలు చేసారు.

గిలకలదిండిలో మత్స్యకారులకు గతం లో భారీ చేపలు చిక్కినా,ఈ మధ్య కాలంలో ఇంత పెద్దచేప దొరకడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది.సముద్రంలో భారీ చేప చిక్కిందని తెలియడంతో స్దానికులు చేపను చేసేందుకు భారీగా తరలివచ్చారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

## చెన్నై హైకోర్టు సిజె జస్టీస్ కృష్ణకుమార్



**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తమిళ ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ కృష్ణకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసిదర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

# సూర్యనారాయణను బహిష్కరించామనడం హాస్యాస్పదం

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి బహిష్కరించబడిన జి ఆస్కారరావు, డి శ్రీకాంత్ రాజులు మీడియా సమావేశం పెట్టి రాష్ట్రాధ్యక్షులుగా కె ఆర్ సూర్యనారాయణను రాష్ట్రాధ్యక్షులుగా బహిష్కరించామనడం హాస్యాస్పదంగా వుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రరాజు పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆస్కారరావు నుబహిష్కరించిన తరువాత ఇటువంటి ప్రకటనలు చేయడం చెల్లనేరదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై గత వైసిపి ప్రభుత్వంతో పోరాటంచేసి కేసు ఎదుర్కొన్న కెఆర్ సూర్యనారాయణ పట్ల సంపూర్ణవిశ్వాసం వుందన్నారు.

ఇకపై కూడా కెఆర్ సూర్య నారాయణ అధ్యక్షతన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

29-7pg4.qxd:29-7pg4.qxd 1/1/02 6:42 AM Page 1



వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్‌మాసింగర్

# భారత్‌పై పెద్దన్న కలవరం!

నాటోకూటమితో సమానంగా భారత్‌ను పరిగణించాల్సిందేనని అమెరికా సెనేటర్లు భావించడం భారత్‌కు అంతర్జాతీయంగా పెరుగుతున్న ప్రతిష్టకు నిదర్శనం అని చెప్పాలి. మిత్రదేశాలుగాఉన్న జపాన్, ఇజ్రాయిల్, దక్షిణ కొరియాలతోపాటు నాటో కూటమితో సమానంగా భారత్‌ను చూడాలని అమెరికా సెనేటర్ చట్టసభలో బిల్లునుకూడా ప్రవేశపెట్టారు. అందులోని సారాంశం ఏమిటంటే భారత్‌తో సైనిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని వివరించారు. అంతేకాకుండా భారత ప్రాదేశిక సమగ్రతకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని ఈ బిల్లులో సెనేటర్ విశ్లేషించారు. అంతటితో ఆగకుండా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తేలితే పాకిస్థాన్‌కు అమెరికా అందిస్తున్న భద్రతా సాయాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరం కూడా ఉందని స్పష్టంచేసారు. సాంకేతికత బదిలీ, ఆయుధాల సహకారంలో భారత్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనాఉందని ఈ బిల్లులో ప్రతిపాదించడం విశేషం. అలాగే ఇండో పసిఫిక్‌ప్రాంతంలో చైనా దురాక్రమణ వైఖరిని అనుసరిస్తోందని అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో సెనేటర్ ఆందోళన కూడా వ్యక్తంచేసారు. ఇది ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని అమెరికా భాగస్వామ్యదేశాల సార్వభౌమాధికారం,స్వయం ప్రతిపత్తికి కలిగించే ప్రయత్నాలేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈక్రమంలో చైనాను కట్టడిచేయాలంటే భారత్‌తో సత్సంబంధాలు కొనసాగించడం చాలా కీలకమని ఆయన బిల్లులో పొందుపరిచి సభలోప్రవేశపెట్టారు. కానీ ఎన్నికల వేళ ఈ బిల్లు చట్టరూపం దాలుస్తుందా అన్నది అనుమానంగా ఉంది. నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నందున ప్రస్తుతం డెమొక్రాట్లు, రిపబ్లికన్లమధ్య నువ్వానేనా అన్నట్లు పోటీనెలకొంది. కొత్తగా కమలాహ్యారిస్ డెమొక్రాట్ అధ్యక్ష అభ్యర్థిగా రంగంలోకి రావడంతో ఈపోటీ మరింత పెరిగింది ఎన్నికల ఉత్కంఠలోఅమెరికా పాలకులు నిండా మునిగిపోయారు. ఈ తరుణంలో ఈ బిల్లు గట్టెక్కి చట్టరూపంలోకి రావడం అనేది ఎన్నికల తర్వాతకానీ చెప్పలేమని కొందరు కాంగ్రెస్ ప్రతినిధుల సభ పెద్దలు సందేహాలు వ్యక్తంచేసినా సెనేటర్ విశ్లేషించిన అంశాలన్నీ నూటికి నూరుపాళ్లు వాస్తవమే. సెనేటర్ మార్కోరుబియో ఈబిల్లును ప్రవేశపెట్టి భారత్‌తో సత్సంబంధాలు కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భారత్ ప్రపంచదేశాల్లో సత్సంబంధాలున్న దేశమని, ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో తన సార్వభౌమత్వం ఉనికికి ముప్పు ఏర్పడుతుందంటే అగ్రరాజ్యంగా అమెరికాజోక్యం అనివార్యం అనిభావించాలని సెనేటర్ సూచించారు. వ్యూహాత్మక సంబంధాల్లోను, దౌత్యపరంగాను,ఆర్థిక, మిలిటరీ రక్షణరంగపరంగా భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని సెనేటర్ తేల్చిచెప్పారు. చైనా దురాక్రమణ ప్రాబల్యాన్ని కట్టడిచేయాలంటే భారత్ లాంటి దేశాలతో మైత్రి అమెరికాకు ఎంతో అవసరమని చైనా అనుసరించే హేయకరమైన జిమ్మిక్కులు, సరిహద్దుల్లో చొరబాట్లు వంటివాటిని కట్టడిచేసేందుకు భారత్‌మైత్రి అనివార్యం అవుతుందని కూడా సెనేటర్ చెపుతూ అమెరికాకు మిత్రదేశాలుగా ఉన్న జపాన్, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, నాటో సభ్యదేశాలతోపాటే భారత్‌ను కూడా బహుళ అంశాల్లో సమానప్రాతిపదికన చూసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సేనేటర్ సూచించారు. అలాగే ప్రస్తుత భారత్ మిలిటరీ కోసం రష్యానుంచి ఆయుధాలు కొనుగోలుచేస్తున్న భారత్‌పై పరిమిత ఆంక్షలు మాత్రమే ఉంచాలని, కాట్సానుంచి భారత్‌కు మినహాయింపు కూడా అవసరమని సెనేటర్లు పలువురు వివరించారు. ఇరాన్, ఉత్తరకొరియా,రష్యా వంటి దేశాలపై ఆంక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.అయితే భారత్‌కు మాత్రంఅమెరికా ఆర్థికపరమైన ఆంక్షల నుంచి మినహాయింపు నిచ్చిందనే చెప్పుకోవాలి. రష్యానుంచి ఎస్-400క్షిపణుల కొనుగోలుకు కాట్సా నుంచి మినహాయింపులు రావడంవల్లనే ఈ క్షిపణులను భారత్‌కొనుగోలు చేసుకుంది.భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరపాలని, లేదంటే తగినవిధంగా చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు కూడా ఈతరుణంలో అనివార్యమవుతాయని అగ్రరాజ్యం చట్టసభల పెద్దలు వెల్లడించిన అభిప్రాయంలో కూడావాస్తవాలు లేకపోలేదు.ఇప్పటికీ పంజాబ్, జమ్ముకాశ్మీర్ ప్రాంతాలనుంచి పాకిస్థాన్ సైన్యమే దగ్గరుండి ఉగ్రమూకలను భారత్‌లోకి ప్రవేశపెడుతుందని మనదేశ నిఘావ్యవస్థలు ఛాయాచిత్రాలతో సహాసమాచారం రాబట్టిన సంగతి తెలిసిందే.జమ్ము కాశ్మీర్‌లోని మిలిటెంట్లకు మద్దతివ్వడం ఇందుకోసంభారత్ సరిహద్దుల్లో అంటేఆక్రమిత కాశ్మీర్‌లో స్థావరాలుఏర్పాటు చేసిమరీ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదసంస్థలను ప్రోత్సహిస్తున్నదని భారత్‌చేస్తున్న వాదనలపై అమెరికా జోక్యంకూడా అనివార్యమవుతుందని ఈబిల్లు చెపుతోంది. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు భారత్ అమెరికాలు ఇప్పటికే సమిష్టి కార్యాచరణ అమలుచేస్తున్నాయి. 2017లోనే ఈ కార్యాచరణ అమలుకువచ్చింది. ఈ బిల్లువల్ల భారత్‌కు అంతర్జాతీయ మిలిటరీ విద్య, శిక్షణ, పరస్పర సహకారంపొందేందుకు అవకాశాలు పెరుగుతాయి.అలాగే రక్షణరంగ ఉత్పత్తులు, రక్షణరంగ సేవలు, డిజైన్,నిర్మాణలో సహకారం,భారీ రక్షణరంగ ఉత్పత్తులు భారత్‌కు అందించే వీలుంటుందని అమెరికా చట్టసభలప్రతినిధులుభావిస్తున్నారు. ఫ్లోరిడానుంచి మూడుపర్యాయాలు సెనేటర్‌గా గెలిచిన రుబియో అమెరికా నిఘావ్యవస్థకమిటీకి వైస్‌చైర్మన్‌గా కూడా వ్యవహరించారు. అంతేకాకుండా విదేశీవ్యవహారాలు సంబంధాలకు నిర్దేశించిన కమిటీలో సీనియర్ సభ్యుడు.అందులోనూ ఈ బిల్లు కనుక ఆమోదంపొందితే అగ్రరాజ్యంలో లక్షలాదిగాఉన్న ప్రవాసభారతీయుల ఓట్లు కూడా కొల్లగొట్టే లక్ష్యం కూడా ఉందనిచెప్పవచ్చు. రాజకీయ ప్రయోజనాలమాట అటుంచితే ఈ బిల్లు చట్టరూపంలోకి వస్తే ఆసియా ప్రాంతంలో ఇక భారత్‌కు రక్షణ, భద్రత పరంగా తిరుగే ఉండదన్నది నిజమే.

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమేకాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి.జాన్సన్

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.



అబ్రహాంలింకన్

# ప్రజావాక్కు



## వరద నీరు వృధాగా పోనీయవద్దు!

ఎగువ రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండేస్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో, వస్తున్న నీటిని మళ్లించడానికి సత్వర చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లోని జలాశయాలకు నెల్లూరు జిల్లాలోని సోమశిల, చెన్నై నగర తాగునీటి అవసరాలకు వరదనీటిని గరిష్టంగాతరలించాలి. రానున్న నెలల్లో మంచి వర్షాలుపడే అవకాశం ఉంది. కనుక ఇప్పుడు జలాశయాలు నిండే వరకు వేచి చూడకుండా వచ్చిన నీటిని వచ్చినట్లు తరలించాలి. అలాగే చెరువులు, కుంటలను పూర్తిగా నింపే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా నీరు వృధాగా సముద్రంలోకి పోకుండా సద్వినియోగం చేసుకోవాలి. ఇందువలన భూగర్భజలాలు పెరుగుతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఇష్టం వచ్చినట్లు ట్వీట్‌లు చేయకూడదు

**ఒక బాధ్యతా** పదవిలో ఉంటూ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్వీట్‌లు చేయడం సివిల్ సర్వెంట్‌కు భావ్యంకాదు.ఎంతోమంది దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. వారికి ప్రత్యేక ఆటల పోటీలు దేశంలో, అంతర్జాతీయంగా ఒలింపిక్సి కూడా నిర్వహిస్తున్నారు. వారి సేవలను చాలారంగాల్లోసమాజం వినియోగించుకుంటుంది. ఎస్ జయపాల్ రెడ్డి తన వైకల్యంతో ఎన్నో పదవులు నిర్వహించి ప్రజల, ప్రభుత్వ ఆదరణ పొందారు. ఇది అర్థం చేసుకోక పిచ్చి పట్టినట్లు ట్వీట్ పెట్టడంతో సమాజమంతా నిరసన తెలిపింది. అంతగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడదలచుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి స్వతంత్రంగా వ్యవహరించవచ్చు కదా. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆ అధికారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలి. వీలుంటే ఉద్యోగం నుండి తొలగించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## మట్టి విగ్రహాలనే వాడాలి

**పర్యావరణాన్ని** పరిరక్షణ కొరకు నీరు కాలుష్యం నుండి మనం కాపాడుకోవాలని,మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా కలర్స్‌లేని పెద్ద వినాయక విగ్రహాలు మట్టితోనే చేసి నీటిలో కరిగేవిధంగా తయారీదారులకు చైతన్యం చేయాలి. దీంతో ప్రజలను కాపాడడమేకాకుండా పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుంది.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## యాప్‌ల ద్వారా కరెంట్ బిల్లులు

పేటిఎం, గూగుల్‌పే, ఫోన్‌పైలు మన జీవితంలో అత్యంత ఉపయుక్తంగా మారాయి. ప్రధానిమోడీ డిజిటల్ లావాదేవీలను చెల్లించుటకు వీటిని వినియోగించాలని నాడు కోరారు. నిత్యం ఎన్నో సందర్భాల్లో ఈ పేమెంట్ యాప్స్ మన అవసరాలను తీరుస్తున్నాయి. పట్నం మొదలు పల్లెల్లో కూడా వీటి ద్వారా ప్రజలకు సులువుగా లావాదేవీలు చేస్తున్నారు. బిల్లులు చెల్లింపు కూడా వీటి ద్వారా చాలా సులభతరంగా చెల్లించే విధంగా ఉంటుంది. అయితే ఇటీవలి కరెంట్ బిల్లుల చెల్లింపునకు ఈ యాప్‌లు వాడవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రజలకు ఎంతో అసౌకర్యం కలుగుతుంది. ఎన్నో యేళ్ల నుండి ఈ యాప్స్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లింపు చేస్తున్న వారికి ఇప్పుడు ఇబ్బంది అవుతుంది. కావునా అధికారులు తక్షణం వీటిపై నిషేధం ఎత్తివేయాలి. యధావిధిగా ఈ యాప్స్‌ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు చేపట్టాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## డయల్ యువర్ ఇఒ

**తిరుమల శ్రీవారి** దర్శనార్థమై వచ్చే భక్తులకు టిటిడి వారు కల్పిస్తున్న సౌకర్యాలు భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను, అలాగే తిరుమల క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలను నేరుగా టిటిడి కార్యనిర్వహణాధికారితో ప్రతినెల మొదటి శుక్రవారం నాడు'డయల్ యువర్ ఈ.ఓ' కార్యక్రమంలో ఫోన్‌లైన్ ద్వారా భక్తులు తెలియచేసేవారు. తిరుమల క్షేత్రానికి సంబంధించి నెలవారీ కార్యక్రమాల వివరాలు, భక్తులకు అందుతున్న సేవలు గురించి శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా టిటిడి కార్యనిర్వహణాధికారి తెలియచేసేవారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమం గత కొద్ది నెలలుగా నిర్వహించడం లేదు. దీనిని మళ్లీ నిర్వహించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## పనుల్లో జాప్యం తగదు

పలు చోట్ల జరుగుతున్న నిర్మాణపు పనులలో జాప్యం జరుగుతుంది. ఒకరకంగా చెప్పాలంటే పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఇలాంటి నిర్మాణపు పనులలో వేగం పెంచవలసిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించిన అధికారులుపర్యవేక్షణ పెంచిగుత్తేదారులతో పనులు వేగంగా అయ్యేటట్లు చూడాలి. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జరుగుతున్న నిర్మాణపనులు పూర్తి చేయాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# యువతకు నైపుణ్యాలతో కూడిన విద్య అవసరం!

**రేపటి ప్రపంచానికి నైపుణ్యాలతో కూడిన యువత అత్యంతావశ్యకం. ఇటువంటి యువత భవిష్యత్ నాయకులుగా ఎదిగేందుకు విద్యాసంబంధమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా వృత్తిపరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించే విద్యావ్యవస్థ అవసరం. చేసే పని తీరులో ఒకరి జ్ఞానాన్ని సమర్థవంతంగా సులభంగా ఉపయోగించగల సామర్థ్యాన్ని నైపుణ్యం అంటారు. నైపుణ్యాల అభివృద్ధి అనేది యువత చేసే పనిని సాఫీగా మారడానికి ఉపయోగపడే ఒక ప్రాథమిక సాధనం. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణల ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తును నిర్మించగలం. ఉపాధి, వ్యవస్థాపకత, వ్యక్తిగత అభివృద్ధి కోసం యువతకు నైపుణ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరం.**

డి.జె. మోహనరావు

డిజిటల్ యుగంలో యువత ముందంజలో ఉన్నారు. సమకాలీన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అందచేస్తున్నారు. శాంతి నిర్మాణం, సంఘర్షణల పరిష్కారంలో కూడా యువకుల కీలక పాత్ర పోషిస్తున్నారు. రేపటి ప్రపంచానికి నైపుణ్యాలతో కూడిన యువత అత్యంతావశ్యకం. ఇటువంటి యువత భవిష్యత్ నాయకులుగా ఎదిగేందుకు విద్యాసంబంధమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా వృత్తిపరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించే విద్యావ్యవస్థ అవసరం. చేసే పని తీరులో ఒకరి జ్ఞానాన్ని సమర్థవంతంగా సులభంగా ఉపయోగించగల సామర్థ్యాన్ని నైపుణ్యం అంటారు. నైపుణ్యాల అభివృద్ధి అనేది యువత చేసే పనిని సాఫీగా మారడానికి ఉపయోగపడే ఒక ప్రాథమిక సాధనం. నైపుణ్యాలతో కూడిన ఆవిష్కరణల ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తును నిర్మించగలం.ఉపాధి, వ్యవస్థాపకత, వ్యక్తిగత అభివృద్ధి కోసం యువతకు నైపుణ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరం. సాంకేతిక విద్య, శిక్షణ, ప్రపంచ ఆర్థికవ్యవస్థలకు సంబంధించిన ఇతర నైపుణ్యాల అభివృద్ధి గురించి అవగాహన కలిగి ఉండాలి. శాంతితో కూడిన అభివృద్ధి కోసం యువత నైపుణ్యాలు ఉపయోగపడాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఎజెండాలో 2030 నాటికి యువతకు నైపుణ్యాలతో కూడిన ఉద్యోగాలను కల్పించాలనేది ప్రధాన లక్ష్యంగా ఉంది. సంబంధిత నైపుణ్యాలు కలిగిన యువతతోపాటుగా పెద్దల సంఖ్య కూడా గణనీయంగా పెరగాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4.4 లక్ష్యించింది. యువతను ప్రభావితం చేసే అనేక సవాళ్లను ప్రపంచం నేడు ఎదుర్కొంటోంది. విద్యలో అసమానతలు, స్థిరత్వానికి భంగం కలిగించే హింసాత్మక సంఘర్షణలు, ప్రతికూలతను పెంపొందించే ఆన్‌లైన్ వాతావరణం లాంటివి నిరంతర ఆర్థిక అసమానతలకు దారితీస్తాయి. ఈ సమస్యలు వ్యక్తిగత భవిష్యత్తునే కాకుండా సమాజం మొత్తం స్థిరత్వాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. శాంతి సంస్కృతిని, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను పెంపొందించడానికి, అందరికీ మరింత న్యాయమైన స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి సాంకేతికతతో కూడిన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయడం చాలా కీలకం. ప్రపంచ అత్యవసర నైపుణ్యాలతో ఉన్న యువత లేమిని ఎదుర్కొంటోంది.

ప్రపంచంలోని నలుగురి యువకులలో ఒకరు మాత్రమే ఉపాధి, మంచి జీవనోపాధికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే మార్గంలో ఉన్నారు. ఇవే పరిస్థితులు కొనసాగితే మిగిలిన ముగ్గురూ పేదరికంలోకి నెట్టబడతారు. ఇది ఆర్థిక అసమానతలకు దారితీస్తుంది. యువకులు పెద్దవారి కంటే నిరుద్యోగులుగా ఉండే అవకాశం దాదాపు మూడు రెట్లు ఎక్కువ. కొందరు తక్కువ నాణ్యత గల ఉద్యోగాలతో అసమానతల లేబర్‌మార్కెట్లలో తక్కువ జీతంతో పార్ట్ తాత్కాలిక ఒప్పందాల కింద పని చేయవలసి ఉంటుంది. రాబోయే పదిహేనేళ్లలో యువత ఉపాధి అవసరాలను తీర్చేందుకు దాదాపు అరవైకోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేశారు. ప్రపంచ వ్యాప్తంగా 2021సంవత్సరంలో దాదాపు 7.5కోట్ల యువత నిరుద్యోగులుగా ఉన్నారు. 40.8 కోట్లమంది ఉపాధిపొందారు. 73.2 కోట్ల మంది శ్రామిక శక్తికి దూరంగా ఉన్నారు. 2020లో ఉపాధి, విద్య లేదా శిక్షణలోలేని యువత వాటా 23.3 శాతానికి పెరిగింది. ఇది ముందరి సంవత్సరంకంటే 1.5 శాతం ఎక్కువ.ఇది గత 15యేళ్ల గరిష్టస్థాయి. 2021 నుండి 2030 మధ్య యువ జనాభా 7.8 కోట్లకుపైగా పెరుగుతుంది. ఈ పెరుగుదలలో దాదాపు సగం తక్కువ ఆదాయం గల దేశాలలో ఉంటారు. విద్య, శిక్షణ వ్యవస్థలు ఈ సవాలుకు ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది. మంచి నాణ్యత కలిగిన అప్రెంటిస్‌షిప్‌లు, చక్కగా రూపొందించబడిన ఇంటర్న్‌షిప్‌లు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అటు కొత్త ఉద్యోగార్థులకు ఇటు యువ గ్రాడ్యుయేట్‌లకు లేబర్ మార్కెట్‌లోకి ప్రవేశాన్ని అందిస్తాయి. ఆర్థిక వ్యవస్థలోని యజమానులు కోరుకున్న నైపుణ్యాలతో కార్మికులు లేకపోవడాన్ని నిర్మాణాత్మక నిరుద్యోగమని అంటారు. దీనిని నైపుణ్యాల అంతరం అని కూడాపిలుస్తారు.నిర్మాణాత్మక నిరుద్యోగం తరుచూగా సాంకేతిక మార్పులవల్ల అనేక మంది కార్మికుల ఉద్యోగ నైపుణ్యాలను వాడుకలో లేకుండా చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాలను ప్రభావితం చేస్తుంది. ఇది ఆర్థికవ్యవస్థలను మాత్రమే కాకుండా 2030 సుస్థిర అభివృద్ధిఅజెండాలో ఊహించిన సమానమైన సమ్మిళితమైన సమాజాల పరివర్తనకు ఆటంకం కలిగిస్తుంది. సంఘర్షణలు, హింస, మరింత అస్థిరతకు దోహదం చేస్తాయి. ఇవి ఉద్యోగకల్పనకు అవరోధాలవుతాయి. అనేక కార్యాలయాల్లో లింగ ఆధారిత హింస, వేధింపులు ఎక్కువ అవుతున్నాయి. వేధింపులు, హింస,సంఘర్షణలు లేని కార్యాలయాలు అవసరం. నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విద్య,ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించాలి. వేగవంతమైన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పురోగతి, ఆర్థిక ప్రాధాన్యతలను మార్చగలిగే నైపుణ్యాలు గల యువత అవసరం. కార్మికులు యువత పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలి. వివిధ పరిశ్రమలలో కృత్రిమమేధ సాంకేతికతల వేగవంతమైన ఏకీకరణ పనిదృశ్యాన్ని మారుస్తుంది. భవిష్యత్తు ఉద్యోగాల కోసం యువతను సిద్ధం చేయడానికి వారికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చడం చాలా ముఖ్యం. ఆర్థిక వ్యవస్థలో యజమానులు కార్మికులకు డిమాండ్ చేసే నైపుణ్యాలను అందించాలి. మనదేశంలో కూడా యువత నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ ఇండియా మిషన్ 15 జులై 2015 నాడు ప్రారంభించబడింది. ఇది అనేక నైపుణ్య పథకాలు కార్యక్రమాలతో కలిగిఉన్నపథకం. దేశంలోని యువతకు సంబంధిత రంగాలలోఉపాధి కల్పించడంతోపాటు ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు తగిన నైపుణ్యంతో సాధికారత కల్పించడం ప్రధాన లక్ష్యం. ఈ మిషన్ స్వల్పకాలిక, దీర్ఘకాలిక శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉన్న నైపుణ్యాలను మెరుగుపరచడం, కొత్త నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడుతుంది. 2024 ఫిబ్రవరి 1 మధ్యంతరం బడ్జెట్ సమావేశాలలో ఆర్థిక మంత్రి తెలిపిన సమాచారం ప్రకారం స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల మంది యువత శిక్షణ పొంది నైపుణ్యం పొందారు.



# విభజన సమస్యల పీటముడి విడివడనుందా?

మేకిరి దామోదర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు దశాబ్దకాలం గడిచిపోయినా పరిష్కరించబడకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఈ గడిచిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారం కన్నా రాజకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రతిష్టకి ప్రాముఖ్యతనిస్తూ స్వప్రయోజనాలనుమాత్రం నెరవేర్చుకున్నట్లు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అదే విధంగా కేంద్రంలోని అధికార బిజెపి పార్టీ తెలుగుప్రజల శ్రేయస్సు, ప్రయోజనం కోసం విభజన ఒప్పందనిర్ణయాలను పరిష్కరించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నాలుచేసిన దాఖలాలు తక్కువే. రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పుడల్లా పరిష్కార కమిటీలు వేస్తామని హడావుడి చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చింది. అదే వేళ కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను వారు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ అధికార బిజెపి పార్టీని విస్తృత పరుచుకోవాలనే దానిలో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో చూపలేకపోయిందని మేధావులు భావిస్తున్నారు. ఇలా రాజకీయ పార్టీల, అధినాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం అసలు సమస్యలు పరిష్కరించలేదు. వాస్తవంగా ఎప్పుడో పరిష్కారం చేసుకోవలసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు జాప్యం జరిగింది. దీని మూలంగా రెండు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. తద్వారా ప్రయోజనాలు 'అందని ద్రాక్ష'గానే ఊరిస్తున్నాయి. విభజన జరిగిన తొలినాళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి కెసిఆర్ కావడం జరిగింది. రెండు రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు కావడంతో ఆనాటి ఉద్యమ భావోద్వేగాలు, నిధుల కొరత లాంటి సమస్యలతో పరిష్కారంపై దృష్టిపెట్టలేకపోవచ్చు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ ప్రతిష్టంభనతో నేటికీ రాజధాని లేదు. ప్రధాన కార్యాలయాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఆ తర్వాత కాలంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం, తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు టిఆర్‌ఎస్ పార్టీకెసిఆర్‌నే ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. కానీ విభజన సమస్యలపై 'ఒక్క అడుగు ముందుకేస్తే మూడు అడుగులు వెనక్కి అన్నట్లుగానే కాలం గడిచిపోయింది. ఈ సమస్యలు పరిష్కరించుకోలేనివా? అంటే చర్చల ద్వారా అనేక అంతర్జాతీయ సమస్యలే పరిష్కరించుకున్న అనుభవాలు ఎన్నో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల్లో కానీ కేంద్రప్రభుత్వంలో కానీ విభజన సమస్యలను పరిష్కరించుకోవాలనే చిత్తశుద్ధి, ఇచ్చిపుచ్చుకునే ధోరణులు లేకపోవడమే కారణం. తెలుగు ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టినంత తీవ్రంగా ఉమ్మడి సమస్యల పరిష్కారాలకు చర్చలు జరగలేదనేది కాదనలేని వాస్తవం. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ,10వ షెడ్యూల్స్‌లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, వీటిలో ప్రధానమైనది కృష్ణానదీ జలాల వివాదం. ఇదిచాలా కాలంగా నడుస్తుంది. అసలు కృష్ణానది జలాల్లో రెండు రాష్ట్రాల వాటాను అటు కేంద్రంగాని సంబంధిత ట్రిబ్యునల్ గాని తేల్చలేకపోయారు. ఇదొక్కటే కాదు? భద్రాచలం విలీన గ్రామాల వివాదం విభజన జరిగిన రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం సమీపాన గల ఏడుమండలాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. దీనిపై తెలంగాణ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. వీటితోపాటు విభజన జరిగిన నాటికీ ఉన్న ఉమ్మడిరాష్ట్రంలోని ఆస్తులపంపకం సరిగా జరగలేదని వాదనలున్నాయి. అలాగే విద్యుత్ బకాయి అంశం కూడా ఉంది. దీనికి ప్రధాన కారణం ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే.మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో టిడిపిపార్టీ అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది. వీరు ముఖ్యమంత్రి స్థాయిలో విభజన సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా. ఆ దశగా కలిసి చర్చలకు హైదరాబాదులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు కమిటీలను ఏర్పాటు చేశారు.ఒకటి అధికారుల కమిటీ, రెండవది మంత్రులస్థాయిలో కమిటీలను ఏర్పరిచారు. ఎప్పుడో జరగాల్సిన పని నేడు జరగడం శుభపరిణామంగా భావించాలి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్లో అంశాలను ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించారు. ముందుగా ఉన్నతస్థాయి అధికారుల కమిటీలో ఇరురాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో కలిసిముగ్గురు ఉన్నతాధికారులు ఉంటారు. వీరు వారి పరిధిలోని సమస్యల పరిష్కారానికి రెండు వారాల్లో సమావేశం జరుపుతారు. చాలా వరకు వీరి పరిధిలోని సమస్యలు ఈ కమిటీ పరిష్కరించగలరని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి. ముఖ్యమంత్రుల సమా వేశంలో ప్రధానమైన కృష్ణానది జలాలతో పాటు ప్రధాన సమస్యలు చర్చించినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వాల వలె తప్పిదాలు పునరావృతం కారాదు. ఎంత పెద్ద సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే చిత్తశుద్ధితో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవహరించి కేంద్రప్రభుత్వం కూడా స్వార్థ రాజకీయ ప్రయోజనాలు దృష్టిలో ఈ విభజన సమస్యలను చూడకుండా, ఇన్నాళ్లు పీటముడిగా మారిన తీరును చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి.

# మహిళల స్వయం సమృద్ధికోసం ప్రభుత్వం చేయూత

బండ్రు శోభారాణి

సమానత్వం లేని చోట స్వాతంత్ర్యానికి అర్థముండదు. లింగపరమైన అసమానతలు రాజ్యమేలుతున్న సమాజం స్వేచ్ఛాయుతం కాలేదు. దేశంలో దశాబ్దాల తరబడి మహిళా ఉద్యమాలు కొనసాగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 75యేళ్లలో చాలా వరకు మార్పు వచ్చి మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయడం స్వాగతించాల్సిన అంశం. స్త్రీలు అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. దాని వలనమెరుగైన జీవనోపాధి, కుటుంబ శ్రేయస్సు సాకారమవుతాయి. దీనికోసం మహిళలకు వృత్తి ఉపాధుల్లో పెద్దఎత్తున శిక్షణనిచ్చి ప్రోత్సహించాలి. ఆర్థిక కార్యకలాపాల్లో వారు పాలుపంచుకొనేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి.ఇంటికే పరిమితమైన మహిళలను బయటకు తెచ్చి వ్యాపార రంగంలో అవకాశాలు కల్పించడం ద్వారా దేశ ఆర్థిక పురోగతికి సాధ్యమవుతుంది.దానిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకోవడానికి విస్తృత కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చింది. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది స్వయం సహాయ బృందాల సభ్యులకు మరిన్ని బాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగాచేయూతను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 1050 మీ సేవా కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. వీటిని మహిళ సంఘాలకు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రిని కోరారు. మహిళల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వ్యాపారాలు స్థాపింపచేసి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేయడం కోసమే మహిళా శక్తిప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వచ్చే ఐదేళ్లలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను 64లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా లక్షల కోట్ల రుణాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో యేటా ఐదువేల గ్రామ సంఘాలకు రూ. కోటి చొప్పున రూ.5వేల కోట్ల లోన్లుఇవ్వనున్నారు.వీటితోపాటు బ్యాంకుల నుంచి వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నారు. అలాగే మహిళా సంస్థలు తయారుచేస్తున్న వస్తువులను కొన్ని సైట్లలోఅందుబాటులో ఉంచుతారు. ట్రేడ్ ఎగ్జిబిషన్‌లలో సైతం పాల్గొనేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 151 మహిళాశక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొదటగా మహిళా శక్తి క్యాంటీన్‌ను సచివాలయంలో ఏర్పాటుచేశారు.ఈ క్యాంటీన్లలో మహిళలు తయారు చేసిన అనేక వంటలను విక్రయిస్తున్నారు. ఇందిర మహిళాశక్తి క్యాంటీన్లను నిర్వహించేవారికి ఆహార పదార్థాల తయారీ, శుచీశుభ్రతపై గ్రామీణాభివృద్ధిపై అధికారులు శిక్షణను ఇప్పించారు. ఈ క్యాంటీన్లు రాష్ట్ర సచివాలయం,



జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, ఆస్పత్రులు, జిల్లా కోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, పారిశ్రామికవాడలు, ఆర్టీసీ బస్టాండ్లలో ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకైన రూ.25 లక్షల పెట్టుబడిలో 10 శాతం పెట్టుబడి మాత్రమే లబ్ధిదారులు సమకూర్చుకోవాలి. మిగిలిన 90శాతంలో 70శాతం బ్యాంకు రుణం,20 శాతం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రాయితీలు ఇవ్వనున్నాయి. తెలంగాణలో మహిళ శక్తి పథకం కింద ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను మహిళ స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల వారికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాల నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది. వీరికి స్టేజ్ అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్‌లు, సౌండ్ బాక్సులు, వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ, కేటరింగ్ తదితర అంశాలలో నిపుణులు శిక్షణనిస్తారు.అనంతరం అవసరమైన సామాగ్రి సమకూర్చుకునేందుకు రూ.15 లక్షల వరకు సాయం అందిస్తారు. ఇవేగాక రాష్ట్రంలోని 4.32 లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ని తయారు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మహిళ సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలను రూపొందించారు.ఈయేడాది స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఈ మహిళ సంఘాలకే అప్పగించారు. వీరు మొత్తం 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్‌లు స్టిచ్చింగ్ చేసే బాధ్యతనుప్రభుత్వం వారికి అప్పగించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుసుమ్ అనే పథకం కింద మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ యూనిట్లను కూడా నడపనున్నారు. ఎకరం, రెండు ఎకరాల స్థలంలో కోటి, రెండుకోట్ల ఖర్చుతో సోలార్ యూనిట్లు స్థాపించనున్నారు. ఇక్కడ తయారయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు అమ్ముతారు. స్వయం సహాయక మహిళలకు మహిళా శక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు,పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిజిల్లాకు రూ.450 కోట్లతో 500 మంది మహిళా సమాఖ్యల సభ్యురాళ్లకుపాడి పశువుల యూనిట్లు ఇస్తారు. రూ.90వేల రుణసాయంతో ఒక్కో సభ్యురాలికి ఒకటి లేదారెండు పాడిపశువులను కొనుగోలు చేసి ఇస్తారు. ఇక్కో జిల్లాలో రూ.3 కోట్లతో 2వేల మందికి నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తారు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రుణసాయం చేస్తారు.ప్రతి జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున కోళ్ల ఫారాలు మంజూరు చేస్తారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికలహామీల్లో మొదటి హామీగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది. అదే విధంగా ఒక్కో గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందించడంతో కట్టెల పొయ్యితో వంట చేసే బాధ మహిళలకు తప్పిపోయింది. ఈపథకం ద్వారా సుమారుగా 40లక్షల మంది మహిళలకు లబ్ధిచేకూరుతుంది. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకోవడానికి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం చేస్తున్న సహాయం మహిళల పేరుమీదే ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఈకార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పుసాధపడుతుంది.

(రచయిత: చైర్‌పర్సన్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకారసంస్థ)

29-7pg5.qxd:29-7pg5.qxd 1/1/02 6:26 AM Page 1



# మన ఒలింపిక్స్ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 28:** దేశప్రజలు ఒలింపిక్‌క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేసారు. ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్‌లోప్రధాని ఈసారి ప్యారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ తరపున పాల్గొంటున్న క్రీడాకారులకు మరింత ఉత్తేజం ఇవ్వాలని సూ చించారు. ప్రపంచ వేదికపై త్రివర్ణ పతాకం ఎగురవేసేందుకు దేశ ఘనతను మరింత పెంచేందుకు మన ఒలింపిక్స్ ఆటగాళ్లకు మంచి అవకాశం ఇదేనన్నారు. దేశప్రజలంతా ఇందుకోసం మన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలన్నారు. మన తల్లి మాతృభూమి కోసం మనం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనిప్రధాని అన్నారు. అందువల్లనే మొక్కలునాటేప్రచారంలో మనం భాగస్వాములు కావాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఏక్‌పేడ్ మాకేనామ్ కార్యక్రమం కింద ఒకేరోజు రెండులక్షల మొక్కలు నాటి రికార్డు సాధించామన్నారు. దేశప్రజలు ఖాదీ దుస్తులను కొనుగోలుచేయాలని విజ్ఞప్తి చేసారు. ఇంకా ఎవరైనా ఖాదీదుస్తులు కొనకుంటే ఇప్పుడే కొను గోలు



చేయాలని ప్రధాని విజ్ఞప్తి చేసారు. ఆగస్టునెల వచ్చేస్తోందని ఇది స్వాతంత్ర్య మాసమని ఇది విప్లవానికి గుర్తు అని ఖాదీని కొనడానికి ఇంత కంటే మంచి అవకాశం ఏముందని మోడీ అన్నా

ప్రధాని అభినందించారు. గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని సుమారు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మన వాళ్లు అద్భుత విజయం సాధించారన్నారు. ఈపోటీల్లో నాలుగు బంగారుపతకాలు దక్కించుకున్న సంగతి తెలిసిందే. అస్సోంలోని చారాడ్‌దేవ్ మోదమ్‌కు యునెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపురావడంపై ప్రధాని హర్షం ప్రకటించారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశంగా చారాడ్‌దేవ్ మోదమ్ ఒకటన్నారు. ఏదేశం అయినా వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధిని సాధిస్తుందని ప్రధాని అన్నారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టుపరి అన్నారు. భారత్‌మండపంలో కళా కృతుల్లో దేశ సంస్కృతి ఉట్టిపడు తోందన్నారు. హరియానాలోని రోహ్‌తక్ లో 250 మంది మహి ళలు బ్లాక్ పెయింటింగ్, డైయింగ్‌లో శిక్షణ పొంది జీవితాలు మార్చేసు కున్నారని ప్రధాని కొనియాడారు.దేశవ్యాప్తంగా ఖద్దరు విక్రయాలు 400 రెట్లు పెరిగాయని, తొలిసారి 1.5 లక్షల కోట్ల రూపాయల టర్నో వర్‌ను దాటాయన్నారు. అంతేకాకుండా చేనేత రంగంలో ఉపాధి అవకాశాలు కూడా కొత్తగా వస్తున్నాయని అన్నారు. ఎక్కువశాతం మహిళలే ఈ రంగంలో ఉన్నారని, అందువల్ల వారు ఎంతో లబ్దిపొందుతున్నారన్నారు. మనకు విభిన్నరకాల దుస్తులు ఉంటాయని, ఖాదీ దుస్తులను ఇప్పటి వరకూ కొనుగోలు చేయకపోతే ఇకనుంచి వాటిని కొనుగోలుచేయండని సూచించారు. అలాగే దేశంలో అహోమ్ యుద్ధవీరుడు లచిత్‌బోర్ఫు ఖాన్ భారీ విగ్రహం కూడా ప్రతిష్ఠించిన అం శాన్ని గుర్తు చేసారు. దేశంలో సైనికుల ధైర్యసా హసాలకు ప్రతీక లచిత్ బోర్ఫుకాన్ అని ఆయన గుర్తు చేసారు.



# వారం రోజుల్లోనే 20కోట్ల డాలర్ల విరాళాలు

## ప్రచారంలోనూ దూసుకుపోతున్న కమలా హారిస్

**వాషింగ్టన్,జులై 28:** డెమొక్రటిక్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్ధం అవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ విరాళాల సేకరణలో దూసుకెళుతున్నారు. బైడెన్ వైదొలిన అనంతరం బరిలోకి వచ్చిన ఆమె వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను సేకరించడం గమనార్హం. పార్టీలో ఆమెకు రోజు రోజుకూ మద్దతు పెరుగుతుండగా ట్రంప్‌తో పోటీపరంగా కూడా ఆమె దూసుకెళుతున్నారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండనుందని కేవలం కొన్ని రాష్ట్రాల్లోని తక్కువ ఓటర్లే గెలుపు ఓటములను నిర్ణయిస్తారని ఆమె ప్రచార బృందం తెలిపింది. అధ్యక్ష రేసునుంచి బైడెన్ నిష్క్రమించిన అనంతరం టీమ్ హ్యారిస్ రికార్డుస్థాయిలో 200 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించింది. ఈ మొత్తంలో 66శాతం మొదటిసారి దాతలనుంచే వచ్చాయి. అదే విధంగా 1.70 లక్షల మంది కొత్త వలంటీర్లు ప్రచార పర్వంలో చేరారు. క్షేత్రస్థాయిలో లభిస్తున్న విశేష ఆదరణకు ఇదే నిదర్శనం అని హ్యారిస్‌ఫర్‌ప్రెసిడెంట్ కమ్యూనికేషన్ డైరెక్టర్ మైఖేల్ టైలర్ తెలిపారు. అధ్యయక్ష అభ్యర్థి రేసులోకి ప్రవేశించి వారమే అయినా కూడా డెమొక్రాట్ల మద్దతుపొందినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో నిధులసేకరణ మొదలు పెద్ద ఎత్తున వలంటీర్లను కూడగట్టడం వరకూ ట్రంప్ వాన్స్ జోడీని ఓడించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హారిస్‌తో సంవాదం జరిపేందుకు ట్రంప్ భయపడుతున్నట్లు మైఖేల్ టైలర్ విమర్శలుచేసారు. కాగా కమలా హ్యారిస్ తన ప్రచారంలో ఈ ఎన్నికలు భవిష్యతునత నిర్మాణం దేశ తిరోగమనం అనే రెండు లక్ష్యా మధ్య జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వెనుక బడినట్లు మీరంతా భావిస్తున్నా క్రమంగా పుంజుకుంటానన్నారు. తమకు ప్రజలమద్దతు ఉందని, తమది ప్రజాపోరాటం అని అన్నారు. శనివారం ఆమె 1.4 మిలియన్ డాలర్ల విరా ళాలు సేకరించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆయన విధానాలపై మండిపడానదరు. మనం ఎలాంటి దేశంలో జీవించాలనుకుం టున్నాం? స్వేచ్ఛ, పట్టుదల, చట్టబద్ధమైన పాలన ఉన్న దేశంలోనా లేదా గందరగోళం భయం ద్వేషం ఉన్న దాంట్లోనా అని ఓటర్లను ప్రశ్నించారు. తనతో చర్చకు ట్రంప్ అంగీకరిస్తారని హ్యారిస్ ఆశాభావం వ్యక్తం చేసారు.

తన న్యాయవాద వృత్తిలో అన్నిరకాల నేరస్తులను చూసానన్నారు. మహిళలపై దుర్భాషలాడి, వినియోగదారులను మోసగించిన, స్వప్రయోజనాల కోసం నిబం ధనల్ని తుంగలోకి తొక్కిన ఇలా చాలారకాల వ్యక్తులను చూసానని వీరిలో ట్రంప్ ఏరకానికి చెందినవారో తనకు తెలుసు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్త వాలేనని కొట్టి పారేసారు.

# హెజ్‌బొల్లా రాకెట్లకు 12 మంది ఇజ్రాయెల్ చిన్నారుల బలి

## ప్రతీకారం తప్పదని హెచ్చరించిన ప్రధాని నెతన్యాహు



**టెల్‌అవీవ్, జులై 28:** లెబనాన్ వైపునుంచి హెజ్‌బొల్లా ప్రయోగించిన రాకెట్లు మాజ్‌దల్‌షామ్స్ అనేప్రాంతంలో 12 మంది ఇజ్రాయెలీ పిల్లలు యువతప్రాణాలను తీసాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికిచేరాయి. ఈ పిల్లల హత్యకు హెజ్‌బొల్లాపై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని నెతన్యాహు హెచ్చరికలు జారీచేసారు. అనంతరం సీనియర్ సైనికాధికారులతో భేటీ అయ్యారు. అక్టోబరు 8వ తేదీనుంచి ఇజ్రాయెల్ లెబనాన్ మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. నాటినుంచి ఇదే హెజ్‌బొల్లా అతిపెద్ద దాడి ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్‌చూస్తూ ఉండబోదని ప్రధాని నెతన్యాహు అన్నారు. గతంలో ఎన్నడూ చూడనంత మూల్యం హెచ్‌బొల్లా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈఘటన సమయానికి ఇజ్రాయెల్ ప్రధాని అమెరికాపర్యటనలో ఉన్నారు. దాడివార్త తెలిసిన వెంటనే ఆయన స్వదేశానికి బయలుదేరారు. సాకర్ ఆడుకునే పిల్లలను హత్య చేసారు. ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆ దృశ్యాలను చూసి నా హృదయం ముక్కలైందని నెతన్యాహు అన్నారు. సాకర్ ఆడితూ హెజ్‌బొల్లా దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల మృతదేహాలకు నేడు అంతిమయాత్ర నిర్వహిస్తే వేలాదిగా పాల్గొన్నారు. గోలన్ హైట్స్‌లోని డ్రూజ్‌టౌన్‌లో ఈచిన్నారుల మృతదేహాలను కడసారి వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చారు. దీనిలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులను నిలదీశారు. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి మీకు సిగ్గులేదని దూషించారు. సుమారు తొమ్మిది నెలలుగా లెబనాన్ వైపునుంచి దాడులు జరుగుతున్నా తమని వదిలేసారని నిందించారు.



# విద్యార్థుల మృతి బాధాకరం: రాహుల్

**న్యూఢిల్లీ,జులై 28:** పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతా రాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరదపోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలపట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. ఢిల్లీలోని ఒక భవనం బేస్‌మెంట్‌లో నీరుచేరి పోటీపరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు మృతిచెందడం బాధాకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుత్‌ఘాతంతో ఓ విద్యార్థి మృతిచెందారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం అని అసురక్షిత నిర్మాణంపేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక సంస్థల బాధ్యతా రాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని సురక్షితమైన సౌకర్యవంతమైన జీవితం ప్రతి పౌరుడి హక్కు అని దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత అని రాహుల్ తన సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు.

# ప్రతిపక్ష నేతలను కేంద్రమంత్రులు బెదరిస్తున్నారు

## లోక్‌సభ స్పీకర్‌కు కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్ లేఖ

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రతిపక్ష నేతలను కేంద్ర మంత్రులు బెదరిస్తున్నారని, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. పార్లమెంటరీ ప్రవర్తన ప్రమాణాలు దిగజారడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జులై 26న హర్యానా మాజీ సిఎం భూపీందర్‌సింగ్ హుడాపై, జులై 25న రాజ్యసభ ఎంపి సోనియాగాంధీపై కేంద్రమంత్రులు రాజీవ్ రంజన్ సింగ్, రవ్‌నీత్‌సింగ్ బిట్టు బెదరింపు, అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని గౌర్ గొగోయ్ ఆరోపించారు. అలాగే బిజెపి ఎంపి నిషికాంత్ దూబే కూడా సభలో మతపరమైన భాషను ఉపయోగించారని విమర్శించారు. కాగా, లోక్‌సభలో నీచమైన ప్రకటనలు చేస్తున్న వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని గౌరవ్ గొగోయ్ డిమాండ్ చేశారు. ఈ అంశంలో



జోక్యం చేసుకోవాలని కోరుతూ స్పీకర్ ఓం బిర్లాకు శనివారం లేఖ రాశారు. 'లోక్‌సభలో పార్లమెంటరీ ప్రవర్తనా ప్రమాణాలు దిగజారడం పట్ల తీవ్ర ఆందోళన చెందిన నేను మీకు ఈ లేఖ రాస్తున్నా. ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో అనేక ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. తరచుగా ప్రతిపక్ష సభ్యులపై ప్రభుత్వ మంత్రులు అసాంఘిక, అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. బెదరింపులకు పాల్పడుతున్నారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# యుపి అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా మాతాప్రసాద్ పాండే

**లక్నో,జులై 28:** ఉత్తరప్రదేవ్‌లోని సమాజ్‌వాది పార్టీకి చెందిన మాతాప్రసాద్ పాండే ఆ రాష్ట్ర అసెంబ్లీలోప్రతిపక్ష నాయకుడిగా ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. దీనితో అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఉన్న ఆయన స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో 81 ఏళ్ల సీనియర్ నాయకుడు అయిన మాతాప్రసాద్ పాండేను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్ నియమించారు. సిద్ధార్థనగర్ జిల్లాలోని ఇత్వా నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న మాతాప్రసాద్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండుసార్లు అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పనిచేసారు. కాగా యూపి మాజీ మంత్రి కాంత్ ఎమ్మెల్యే కమల్‌అక్తర్ అసెంబ్లీలో సమాజ్ వాదీ పార్టీ చీఫ్‌విప్‌గాను, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేష్ కుమార్‌వర్మ ఆపార్టీ డిప్యూటి విప్‌గాను ఉన్నారు.




# పదేళ్లలో కర్ణాటకకు రూ. 2 లక్షల కోట్లకుపైగా నిధులు

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, జులై 28:**కర్ణాటక హక్కులను తాము ఎప్పుడూ ఉల్లంఘించలేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కర్ణాటక ప్రభుత్వం ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తోందని విమర్శించారు. పదేళ్ల రాష్ట్ర అభివృద్ధికి రూ. 2 లక్షల కోట్లకుపైగా ఇచ్చామని.. యుపిఎ పాలనలో కేవలం రూ. 81వేల కోట్ల బడ్జెట్‌ను మాత్రమే ఇచ్చిందన్నారు. బెంగళూరులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ కర్ణాటకకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో ఎవరికీ లాభం లేదన్నారు. ఢిల్లీలో యుపిఎ అధికారంలో ఉన్న సమయంలో 2004 నుంచి 2014 పదేళ్లలో కర్ణాటకకు రూ.81,791 కోట్లు మాత్రమే అందాయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య ప్రధాని మోడీ ప్రభుత్వంలో రూ. 2,95,818 కోట్లను కేటాయించిందని చెప్పారు. యుపిఎ కేవలం




రూ. 60,779 కోట్లను ఎయిడ్ గ్రాంట్‌గా ఇచ్చిందని చెప్పారు. ప్రధాని మోడీ ప్రభుత్వం పదేళ్లలో రూ. 2,39,955 కోట్ల గ్రాంట్ ఇచ్చిందన్నారు. బడ్జెట్‌లో ఉపాధి అనే పదాన్ని ఉపయోగించానన్నారు. ఇందులోని ప్రతి అక్షరానికి ఓఅర్థం ఉంటుందన్నారు. ఈ అంటే ఉపాధి అని.. ఎం అంటే మధ్యతరగతి అని.. ఇలా ప్రతి అక్షరానికి కొంత అర్థం ఉంటుం దన్నారు. బడ్జెట్‌లో యువత, ఎంఎస్‌ఎంఇ లకు పెద్దపీట వేశామన్నారు. ఉన్నత విద్య కోసం రుణం సైతం ఇస్తున్నామన్నారు. నేరుగా మధ్య తరగతి కుటుంబాలకు, భారత్‌లో చదువుతున్న యువతకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు.



# విడాకులు పొందిన మహిళలే టార్గెట్..

# 20 మంది మహిళలను మోసం చేసిన నిత్యపెళ్లికొడుకు

**ముంబయి, జులై 28:** విడాకులు పొందిన మహిళలే లక్ష్యంగాచేసుకుని బాధల్లో ఉన్నవారిని పెళ్లిపేరుతో నమ్మించి మోసానికి పాల్పడ్డాడు ఒక దుండగుడు. అలా ఒక్కరుకాదు ఇద్దరు కాదు ఏకంగా 20 మందికిపైగా మహిళలను మోసంచేసి నగదు విలువైన వస్తువులతో పరారైన నిత్య పెళ్లికొడుకును మహారాష్ట్ర పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు వెల్లడించిన వివరాలప్రకారం మ్యాట్రిమోని వెబ్‌సైట్ ద్వారా ఫిరోజక్ష నియాజ్ షేక్(43) అనే వ్యక్తి విడాకులు పొందిన మహిళలే లక్ష్యంగా మోసాలకు పాల్పడ్డాడు. మాయమాటలతో నమ్మించి పెళ్లికి ఒప్పించేవాడు.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ, యూపి ఇలా దేశవ్యాప్తంగా 20 మందికిపైగా మహిళలను వివాహం చేసుకుని పెళ్లి అనంతరం వారివద్ద లక్షల నగదు, నగలు విలువైన వస్తువులతోపరారయ్యేవాడు. ఆతడ చేతిలో మోసపోయిన యువతి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మోసం వెలుగు చూసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసారు. ఆతడిని ఠాణెలోని కళ్యాణ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుడినుంచి ఆరుక్షలకు పైగా నగదు ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు, చెక్ బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మ్యాట్రిమోనీ వేదికగా 2015నుంచి మోసాలకు పాల్పదుతున్నట్లు విచారణలో తేలింది.

# అమర్‌నాథ్‌కు రికార్డుస్థాయిలో భక్తుల రాక

**డెహ్రాడూన్, జులై 28:** దక్షిణ కాశ్మీర్‌ఫ ర్వతాల్లో భూమికి 3880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకునే యాత్రీకుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. అమర్‌నాథ్ యాత్ర ఈ ఏడాది గత సంవత్సరం రికార్డును బద్దలు కొడుతూ సరికొత్తరికార్డును సృష్టించింది. కేవలం 29 రోజుల్లో 4.51 లక్షలమంది ఈయాత్రలో పాల్గొని అమర్‌నాథ్ గుహల్లోని మంచుశివలింగాన్ని దర్శించుకున్నారు. జూన్ 29న ఈయాత్ర ప్రారంభం కాగా 29 రోజుల్లోనే ఈ రికార్డుసాధించినట్లు అమర్‌నాథ్ ఆలయబోర్డు ఎస్‌ఎఎస్‌బి ప్రకటించింది. గత ఏడాది పూర్తి యాత్రాకాలంలో 4.45 లక్షలమంది అమరనాథ్ దర్శించినట్లు తేలింది.శనివారం సుమారు 8 వేలమంది అమర్‌నాథ్‌ను సందర్శించారని, మరో 1677 మందితోకూడిన బృందం జమ్ములోని భాగ్‌వతినగర్ యాత్రినివాస్‌నుంచి జమ్ములోని పవిత్ర అమరనాథగుహకు బయలుదేరిందని అధికారులు చెప్పారు. వీరిలో 408 మంది





యాత్రీకులు తెల్లవారుజామున 3.35 గంటలకు, 24 వాహనాల కాన్వాయ్ ఎస్కార్టుతో బయలుదేరారని మరో 1269 మంది 43 వాహనాల ఎస్కార్ట్‌తో సౌత్ కాశ్మీర్ పహల్‌గావ్ బేస్‌క్యాంప్‌నుంచి బయలుదేరారని వారు తెలిపారు. సిఎపిఎఫ్, జమ్ముకాశ్మీర్ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లకారణంగా ఈ ఏడాది యాత్ర సజావుగా ప్రశాంతంగాజ రుగుతున్నట్లు ఆలయబోర్డుప్రకటించింది. 52రోజులపాటుసాగే అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 29వ తేదీతో ముగుస్తుంది. అదేరోజు శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్ పండుగలు కూడా జరుపుకుంటారు.

# మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

## శివసేన యుబిటి నేత సంజయ్‌రౌత్

**ముంబై, జులై 28:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రసంగిస్తుండగా మైక్ కట్టివేయడం ఆమెను అవమానించడమేనని శివసేన (యుబిటి) నేత సంజయ్‌రౌత్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా మైక్ ఆపేసే ప్రక్రియ ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. నీతి ఆయోగ్ అంటే ఆర్థిక కమిషన్ అని, దానిని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పేరును నీతి ఆయోగ్‌గా మార్చినంత మాత్రాన ఆ పేరు చెప్పి రాజకీ యాలు చేయడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక సమస్యలు ఉంటాయని, వాటిని తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

**మా సిఎం ఉత్త చేతులతో వచ్చారు..**

కేంద్ర బడ్జెట్‌లోన మహారాష్ట్రకు నిధులు కేటాయింపు, పన్నుల పంపిణీ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సంజయ్ రౌత్



విమర్శలు గుప్పించారు. కేంద్రం కేటాయించిన నిధులు దేశ ప్రజలకు చెందినవని, వివిధ పన్నుల రూపేణా వీటిని వసూలు చేస్తుంటారని చెప్పారు. అలాంటప్పుడు మహారాష్ట్రకు బడ్జెట్‌లో దక్కిందేమిటి? అని ప్రశ్నించారు. తమ ముఖ్య మంత్రి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని విమర్శించారు.

**మమత వివాదం..** కేంద్ర బడ్జెట్‌లో బిజెపి పాలిత రాష్ట్రాలకే నిధులు కేటాయించి తమ రాష్ట్రాల పట్ల వివక్ష చూపా రంటూ పలు రాష్ట్రాల సిఎంలు 'నీతి ఆయోగ్' సమావేశాన్ని బహిష్కరించగా, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. అయితే, సమావేశం నుంచి ఆమె వాకౌట్ చేశారు. తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆమె ఆరోపించారు. ఎపి, గోవా, అసోం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సిఎంలు మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇచ్చారని ఆరోపించారు. తదుపరి నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కానని చెప్పారు. కాగా, మమత ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ప్రసంగానికి కేటాయిం చిన పూర్తి సమయాన్ని మమత ఉప యోగించుకున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. కొందరు ముఖ్య మంత్రులు స్వయంగా రిక్వెస్ట్ చేసుకుని తమకు కేటాయించిన సమయంకంటే ఎక్కువ సేపు మాట్లాడారని, వారికి అదనపు సమయం కేటాయించారని చెప్పారు. సిఎం మమతా బెనర్జీ సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదని, కేవలం అబద్ధాల ప్రచారానికి మమతా దిగారని తెలిపారు.

# 28మంది న్యాయవాదులకు కేరళ హైకోర్టు శిక్ష

**న్యూఢిల్లీ,జులై 28:** 28 మంది న్యాయవాదులకు కేరళ హైకోర్టు సరికొత్త విధానంలో శిక్ష విధించింది. ఆ న్యాయవాదులంతా కొట్టాయం బార్ అసోసియేషన్‌కు చెందినవారే. గత ఏడాది వారు కొట్టాయంలో చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌కు వ్యతిరేకంగా అసభ్య దూషణలుచేసారు. వారు కోర్టు ఆవరణలోనే అభ్యంతరకర నినాదాలు చేయడాన్ని కేరళ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు ధిక్కరణగా భావిస్తూ సదరు న్యాయవాదులపై హైకోర్టు విచారణచేపట్టింద.ఇ అయితే 28 మంది న్యాయవాదులు తాము క్షమాపణ చెప్పేందుకు సిద్ధమేనని ప్రకటించారు. కానీ హైకోర్టు ధర్మాసనం అందుకు అంగీకరించలేదు. క్షమాపణ చెప్పి తప్పించుకుందామనుకుంటే కుదరదని క్షమాపణలు చెప్పి వెళ్లిపోవడం అనేది చాలా సులువైన మార్గమని ఇప్పటినుంచి మీరంతా ఆరునెలలపాటు ఉచితంగా న్యాయయసేవలు అందించాలని ఎవరి నుంచి ఎలాంటి ఫీజులు వసూలుచేయకూడదని ఆదేశాల్లో వెల్లడించింది. 28మంది న్యాయవాదులు కూడా కోర్టు ఆదేశాలకు సమ్మతి తెలిపారు. కోర్టు చెప్పినట్లు తప్పకుండా చేస్తామని న్యాయవాద వృత్తిని కొనసాగించడానికి ఇదేమీ అడ్డంకి కాబోదని వెల్లడించారు.

# చిన్నతనంలో అమెరికా వెళ్లిన వారికి 'బహిష్కరణ'ముప్పు

**వాషింగ్టన్,జులై 28:**తల్లితండ్రులతో చిన్నతనంలో యుఎస్ వెళ్లినయువతీ యువకులకు దేశబహిష్కరణ ప్రమాదం పొంచి ఉంది. 21 ఏళ్లు నిండినా గ్రీన్‌కార్డు రాకపోవడంతో భారత్‌కు తిరిగి రావాల్సిన దుస్థితి ఉంది. సమస్య పరిష్కారానికి రిపబ్లికన్లు అడ్డుపడుతున్నారంటూ బైడెన్ ప్రభుత్వం సీరియస్ అవుతోంది. చిన్నతనంలోనే తల్లితండ్రులతోపాటు అమెరికావెళ్లిన లక్షలాదిమంది భారత యువతీయువకులు ప్రస్తుతం అమెరికానుంచి దేశబహిష్కరణకు గురయ్యే ముప్పు ఎదుర్కొంటున్నారు. శాశ్వత నివాసార్హత లేదా తాత్కాలిక వీసాలు రాక స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అమెరికాలో ఇలాంటి వారిని డాక్యుమెంటెడ్ డ్రీమర్స్‌గా పిలుస్తారు. వీరి సంఖ్య 2.5లక్షలకు పైగానేఉంది. డాక్యుమెంటెడ్‌డ్రీమర్స్‌లో భారతీయులే అత్యధికమని స్వయంగా వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. అమెరికా నిబంధనల ప్రకారం తల్లితండ్రులతో అమెరికాకు వచ్చే చిన్నారులను వీసాదారులపై ఆధారపడిన వారిగా పరిగణిస్తారు. 21 ఏళ్లవరకూ వారు దేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆలోపు గ్రీన్‌కార్డుదక్కితే చట్టబద్ధంగా అగ్రరాజ్యంలో కొనసాగవచ్చు. లేకుంటే వయసు మీరిందని వారిని గ్రీన్‌కార్డు జాబితానుంచి తొలగిస్తారు. దీన్ని ఏజ్‌ఔట్‌గా పిలుస్తారు. ఆ తర్వాతగ్రీన్‌కార్డు లేదా వీసాకోసం సొంతంగా ప్రయత్నించాలి. ఇందులో విఫలమైతే స్వదేశానికి తిరిగి వెళ్లిపోవాలి. అమెరికాలో ప్రస్తుతం భారతీయులు వారి పిల్లలు సహా మొత్తం 1.2 మిలియన్లమంది వివిధ కేటగిరీల్లో దరఖాస్తుచేసుకుని గ్రీన్‌కార్డుకోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు కొందరు భారత సంతతి యువతీ యువకులు ఇప్పటికే అమెరికాలోని తమ కుటుంబాలను వీడి భారత్‌లో బంధువులవద్ద తలదాచుకుంటున్నారు. డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ సమస్య పరిష్కారానికి రిపబ్లికన్స్ చట్టసభల్లో మోకాలొడ్డుతున్నారని వైట్‌హౌస్ ఆరోపించింది. కాగా గత నెలలో వివిధ పార్టీలకు చెందిన 43 మందిచట్టసభల సభ్యులు ఈ సమస్యకు పరిష్కారం కోరుతూ బైడెన్‌ప్ర భుత్వానికి లేఖ రాసారు. గ్రీన్‌కార్డులకోసం కొందరు దశాబ్దాల తరబడి వేచిచూస్తున్నారని సమస్యకు తక్షణ పరిష్కారం కోసం ప్రయత్నించాలని సూచించారు.

# ఎంబీబీఎస్ విదేశీ విద్యపై అవగాహన సదస్సు




ఆరిలోవ, జూలై 28, ప్రభాతవార్త

ఎంబీబీఎస్ ఆశావాహులు.. నీట్ ఎగ్జామ్ రాసి, వచ్చిన రిజల్ట్స్‌తో ఎక్కడ జాయిన్ అవ్వాలి? గవర్నమెంట్ సీట్ వస్తుందా? రాదా? అన్న క్లారిటీ వచ్చే సమయంలో ఆశనిపాతంలో పేపర్ లీకేజి, కోర్టు వాయిదాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు సందిగ్ధంలో ఉన్నారు. నగర ంలోని డాబాగార్డెన్స్ లలితానగర్‌లో ఈవింగ్స్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ విదేశీ విద్యపై సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీధర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇక్కడ సీట్ రాదు అని నిర్ణయానికి వచ్చిన విద్యార్థులకు ఉన్న మార్గం 'విదేశీ వైద్య విద్య', విద్యార్థులు ఏ కంట్రీకి వెళ్ళాలి, ఏ కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలి? విద్యార్థుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని చాలామంది ఏజెంట్‌ల మాయమాటలు, మారిన, మారుతున్న ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ గురించి పూర్తి అవగాహనలేకుండా ఇచ్చే తప్పుడు సమాచారంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. పూర్తి సమాచారం లేకుండా నిర్ణయం తీసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. తక్కువ ఫీజులు, కంట్రీ గొప్పది అంటూ చెప్పే మోసపూరితపు మాటలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే వారి మాటలలో నిజం ఎంత? ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ ఏమిటి? ఏ కంట్రీలో చదివితే మన భారతీయ విద్యార్థులు స్వదేశంలో క్టర్‌గా ప్రాక్టీస్ చేసుకోవడానికి వీలవుతుంది? ఇలాంటి విషయాలపై వైద్య విద్యను అభ్యసించాలనుకునే అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు సమగ్ర సమాచారంతో అవగాహన కల్పించారు. విదేశీ వైద్య విద్యకై కావల్సిన సలహాలు,సూచనలు అందజేశారు.

# విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఉండాలి

## పార్వతపురం జిల్లా కలెక్టర్ ఆడారి శ్యాంప్రసాద్ - ఘనంగా గవర ఉత్తమ విద్యార్థుల బహుమతి ప్రదానం

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త



నిరంతర కృషిపట్టుదలతో విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యం ఉండాలని అప్పుడే విజయం తప్పకుండా వరిస్తుందని పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆడారి శ్యాంప్రసాద్ అన్నారు కేంద్ర గౌరీ గవర సేవా సంఘం సారధ్యంలో గవర ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవంలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి తక్కువ మార్కులతోనే విద్యాభ్యాసం చేసి చిన్న ప్రభుత్వ ఉద్యోగాంలో చేరానన్నారు. ఒక ఉన్నత లక్ష్యంతో కలెక్టర్ పదవి సాదించే విధంగా పట్టువిడవని ఒకే లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదిగానన్నారు.ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రపంచంలోని శాసించే రంగాల్లో నిష్ణాతులైన వారు గవర జాతీయులు ఉండటం గర్వకారణమన్నారు. గవర జాతీయుల పిల్లల్లో కాన్ఫిడెన్స్ నింపేలా మళ్ళీ ఇదే వేదికపై ఐఎఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా ఎదిగి వేదికపై ముఖ్య అతిధిలుగా రావాలని ఆకాంక్షించారు. కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచే పేద పిల్లలకు ఉచితంగా చదివిస్తామన్నారు. విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ఇస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికి కన్సలెషన్ బహుమతులు అందజేస్తున్నామన్నారు. కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే గణబాబు డా.మల్ల భాస్కర్ చేతుల మీదుగా ప్రతిభ గల విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. ఈకార్యక్రమంలో జిడ్పిటీసీ వైస్ చైర్‌పర్సన్ బీశెట్టి సత్యవతమ్మ, బొడ్డేటి కాశీవిశ్వనాథం మల్ల రామనాయుడు, సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు ఉపాధ్యక్షులు మొల్లేటి వీరకుమారస్వామి, మల్ల బలరాం, పెంటకోట సంజీవరావు, నాయుడు కోశాధికారి కొణతాల వరాహకోటి శ్రీనివాసరావు, ఆడిటర్ మల్ల రాంప్రసాద్ లీగల్ అడ్వైజర్ రాపేటి ఉమా సావిత్రి ఆర్గనైజింగ సెక్రటరీలు మహిళా విభాగ అధ్యక్షులు కార్యదర్శులు సూరిశెట్టి లక్ష్మి, బొడ్డేటి జగ్గయమ్మ సహాయ కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్య వైద్యశాఖాధికారి ఆధ్వర్యంలో రెండు రోజుల సెకండ్ అన్యువల్ మీటింగ్



మధురవాడ, జూలై 28, ప్రభాతవార్త

డా.జగదీశ్వర్‌రావు జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఈనెల 27నుంచి 28వరకు రెండు రోజులుసెంకడ్ అన్యువల్ మీటింగ్ నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో విశాఖ నందు జరుగుతుంది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కృష్ణబాబు స్పెషల్ చీఫ్ సెక్రటరీ హాజరైనారు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.శిల్పా ఏఎంసి కేజీహెచ్ వెల్కమ్ అడ్రస్‌తో సదసు ప్రారంభమైది. ఈ సదస్సు ఆంధ్ర మెడికల్ కాలేజీ నందు జరిగింది. ఈసంవత్సరం నినాదం చేశారు. రెండు రోజులు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు క్యాన్సర్ పై సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వాధి నిర్ధారణ చికిత్య విధానాలలో వస్తున్న ఆధునిక పద్ధతులపై చర్చించేందుకు ఈనెల 27, 28 తేదీలలో వైద్య సదస్సు నిర్వహించినట్లు కేజీహెచ్ అంకాలజీ విభాగాధిపతి డా. శిల్ప తెలిపారు. హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రి జాతీయ క్యాన్సర్ గ్రిడ్ ఏపీ చాప్టర్ వైద్య కళాశాల అంకాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఈ గ్రంధాలయ సమావేశ మందిరంలో సదస్సు జరుగుతున్నది. సుమారు 150మంది వరకు క్యాన్సర్ వైద్య నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు. ఆరోగ్య ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆరోగ్య శ్రీ సీఈవో లక్ష్మిష విశాఖ కలెక్టర్ హరేంధ్రప్రసాద్, ఏఎంసి ప్రిన్సిపల్ డా.బుచ్చిరాజు, డిఎంఈ నరసింహం కేజీహెచ్ పర్యవేక్షణ అధికారి డా.శివానంద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి.జగదీశ్వరరావు, పాల్గొన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణులు, వైద్యులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిఐసిఈ టాపర్లకు పాఠ్యపుస్తకాల వితరణ

## పూర్వవిద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ కెవి రమణ

మధురవాడ, జూలై 28, ప్రభాతవార్త



తమ పూర్వ విద్యార్థులు కెమికల్ ఇంజనీరింగ్ డిప్లొమాలో మొత్తం 4బ్రాంచ్‌లలోని టాపర్లకు ప్రామాణిక పాఠ్యపుస్తకాలు వితరణ చేయడం అభినందనీయమని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.కెవిరమణ తెలిపారు 1971-1975 వరకు చదివిన మొదటి బ్యాచ్ విద్యార్థులు అందిస్తున్న ప్రోత్సాహం ఆదర్శనీయమన్నారు. కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుకున్న కళాశాల అభ్యున్నతకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేవిధంగా స్థిరపడాలన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నుంచి వి రామచంద్రరావు, వి నాగభూషణం పి కనకారావు, జె శంకర్రావు, డివివి సత్యనారాయణ, ఎమ్ఎస్ఎన్‌రాజు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. యూనిట్ ఆపరేషన్స్‌ను పంపిణీ చేశారు. సిహెచ్(సిపి)(ఓటి) విద్యార్థులు డిప్లొమా కెమికల్ కె దినేశ, జి ధనుంజయ్, డి సిహెచ్‌ఈ బి రాజ్యశ్రీ, పి మనోజ్, డిహెచ్‌ఈ (ప్లాస్టిక్, పాలిమర్స్)ఈ శ్రవంతి, ఎ రేవంత్, డిసిహెచ్‌ఈ, కె సాయి ప్రణతి, ఎస్ మోహన్ తదితరులు ఉన్నారు.

# శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, ఫ్లిప్ 6, వాచ్ అల్ట్రా, వాచ్ 7 బడ్స్3 పై రాయితీలు

ఆరిలోవ, జూలై 28, ప్రభాతవార్త

శాంసంగ్ యొక్క ఆవిరతం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లు, ఏకో సిస్టం ఉత్పత్తులు-గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6, గెలాక్సీ వాచ్ అల్ట్రా, వాచ్ 7, బడ్స్3 ఇప్పుడు వినియోగదారులకు సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులు సాంసంగ్ డాట్‌కామ్, అమెజాన్ డాట్ ఇన్, ఫ్లిప్ కార్ట్‌లో కూడా ఈ ఉపకరణాలను కొనుగోలు చేయవచ్చు. 24 గంటల్లో 40 శాతం అధిక ప్రీ-ఆర్డర్‌లను ఇవి పొందా యి. గెలాక్సీ అత్యంత సన్నని, తేలికైన గెలాక్సీ జెడ్ సిరీస్ పరికరాలు, సరికొత్త అంచులతో సంపూర్ణ సిమెట్రికల్ డిజైన్‌తో వస్తాయి. గెలాక్సీ జెడ్ సిరీస్‌లో మెరుగైన ఆర్మర్ అల్యూమినియం, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 కూడా అమర్చబడి ఉన్నాయి. ఇది అత్యంత మన్నికైన గెలాక్సీ జెడ్ సిరీస్‌గా దీనిని నిలిపింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ 6లు గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 మొబైల్ ప్లాట్‌ఫామ్ కలిగి ఉన్నాయి.

# మావోయిస్టుల హిట్‌లిస్టులో ఉన్నవారు మారుమూల ప్రాంతాలకు వెళ్లవద్దు

## సిఐ సన్యాసి నాయుడు

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



మావోయిస్టులు హిట్‌లిస్టులో ఉన్నవారు, ప్రముఖులు మారుమూల ప్రాంతాలకు వారోత్సవాలు నేపథ్యంలో వెళ్లవద్దని రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు సూచిస్తున్నారు. జూలై 28 తేదీ నుండి ఆగష్టు మూడో తేదీ వరకూ జరిగే మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు నేపధ్యంలో ఆదివారం మండలంలో పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. వారోత్సవాలు ముగిసేవరకూ హిట్‌లిస్టులో ఉన్నవారు మైదాన ప్రాంతంలో ఉండాలని సిఐ సూచించారు. పోలీసు సిబ్బంది కూడా విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు తెలుపాలని సిఐ సన్యాసినాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో బోయిపాడు జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలను చేసారు. లోదొడ్డి పంచాయతీకి వెళ్లే ప్రాంతంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు పర్యవేక్షణలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో ఏపిఎస్‌పి, ఎఆర్ పార్టీ పోలీసులు విధులను నిర్వహించారు.

# వరద బాధితులకు ఎక్కడికక్కడ సహాయక చర్యలు...!

## కూనవరం, చింతూరు మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన

## - బాధితుల నుంచి వివరాలపై ఆరా



కూనవరం, జూలై 28, (ప్రభాతవార్త) :

వరద బాధితులకు ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ బిఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరు, కూనవరం మండలాలలోని వరద బాధితులకు వరద సహాయక కార్యక్రమాలు అందినది లేనిది జిల్లా కలెక్టర్ అడిగి తెల్సుకున్నారు. చింతూరు మండలంలోని గొల్లగుప్ప, వీరపురం, కూనవరం మండలంలోని భద్రాయగూడెం, తాళ్లగూడెం గ్రామాల్లోని జిల్లా కలెక్టర్ నాటు పడవపై ప్రయాణించి వరద బాధితుల యోగక్షేమాలు తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రాంతాల్లోని వరద బాధితులకు ఎక్కడికక్కడ బియ్యం, కూరగాయాలు, నిత్యవసర సరుకులు, టార్పాల్స్, టార్చ్‌లైట్లు తదితర సరుకులు వరద బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. చింతూరు, కూనవరం, విఆర్‌పురం, ఏటపాక మండలాల్లోని వరద బాధితులకు వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ఎక్కడికక్కడ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎక్కడికక్కడ పడవలు, ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రెండు మండలాల గ్రామాల్లో ఆదివారం వరద బాధితులతో వరద సహాయక కార్యక్రమాలు అందరికీ అందినది లేనిది, వారి సమస్యలు ఆయన అడిగి తెల్సుకున్నారు. వరద బాధితులు ఈ వరదలకు నిర్మించుకున్న తాత్కాలిక గృహాల వద్దకు వెళ్లి ఎలా ఉంటున్నది అన్న సమస్యను గుర్తించారు. వారి ఆరోగ్య పరిస్థితులను ఆయన ఆరా తీశారు. వరద బాధితుల గ్రామాల్లో ఎక్కడికక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వరద బాధితులకు అంటు వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. వరద బాధితులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లైయితే కంట్రోల్ రూమ్‌లో తెలియజేయాలని సూచించారు. ఎక్కడికక్కడ వరద సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట కూనవరం వరదల ప్రత్యేకాధికారి సూరజ్ గానోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, తహసీల్దార్ నజీముల్లా, ఎంపిడీఓ ఎ.లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.


# జలదిగ్బంధంలో 191 గ్రామాలు



చింతూరు జూలై 28 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదులకు పోటెత్తిన వరద గ్రామాలకు గ్రామాలను ముంచెత్తింది.డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో జలదిగ్బంధంలో 191 గ్రామాలు చిక్కుకోగా ,రహదారులన్ని నీట మునిగి నదులను తలపించాయి. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 53అడుగులు దాటి ఆదివారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది.శబరినదికి ఉపనది అయినా సీలేరు నదిపై ఉన్న డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తడంతో చింతూరు మండల కేంద్రంతో పాటు శబరినదికి ఇరువైపుల ఉన్న వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు.శనివారం రాత్రి నుంచి వరదతాకిడి పెరగటంతో గోదావరి,శబరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు కంటి మీదు కునుకులేకుండా పోయింది.వేలాది కుటుంబాలు సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించి పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.ఒక్క అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో మొత్తం 191 గ్రామాలు వరద ముంపునకు గురైనట్టు అధికారులు ప్రాధమికంగా గుర్తించారు.గోదావరికి భద్రాచలం వద్ద 58.5అడుగుల ఎత్తోలో వరద వచ్చినప్పుడు వరదముప్పునకు గురయ్యే గ్రామాలు ఈసారి 53అడుగుల వద్దె శబరి నది ప్రభావంతో మునిగిపోయాయి. నాలుగు మండలాల్లో 35746 కుటుంబాలు ముంపునకు గరైనాయి.వీటితో పాటు దేవిపట్నం మండలంలోని చాలా గ్రామాలు నీటమునిగాయి.గోదావరి,శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో ఉన్న మొత్తం ప్రాజెక్టుల్లో కేవలం మూడు ప్రాజెక్టులు తప్ప అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నాయి.గోదావరి,శబరి వాటి ఉపనదుల పరివాహ ప్రాంతాల్లో తుఫాన్లు,భారీ వర్షాలు సంభవిస్తె పెనుప్రమాదం పొంచిఉంది.ఇప్పటి వరకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మూడవ ప్రమాద హెచ్చరిక అయిన 53అడుగులను దాటి క్రమంగా తగ్గుతుంది.1986లో భద్రాచలం వద్ద గోదావరికి అత్యధికంగా 75.60 అడుగులు మేర వరద వచ్చింది.ఈ తరువాత 2022లో 71.30అడుగులు వరద స్దాయి వచ్చింది.ఈ ఏడాది అంతకంటె అధిక వర్షపాతం నమోదుకావటం,పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో ఇంకా భారీ వరదలు వస్తాయన్న భయం మాత్రం ముంపు గ్రామాల ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తుంది.ఇప్పటి వరకు వచ్చిన వరదలను పెద్దగా లెక్కలోకి తీసుకోకపోయినా రానున్న రోజుల్లో ప్రమాదం మాత్రం పొంచి ఉంది.శబరి నది ప్రభావంతో ఒక్క రోజులో ముంపు గ్రామాల సంఖ్య 191 చేరింది.దాదాపు 10రోజులుగా గోదావరి,శబరి నదుల్లో వరద పెరగటం, తగ్గటంతో ప్రజలు,అధికారులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.191 గ్రామాలు ముంపునకు గురి అవ్వగా మరో 135 గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.కూనవరం-వి.ఆర్.పురం మండలాలను కలిపే శబరి వంతెన నీటమునిగింది.శబరి నది ప్రభావంతో చింతూరు మండల కేంద్రంతో పాటు చింతూరు మండలంలోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లో శబరినది ప్రభావం తీవ్రంగా ఉంది.కూనవరం,వి.ఆర్.పురం మండల కేంద్రాలు నీటిమునిగాయి.చింతూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి నీటిమునిగిపోయింది.చింతూరు నుండి చట్టి గ్రామాలను కలిపే రహదారితో పాటు యన్.హెచ్.30,యన్.హెచ్.326పూర్తిగా వరదనీటిలో మునిగిపోయాయి.భద్రాచలం నుంచి విలీన మండలాలతో పాటు ఓరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లను కలిపే అన్ని మార్గాలు వరదనీటి చిక్కుకున్నాయి.శబరిన దికి భారీగా వరద చేరటంతో ఎక్కడి వాహనాలు అక్కడే చిక్కుబడిపోయాయి.అధికారులు,లాంచిలు పడవల సహాయంతో సహాయక చర్యలను చేపట్టగా స్దానికులు,జెకె ట్రస్ట్,వివిధ యూనియన్లు మునిగిపోతున్న ప్రజల ఇండ్ల నుండి సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు వేలకుంటుంబాలు పునరావా కేంద్రాలు తరలిపోయాయి అంటె పరిస్దితి ఎంత దారుణంగ ఉందో ఇట్టె అర్దం చేసుకోవచ్చు.వరదలతో విసిగి వేశారిన ప్రజలు ఇక ఇబ్బందులు మేము పడలేం.ఈ నరకం మాకొద్దు. పరిహారం ఇవ్వండి పంపించండి అంటు నాలుగు మండలాల్లోని అనే గ్రామాల్లో వరదనీటిలో దిగి ఆందోళన చేపట్టారు.చింతూరులో ప్రధాన రహదారిపై ప్రజలు ఆందోళనకు దిగటంతో అక్కడకు చేరుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని హామి ఇచ్చారు.ఇప్పటికే ముంపు మండలాల్లో వరద పరిస్దితిని చక్క దిద్దటానికి రూ॥5కోట్ల నిధులు విడుదల చేయగా, బియ్యం, నిత్యవసరాలు,ఇతర సౌకార్యాలతో పాటు ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి రూ॥3వేల నగదు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేసింది.ఇలా వరద పేరుతో ఎటా ప్రభుత్వానికి రూ॥10 నుంచి 20కోట్ల వృదా ఖరు పెట్టాల్సి రగా, వందల కోట్ల ఆస్తి నష్టం సభవిస్తుంది. ఇప్పుడే పరిస్దితి ఇలా ఉంటె ఆగష్టు నెలను తలుచుకోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇది గోదావరి, శబని నదుల ఉగ్రరూపంతో వరద ప్రభవిత గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్దితి.

# 98వార్డులో నాలుగో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు



సింహాచలం ప్రభాతవార్త

-98వ వార్డులో జనసేన అధ్యక్షుడు మజ్జి.సూరిబాబు ఆధ్వర్యంలో నాలుగోవిడత జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 18 నుండి 28 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగతుందని, సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షలు ప్రమాద భీమా వస్తుందని, అదే విదంగా సభ్యత్వం తీసుకున్నవారు పార్టి కార్యక్రమాల్లో ప్రార్ధన ఉంటుందని వార్డు అధ్యక్షుడు సూరిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి.మురళీ, కిలారి.శ్రీను, లండ.శ్రీను, తదితరలు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన యుటిఎఫ్ నేతలు



రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అధ్య క్షులు విజయ్‌బాస్కర్‌లను యుటిఎఫ్ మండలశాఖ తరుపున శాలువాలను కప్పి జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఉపాధ్యాయులు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. తమపరిధిలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తానని అన్నారు. అసెంబ్లీలో జివో నెంబరు.3, పోలవరం నిర్వాసితుల సమస్యలతో బాటు అన్ని సమస్యలు అసెంబ్లీలో ఎమ్మెల్యే శిరీషాదేవి తక్కువ సమయంలో విపులంగా వివరించడంపై యుటిఎప్ నేతలు ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మండల యుటిఎప్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, కోశాదికారి కానెం శ్రీను, రాష్ట్ర కౌన్సిలర్ మఠం ఉదయ్, మహిళా రాష్ట్ర కౌన్సిలర్ బీరబోయిన వెంకటలక్ష్మి, అసోసియేట్ అద్యక్షులు పరిశిక సుబ్బారావు, మహిళా అసోసియేట్ అద్యక్షులు తాడే లక్ష్మీప్రసన్న, పత్రికా ప్రతినిధి శ్రీను, కాంప్లెక్సు బాధ్యులు రాజబాబు, కాంప్లెక్సు మహిళా కార్యదర్శి కోడూరి లోవరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోకులాలకు అర్జీలు చేసుకోండి : డా.తరుణ్‌కుమార్



రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త

పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం ద్వారా అందించే గోకులాలు, మినీ గోకులాలు కోసం ఎస్సీ, ఎస్టీ రైతులు సకాలంలో సచివాలయ పశువైద్యసహా యకులకు తమ అర్జీలను ఇవ్వాలని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ తెలియజేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రెండు పశువులకు గోకుల నిర్మాణానికి రూ.1.15లక్షలు కాగా 90 శాతం సబ్సిడీపై రూ.10 వేలును రైతులు వాటాగా చెల్లించాలన్నారు. నాలుగు పశువులకు 1.85లక్షలు, ఆరు పశువులకు 2.30 లక్షలను ప్రభుత్వం ద్వారా సహకారం అందించనున్నారని అన్నారు. సచివాలయ పశువైద్య సహాయకులకు ఆధార్ కార్డు, రైతు మూడు ఫొటోలు, కులధ్రువీకరణ పత్రం, భూమి పట్టా వివరాలను అందించాలన్నారు. ఇదే తరహాలో 20 మేకలు, 50 మేకలకు ఒక షెడ్, 100 కోళ్ళు, 200 కోళ్ళకు ఒక షెడ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని ఎమ్మెల్యేకు అర్జీ



రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త

సచివాలయాల్లో పనిచేస్తున్న విద్యుత్ ఎనర్జీ అసిస్టెంట్లు(గ్రేడ్.2 లైన్‌మెన్లు)లను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించి పాత సర్వీసు రూల్స్‌ను అమలు చేసి తమకు న్యాయం చేయాలంటూ రాష్ట్రస్థాయిలో జరిగిన సమస్యలపై రాజవొమ్మంగిలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవికి అర్జీని ఇచ్చారు. సచివాలయంలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు చేసే అన్ని పనులు చేస్తున్నామని, కనీసం సెలవులు లేవన్నారు. బయోమెట్రిక్ హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈఏడాది జనవరిలో జరిగిన సెషన్ నందు హెచ్.ఆర్ కమిటీ మీటింగులో మాసమస్యలను పరిష్కరిస్తామని మినిట్స్‌లో నమోదు చేసి నేటికీ ఏఒక్కటీ అమలుకు నోచుకోలేదని అర్జీలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించి పాత సర్వీసు రూల్స్ అమలు, 24 గంటలు విధులను నిర్వహిస్తున్న తమకు బయోమెట్రిక్ హాజరు నుండి మినహాయింపు, షరతులు లేకుండా బదిలీలు, ప్రమోషన్‌లు ఇప్పించడానికి సహకారం అందించాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు విజయ్‌బాస్కర్, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, ఎనర్జీ అసిస్టెంట్లు బొమ్మితి వెంకటరమణ, దుర్గారావు, కొంగర చినబాబు, లోతా లోవప్రసాద్, ఆవూరి శ్రీనివాస్, చంద్రశివ, కన్నపురాజుదొర, బీరబోయిన వరప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

# వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు

## నీట మునిగిన శబరి బ్రిడ్జి - వారం రోజలుగా గ్రామాలన్నీ జలమయం

## - బాధితులు పునరావాసంలో - సహాయక చర్యలలో ప్రభుత్వ యంత్రాంగం

కూనవరం, జూలై 28, (ప్రభాతవార్త) :



గోదావరి, శబరి ఉధృతికి అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని గ్రామాలు జలమయం కావడంతో గత వారం రోజులు పునరావాస కేంద్రాలలోనూ మెరక ప్రాంతాలలోనూ బాధితులు తలదాచుకుంటున్నారు. గ్రామాలలోని ఇండ్లను వదలి రోడ్డు ప్రక్కన గొడారాలలో ఉంటున్నారు. చీకటిలో పిల్లాపాపలతో కాలం గడుపుతున్నారు. మండలంలోని శబరి కొత్తగూడెం, పంద్రాజుపల్లి,లక్ష్మీదేవి పేట,జన్నెలగూడెం, బొజ్జరాయిగూడెం తదితర గ్రామాలు పూర్తిగా మునిగిపోగా కొంద్రాజుపేట, పెదార్కూర్, అభిచర్ల తదితర గ్రామాలు పాక్షికంగా మునిగిపోవడం జరిగింది. వరద ప్రభావంతో కూనవరంలోని శబరి వంతెన పూర్తిగా మునిగిపోయింది. కూనవరం, టేకులబోరు, టేకుబాక తదితన గ్రామాలు ముంపు బారిన పడి వందలాదది కుటుంబాలు పునరావాస కేంద్రాలలో మెరక ప్రాంతాలలో దలదాచుకుం టున్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ముంపు గ్రామాలను సందర్శిస్తూ పునరావాసం పొందుతున్న బాధితులను పరామర్శించారు. బియ్యం, నిత్యవసర వస్తువులు, టార్భాలియన్లు, టార్చిలైట్లను సహాయక చర్యలలో ప్రభుత్వ యంత్రాంగం అందజేస్తుంది. పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న వారికి మాత్రమే టార్భాలియన్లు, టార్చిలైట్లు అందజేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ సూరజ్ గనోరే, తహసీల్దార్, ఎంపిడీఓ ఉన్నారు.

# చింతూరు ఆర్ అండ్ ఆర్ చెల్లించాలని వరదనీటిలో ఆందోళన



చింతూరు జూలై 28 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదుల వరదలతో ఇసుగెత్తిన చింతూరు ప్రజలు తమకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చి ఇక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం చింతూరు ప్రధాన రహదారిపై వరద నీటిలో ఆందోళన చేపట్టారు. ప్రతి వర్షాకాలం పోలవరం బ్యాక్‌వాటర్ వల్ల తాము పడుతున్న భాధలు, వర్ణతీతమని,ఈ నరకం మాకొద్దు పోలవరం పరిహారమే ముద్దు అంటూ ఆందోళన చేపట్టారు. ఆందోళన ప్రాంతానికి చేరుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కూవూరి చైతన్య ఆందోళకారులతో మాట్లాడి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకోనిచ వెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామి ఇచ్చారు. దాంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమములో పయ్యావుల నాగేశ్వరరావు,వరదభాధితులు పాల్గోన్నారు.

# హోమియో వైద్యం ఒక కళ

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

హోమియోపతి శాస్త్రం నందు ఒక రోగికి సరైన మందు సూచించేందుకు నైపుణ్యంతో వైద్యాన్ని అందించడం అనేది ఒక కళ అనిన కోణాల్లో ఆలోచన చేసి సమగ్రంగా చికిత్స చేయలాన్నారు. మల్టీ డైమెన్షనల్ అప్రోచ్ టు హోమియోపతి అనే అంశంపై బెంగళూరు కు చెందిన ప్రముఖ హోమియో వైద్య విజ్ఞాన సదస్సులో ఉత్తరాంధ్ర జిల్లా హోమియో వైద్యుల కోసం ప్రసంగించారు. ఆదివారం ఉదయం నగరంలో ఒక ప్రముఖ హోటల్ నందు ప్రముఖ హోమియో ఫార్మాస్యూటికల్ కెంపెనీ అయిన యస్ బి యల్ నిర్వహించిన సదస్సుకు ఐఐహెచ్‌పి సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి డా.జి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనచేసి సభను ప్రారంభించారు. ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. పిబికె సతీష్ గౌరవ అతిధిగా విచ్చేసి హానిమన్ చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. డాక్టర్ పి చంద్రశేఖర్ రావు, డా. పిరాఘవేంద్రరావు ప్రత్యేక అతిధిలుగా విచే ్చసారు యస్ బి యల్ కంపెనీ జాతీయ మేనేజింగ్ డైరెక్టట అవినాష్ శుక్లా సభకు అధ్యక్షత వహించిన హోమియో కంపెనీ పంపిణీ చేసే హోమియో మందుల నాణ్యతను గూర్చి తెలుపుతూ వాటి వాడుకలో త్వరతగతిన రోగిని నయం చేయుటలో యస్‌బియల్ హోమియో మందులకు ఒక అగ్రగామి సంస్థగా జాతీయ అంతర్జాతీయ గుర్తింపు కలిగి ఉందని చెప్పారు. జోనల్ సేల్స్ మేనేజర్ యోగేష్ తివారి వారి క్వాలిటీ కంట్రోల్ విభాగం విడియో ప్రదర్శన ద్వారా తెలిపారు. అనంతరం ముగింపు సభలో బి సంతోష్ కుమార్, ఆర్ సాయికుమార్‌లు వందన సమర్పణ చేశారు.

# జివిఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## జివిఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయంలో అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమం జూలై 29వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడునని జివిఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున నగరంలో పారిశుద్ధ్యం పట్టణ ప్రణాళిక విభాగం మొక్కల విభాగం రెవిన్యూ యుసిడి ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగరప్రజలకు ఒక ప్రకటన ద్వారా వారు తెలిపారు.

వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్ఠవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తరించాలని నిర్ణయించింది. ఆసక్తిఉన్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా చేరే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

విశాఖసిటీ పరిధిలోని సిరిపురం, సీతమ్మధార, కలెక్టరేట్, కంచెరపాలెం, ఏయు, ఎంవిపి, మద్దిపాలెం, ఎన్.ఏడి, అశీల్‌మెట్ట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-07-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నం జిల్లాలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకావాలెను.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/B

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 91774 30534, 9848306312, 9394123457

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 29 జూలై, 2024





# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ - పల్లా కార్తీక్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

అగంనపూడి, జూలై 28, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్ని చైతన్యం చేయడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర చాలా కీలకమైనదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రమాదాలను నివారించాలని కోరుతూ పల్లా కార్తీక్ సేవా ట్రస్ట్ఆధ్వర్యంలో అగంనపూడి జాతీయ రహదారి వద్ద ఆదివారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిథిగా పల్లా పాల్గొని మాట్లాడుతూ వాహనాల సంఖ్య రోజురోజుకు పెరగడం కూడా ప్రమాదాలకు కారణమేనని అన్నారు. మితిమీరిన వేగం ప్రాణాల మీదకు తెస్తుందని, ఈ విషయంలో పోలీసుశాఖ అన్ని జిల్లాల పోలీసులకు అప్రమత్తం చేసిందన్నారు. కార్తీక్ మాట్లాడుతూ అగనంపూడి నుంచి షీలానగర్ మీదుగా రాకపోకుల సాగించే వాహనాలకు వేగ నియంత్రణ అమలు చేయాలని కోరారు. అనంతరం దువ్వాడ సీఐ ఎర్రన్నాయుడుకి వినతిపత్రం అందజేశారు. స్థానిక నేతలు గవర సోమశేఖర్, గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, మేడిశెట్టి విజయ్, కడవల రమణ, జగదీష్, మంగరాజు, అచ్యుత్, అప్పలరాజు, కురందాసు గోవింద్, చట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో ...

# జంప్ జిలానీలు..?

- వైసిపి నుంచి జనసేనలోకి పలువురు చేరే అవకాశం..?
- మీరొస్తే ... మేము అడ్డుకుంటామంటున్న సైనికులు
- వైసీపీ కార్పొరేటర్లను జనసేన చేర్చుకుంటుందా ... తిరస్కరిస్తుందా ? త్రిశంకు స్వర్గంలో ఆ నాయకులు ...
- జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికలే కీలకం అంటున్న కూటమి ...

9లో



# విశాఖలో .. మళ్లీ వాళ్లకే పెద్దపీట

- ఎంత ఘోరం ... భూ మాయ చేసిన వారికి అందలమెక్కిస్తున్న వైనం
- కోట్ల విలువైన భూములను అప్పటి వైసీపీ ఎంఎల్ఏలకు దోచిపెట్టిన వారికే కీలక పోస్టులు
- ముక్కున వేలేసుకుంటున్న వీటిని చూసిన జనం, కూటమి కార్యకర్తలు

9లో



# జలదిగ్బంధంలో 191 గ్రామాలు





6లో

- గోదావరి, శబరి నదులకు పోటెత్తిన వరద
- డొంకరాయి డ్యాం గేట్లు ఎత్తివేయడంతో..
- నదులను తలపించిన చింతూరు రహదారులు

## కాలేయ వ్యాధిపై అప్రమత్తత అవసరం

- ప్రపంచ హెపటైటిస్ డే ర్యాలీలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్




9లో

## అభివృద్ధికి ధీటుగా మౌలిక సౌకర్యాలు

- ఎంకె గోల్ఫ్ కోర్స్ అసోసియేషన్ సన్మానంలో గంటా శ్రీనివాస్ హామీ




9లో

## ఘాట్ రోడ్డులో వాహనాలు నిషేధం



8లో

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- భారీ వర్షాల కారణంగానే..
- ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశం

## హోమియో వైద్యం ఒక కళ

- ఉత్తరాంధ్ర జిల్లాల వైద్య విజ్ఞాన సదస్సులో ప్రముఖ హోమియో వక్త డాక్టర్ బిడి పటేల్




6లో

## జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ - ఘనంగా సత్కరించిన ప్రెస్ క్లబ్ సభ్యులు




9లో

జివిఎంసిలో నేడు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహణ



6లో

## సిపి శంఖబ్రత నైట్‌వాచ్

- బీచ్ రోడ్డు వాస్తవ పరిస్థితులను స్వయంగా పోలీసింగ్ చేసిన వైనం
- అసాంఘిక కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిక

9లో



## నాలుగు మండలాల్లో సహాయక చర్యలు



9లో

- మైదాన ప్రాంతాలకు 35,746 కుటుంబాలు తరలింపు
- ముంపు బాధిత కుటుంబాలకు రూ.3 వేలు, నిత్యావసరాలు అందజేత
- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

## సీలేరుకు వరద పోటు

- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, శబరి నదులు
- ఇన్‌ఫ్లో 13.24 క్యూసెక్కుల నీరు విడుదల
- భయపడుతున్న ముంపు మండలాల ప్రజలు





8లో

## మృతుల కుటుంబాలకు జమాల్ ఖాన్ ట్రస్ట్ చేయుత



వి.ఆర్.పురం, జూలై, 28, ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట గ్రామంలో ఇటీవల మరణించిన ముత్యాల సత్యనారాయణ , ముంజపు భార్గవ్ ల కుటుంభలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జమాల్ ఖాన్ తన జెకెసిటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్.పి.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, వైస్.ఎం.పి.పి వడ్డాణపు భాగ్యలక్ష్మి ల చేతుల మీదుగా రూ.6.వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జడ్.పి.పి.టి.సి రంగారెడ్డి మాట్లాడారు. బాధిత కుటుంబాలకు మానవత దృక్పథంతో జమాల్ ఖాన్ తన జెకెసిటి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేయటం అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, ముస్లీం మైనార్టీ నాయకులు సయ్యద్ సర్ఫరాజ్, గ్రామ పెద్దలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల వద్ద పారిధ్యం,ఆరోగ్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి

: సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్



వి.ఆర్.పురం, జూలై, 28, ప్రభాతవార్త

గడిచిన పది రోజులుగా, ముంపు గ్రామాల వరద బాదితుంత ఒకేచోట పునరావాస కేంద్రాల్లో తలదాచు కుంటుండటంతో, అధికారులు పారిశుధ్యం, ఆరోగ్య శిబిరాల పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆదివారం రంపచోడవరం సబ్ కలెక్టర్,వి.ఆర్.పురం నోడల్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ రేఖపల్లిలోని మినిగురుకులం, కస్తూర్ గాంధీ గురుకుల పాఠశాల, గ్రామ సచివాలయం, సుద్దగూడెం ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాల వెంట పర్యటించారు. పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని సంభందిత సిబ్బందికి ఆదేశించారు. ఎక్కడ చెత్త,చెదారం కనిపించకుండా తొలగించా లన్నారు. అవసరమైన ప్రతిచోటా బ్లీచింగ్ పౌడర్ జల్లించాలన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలన్నింటిని పరిశీలించారు. మందుల కొరత ఏర్పడకుండా చూసుకోవాలని అక్కడున్న వైద్యాధికారులు,సిబ్బందికి ఆదేశించారు. ప్రత్యేక వైద్య శిబిరాల్లో అనారోగ్యంతో బాధపడే రోగులకు ఎలాంటి మందులు ఇస్తున్నారని ఆయన ఆరా తీశారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ మౌలానా ఫాజిల్, ఎంపిడిఒ ఫణేంద్ర, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, జూలై, 28, ప్రభాతవార్త

దుకాణ దారులు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి, నిత్యవసర సరుకులు, వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే, అటువంటి దుకాణ దారుల పై ఖఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మౌలాన ఫాజిల్ హెచ్చరించారు. రేఖపల్లి,వి.ఆర్.పురంలోని పలు దుకాణాలలో కూర గాయలు, డిజిల్, పెట్రోల్ ,నిత్యవసర సరుకులు,వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు రావటంతో తహసీల్దార్ స్పందించారు. దీంతో పలు దుకాణాలకు స్వయంగా వెళ్ళి కూర గాయల ధరలను అడిగి తెలుసుకున్నారు. అసలే వరదలు, చేసేందుకు పనులు లేక, ఉపాది లేక పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారిని అధిక ధరలతో దోచుకోవటం పాపమన్నారు. అలా ఎవరైనా అధిక ధరలకు విక్రయాలు జరిపితే అట్టి వారి పై కేసులు నమోదు చేస్తామని,తహసీల్దార్ హెచ్చరించారు.

## వరదల దృష్ట్యా నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య



చింతూరు, జూలై, 28, ప్రభాతవార్త

గోదావరి వరదల దృష్ట్యా వ్యాపారస్తులు ఎవరైనా నిత్యవసర సరుకులు, వస్తువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే,అట్టి వారి పై కేసులు నమోదు చేస్తామని, చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య హెచ్చరించారు. వరదలు చుట్టు ముట్టి రవాణా స్థభించటంతో, ముంపు మండలాలు చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో వ్యాపారస్తులు నిత్యవసర సరుకులు,వస్తువులు, కూర గాయలు, డిజిల్, పెట్రోల్ లాంటివి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తన దృష్టికి రావటంతో పిఒ పై విధంగా స్పందించారు. ఈ మేరకు ఆదివారం పిఒ చింతూరు సెంటర్ వెంబటి గల దుకాణాల్లో విక్రయాల పై ఆరా తీశారు. ఎవరైనా అధిక ధరలకు నిత్యవసరాలు విక్రయిస్తున్నట్లైతే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

**నీట మునిగిన రహదారుల పరిశీలించిన ఐటిపిఒ.......**

చింతూరు,చట్టి గ్రామాల మధ్యన ముంపుకు గురైన ప్రధాన రహదారి చింతూరు,నిమ్మలగూడెం గ్రామాల వద్ద ముంపుకు గురైన ప్రధాన రహదారులను ఐటిడిఎ పిఒ చైతన్య పరిశీలించారు. నీట మునిగిన రహదారుల వద్ద ప్రజలు నీటిలో అటు ఇటు ప్రయాణించకుండా రెవెన్యూ,పోలీస్ శాఖలను అప్రమత్తం చేశారు. అదే విధంగా సంభందిత ప్రదేశాల వద్ద గ్రామ సచివాలయాల సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ అధికారి వెంట తాసిల్దార్ నజీముల్లా, ఎంపిడిఒ రవిబాబు,ఎస్.ఐ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు అవార్డులు



అనకాపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

విశాఖ కేంద్ర గౌరీ సంఘంలో ఆదివారం ఉత్తమ విద్యార్థులకు అవార్డుల ప్రధానం కార్యక్రమం జరిగింది. నాగులపల్లి గ్రామానికి చెందిన డాక్టరేట్ దొడ్డి చెందిన అమరావతి వల్లూరి యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ %ఆఎణ% పూర్తిచేసిన శుభ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమెకు చెందిన అవార్డు ను చందన భర్త చంద్రరావు కు అందచేసారు. కాగా ఈ అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్య అతిథులుగా పార్వతిపురం జిల్లా కలెక్టర్ ఆదారి శ్యాం ప్రసాద్, బెంగళూరు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మల భాస్కర్, విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి సత్యవతి, బొడ్డేటి కాశీ విశ్వనాథం, అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 11 వందల కోట్ల విలువైన దేవాదాయ భూములను ఆక్రమిస్తున్న వారిని అరెస్టు చేయాలి



అనకాపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున ఉన్న దేవాదాయశాఖకు చెందిన భూములను ఆక్రమిస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో ఆదివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ శంకర్రావు , వి వి శ్రీనివాసరావులు మాట్లాడుతూ అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పూల్ బాగ్ రాణిగారితోట సర్వేనెంబర్ 66 లోని 29.71 ఎకరాల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన (అంబికా బాగ్) భూములు సుమారు 1150 కోట్లు విలువైన దేవాదాయ శాఖల ఆధీనంలో ఉన్న భూములను శనివారం కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నించడం సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. దీనిపై సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ భూములు పరిరక్షణకై చుట్టూ కంచి వేసి సెక్యూరిటీని కూడా దేవాదాయ శాఖ వారు ఏర్పాటు చేసారని, గతంలో ఇదే భూములపై సిపిఎం పార్టీ జెండాలను పాతి ఈ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని కోరితే ఇది భూ ఆక్రమణ అని, సిపిఎం నాయకులు పై కేసులు పెట్టడంతో పాటు ఇవి దేవాదాయ భూములను కాబట్టి ఇవి ఎవరికీ చెందవని అడ్డుకున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో నేడు ప్రైవేటు వ్యక్తులు వచ్చి ప్రోక్లెన్లతో భూమిని చదును చేస్తుంటే అధికారులు, ప్రభుత్వం మీన మీసాలు లెక్కచడం అన్యాయం అన్నారు. ఈ ఘటనపై తగిన విచారణ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ఎండోమెంట్ అధికారులు ఆక్రమణదారులపై కేసు నమోదు చేసి తగిన చర్యలకు ఉపక్రమించాలని, లేకపోతే ప్రజా పోరాటాలకు సిద్ధం కావల్సి వస్తుందని సిపిఎం పార్టీ హెచ్చరిస్తోందని అన్నారు . ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, కాళ్ళ తేలయ్యబాబు, డిడి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ప్రతిపత్తి సాధించాలి



అనకాపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడాలని, ముఖ్యంగా ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి సాధించాలని ఎస్ఐ రాములమ్మ అన్నారు. ఆదివారం తుమ్మపాలలో శారదావేలీ డెవలప్మెంట్ షేర్ ఆర్ట్ 29వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఐ రాములమ్మ మహిళా సమస్యలపై మాట్లాడారు. మహిళలు కోసం నూతన ఏర్పడిన చట్టాలు, ఆర్థికంగా, సామాజికంగా మహిళ ఎలా ఎదగాలి తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్ పర్సన్ బి. రామలక్ష్మి, సీఈవో కె. జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జోలాపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ వసే గృహాలకు కొత్త భవనాలు నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొర్ర, కార్తీక్, శ్రీనుల డిమాండు-



ముంచంగిపుట్టు, జూలై, 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా,ముంచంగిపుట్టు మండలం, జోలా పుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుబందంగా నడపబడుతున్నాగిరిజన సంక్షేమ ఆశ్రమ వసతీ గృహలకు కొత్త భవనాలు నిర్మించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కొర్ర.కార్తీక్ శ్రీను డిమాండ్ చేశారు,ఆదివారం జోలపుట్టు గ్రామంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతీ గృహాల్లో గల విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వసతీ గృహాలను వారు పరిశీలించారు.సమస్యలను జిల్లా కలెక్టర్,పీఓ దృష్టికి వ్రాత పూర్వకంగా తెలియజేస్తామని వారు తెలిపారు. అప్పటికి సమస్య పరిష్కారం చేయకపోతే విద్యార్థులతో ఉద్యమం చేయక తప్పదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ముంచంగిపుట్టు మండల కార్యదర్శి వంతల.పురిస్తన్... మండల కమిటీ సభ్యులు కామేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికడదాం.. పిల్లలను బడిలో చేర్పిద్దాం



నక్కపల్లి గ్రామీణం, సీతంపాలెం జూలై, 28, ప్రభాతవార్త

చదువుకునే వయస్సులో బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు అన్నారు. ఆదివారం మండలంలో సీతంపాలెం గ్రామంలో ఆయన బాల్యవివాహాల నివారణ పై విద్యార్థులు, గ్రామ పెద్దలుతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గొర్ల నాగ అప్పలరాజు ప్రారంభించారు. అనంతరం బాల్యవివాహాల వలన కలిగే నష్టాలను గురించి పెదబోదుగల్లం హైస్కూలు పదవతరగతి విద్యార్థినులు కమిడి జయ, కమిడి సత్య లు మాట్లాడిన తీరు పలువురు ను ఆకర్షించింది. వారిని గ్రామ సర్పంచ్ నాగ అప్పలరాజు, ఉపాధ్యాయుడు ఆచార్యులు, గ్రామ పెద్దలు అభినందించారు

## అమనం గ్రామంలో ఊట చెరువు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమం



భీమునిపట్నం జూలై, 28, ప్రభాతవార్త

భీముని పట్నం మండలం అమనం గ్రామంలో ఆదివారం నియోజవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో తెదేపా మండల అధ్యక్షులు డి.ఏ.ఎన్. రాజు సూచనలతో చుక్క ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న నినాదంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి తెలిపారు. ఊట చెరువు పరిసరాల్లో చెత్తాచెదారాలును జెసిబి సహాయంతో తొలగించారు. చెరువు పరిసర ప్రాంత చుట్టుపక్కల ఉన్న చెట్లు, ముళ్ళపొదలు తొలగించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దంతులూరి నరసింహ సత్యనారాయణ రాజు,మరగడ రఘురాం రెడ్డి, కంబపు శివకుమార్, కొల్లి నర్సమ్మ, బోర గురునాయుడు, చుక్క పోలయ్యరెడ్డి, జనసేన నాయకులు మునకాల అనిల్ కుమార్, గణేష్ పాల్గొన్నారు

## గంటా శ్రీనివాసరావు సత్కరించిన కూటమి నాయకులు....



నక్కపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం లో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ మంత్రి ,ప్రస్తుత భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, నాయకత్వంలో జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి :రాజు) పార్టీ మండల శాఖ నాయకులు వెలగ శ్రీనివాసరావు ,బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ,కర్రి వెంకట సత్యనారాయణ (కెవి ),సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రామరాజు ,అడ్డూరి భూషణం ఉన్నారు.

## గంటా శ్రీనివాసరావుకు పేటలో స్వాగతం..



నక్కపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి పాయకరావుపేట కు వచ్చిన ఆయనకు కూటమి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్ల రాజబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మద్దూరి నారాయణరావు లు ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు కలసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గెడ్డం బుజ్జి ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ) తదితరులున్నారు.

## ఘనంగా మరిణమ్మతల్లి జాతర



నక్కపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్ఎల్ పురం, ఉపమాక గ్రామాల్లో ఆదివారం మరిణమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. సీహెచ్ఎల్.పురం గ్రామంలో నిర్వాహకులు సంతోషిమాత ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనేక మంది మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 1000 మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు కురందాసు నూకరాజు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, జగదీశ్వరరావు, దిలీప్, వాసు, హరి, గురుభవానీలు తంగెళ్ల నానాజీ, దవరసింగి రాంబాబు, సతీశ్, జ్యోతి, తంగెళ్ల శ్రీను, సీహెచ్ ఎల్ పురం గ్రామ పెద్దలు రాజబాబు, చినకాపు తదితరులున్నారు. పెద్దలను అమ్మవారి శేష వస్త్రాలతో సత్క రించారు.

## అల్లూరి జిల్లా ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఉద్యాన సహాయకుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఈ సంఘం నూతన అధ్యక్షుడు శెట్టి రాజు, ఉపాధ్యక్షుడు కొర్రా దశరథరమ్. ప్రధాన కార్యదర్శి కూడ గణపతి రాజు. కోశాధికారి కురిడె జానకిరామ్, కె రమేష్. వర్కింగ్ ప్రెసిడెంట్ సీ.హెచ్ అనిల్ కుమార్. కార్యదర్శి వి శోభన్, ముక్కి శివలింగం, కె గోపాల్. మహిళ అధ్యక్షులు కె రజిత, ఉపాధ్యక్షులు కె శాంతి కుమారి. కార్యవర్గ సభ్యులు సిరగం క్రిష్ణ,కె మాధవరావు, బి ప్రభాకర్ పడాల్, బి రవి, శెట్టి కొండబాబు, జి నీలకంఠం, కె సోయిత, పుణ్యవతి, క్రిష్ణ పడాల్,సుబ్బారావు ఎన్నికయ్యారు. ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఉద్యాన సహాయకుల సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు.

## ఆగస్టు 8న ఆదివాసీ సమగ్రాభివృధి -

సవాళ్లు పై ఆదివాసీ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి - ఆదివాసీ గిరిజన సంఘం



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

పాడేరు లో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం లో నిర్వహించానీ విలేఖర్ల సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ ధర్మాన పడాల్, పి.బాలదేవ్ మాట్లాడుతూ ప్రపంప ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ తెగలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఆదివాసీ రాష్ట్ర సదస్సు ను ఆగస్టు 8 న పాడేరు లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వందల మంది ఆదివాసీ ఉద్యమ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ రాష్ట్ర సదస్సుకు అన్ని ఆదివాసీ ఉద్యోగ,ఉపాద్యాయ, విద్యార్థి,మహిళ సంఘాలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా బురదలమ్మ జాతర...

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



ఎలమంచిలి,జూలై, 28, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని తెరువుపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ బురదాలమ్మ జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరుపుకునే బురదల అమ్మవారి జాతరకు గ్రామస్తులు బంధుమిత్రులను ఆహ్వానించి ఎంతో వైభవంగా జాతర మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారిని భక్తులు దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బోద్దపు శ్రీను,గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు గల్లా నూకునాయుడు,మాజీ సర్పంచ్ పిల్లా సత్యనారాయణ,మాజీ కౌన్సెలంర్ పిల్లా గంగాధర్ రావు,డి.పైడియ్య,టి. గంగాధర్ రావు,టి.కోటిపల్లి నాయుడు,జి.అప్పలనాయుడు, కె.చిన్నరావు,తదితరులు పాల్గొన్నారు.

## ది బెస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ



ఆనందపురం, జూలై, 28, ప్రభాతవార్త

వెల్లంకి గ్రామ పంచాయతీలో నివాస ప్రాంతాలలో పెంచడానికి మొక్కలను పంపిణీ చేయనున్నట్టు ఉప సర్పంచ్, ది బెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచారాపు శ్రీనివాస్ తెలిపారు. ఇంటి పరిసరాలలోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. పువ్వులు, పండ్లు, కాయగూరలు, ఆయుర్వేద మొక్కలును అందించనున్నామని చెప్పారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలని కంచరాపు శ్రీనివాసరావు ఈ సందర్భంగా కోరారు.

## ఘాట్ రోడ్లలో వాహనాలు నిషేధం



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ఐదు ఘాట్ రోడ్లలో శనివారం నుండి భారీ వాహనాలు, బస్సులు, ప్రైవేటు జీపులు రవాణాను సాయంత్రం 07.00 నుండి మరుసటి రోజు ఉదయం 06.00 గంటల వరకు నిషేదిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిషేద ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ కొండ చరియలు, చెట్లు పడే అవకాశం ఉన్నందున మరికొన్ని రోజులపాటు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వడ్డాది %-% పాడేరు ఘాట్ రోడ్, పాడేరు %-% చింతపల్లి కొక్కరాపల్లి ఘాట్ రోడ్, డౌనూరు %-% లంబసింగి ఘాట్ రోడ్, రంపచోడవరం %-% చింతూరు %-% మారేడుమిల్లి ఘాట్ రోడ్, ఎస్.కోట %-% అరకు అనంతగిరి రోడ్ మొదలగు ఐదు ఘాట్ రోడ్లలో ఈ నిషేదం కొనసాగుతుందని, ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## మారుతి ఆర్థికసాయంతో రామాలయంలో తుప్పల తొలగింపు



కసింకోట జూలై, 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోట గ్రామంలో నిలిచి ఉన్న శ్రీ కోదండ రాములవారి ఆలయంలో తుప్పలు బలిసిపోయి శ్రీ కోదండ సీతారాముల వారి దేవాలయానికి వెళ్ళడానికి రహదారి మార్గం లేకుండా విపరీతంగా తుప్పలు బలిసిపోయాయి. ఆదివారం ఎన్ హెచ్ వై రోడ్లో పక్కనున్న శ్రీ కోదండ సీతారాముల వారి ఆలయం ఆవరణలో మారుతీ పీఠం ఉపాసకులు రేజేటి మారుతీ ఆర్థిక సహాయంతో ఆలయ ప్రాంగణంలో జెసిబి తో పెరిగిన తుప్పలను తొలగించి రహదారి మార్గాన్ని సుగామం చేశారు.

## శీ సత్తెమ్మ తల్లి, శ్రీ మరిడిమాంబా అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా



కసింకోట జూలై, 28, ప్రభాతవార్త

. కశింకోట గ్రామంలోని వెదురుపర్తి గ్రామానికి వెళ్ళే దారిలో ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లంకెలపాలెం జంక్షన్ దగ్గర ఉన్న శ్రీ శ్రీ మరిడిమాంబా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వేగి గోపి, కాండ్రేగుల సతీష్, నడిపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై ప్రయాణం.. హెల్మెట్‌తోనే సురక్షితం

గొలుగొండ ఎస్సై బి కృష్ణారావు



గొలుగొండ జూలై, 28, ప్రభాతవార్త

హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరాలని గొలుగొండ ఎస్సై బి కృష్ణారావు ద్విచక్ర వాహనదారులకు సూచించారు. హెల్మెట్ వాడకంపై వాహనదారులతో అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటి నుండి బయలుదేరే ముందు హెల్మెట్ తప్పనిసరిగా వెంట తీసుకొని వెళ్లాలని అన్నారు. వాహనదారుడు తో పాటు తన ఫ్యామిలీ గురించి కూడా ఆలోచన చేసి తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. ద్విచక్ర వాహన ప్రయాణం హెల్మెట్ తోటే సురక్షితమని వాహన యజమానులు గుర్తించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహన రికార్డులను కూడా వెంట తీసుకొని రావాలని వాహనదారులకు తెలియజేశారు. చట్టపరమైన హెచ్చరికలను ప్రతి ఒక్కరు గౌరవించి రవాణా శాఖ సూచనలను, పోలీస్ హెచ్చరికలను ఉంచాల్సిన బాధ్యత ప్రతి ద్విచక్ర వాహనదారుడుపై ఉందని ఈ విషయం ఇంటి నుంచి బయలుదేరే సందర్భంలో గుర్తు చేసుకోవాలన్నారు.

## బాధితుడుకు రూ.25 వేలు ఆర్థిక సహాయం



విశాఖపట్నం, జూలై, 28, ప్రభాతవార్త

విశాఖ బట్రాజ్ సంక్షేమ సంఘం విశాఖలోని కేజీహెచ్ లో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక నిరుపేద కుటుంభానికి ఆర్థిక సహాయం అందించారు.పార్వతీపురం(మన్యం)జిల్లా సాలూరుకు చెందిన బెల్లంకొండ సావిత్రమ్మ భర్త సత్యనారాయణ రాజు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో అతనిని విశాఖ కేజీహెచ్ లో చేర్పించారు.ఈవిషయం తెలుసుకున్న బట్రాజ్ సంక్షేమ సంఘం సభ్యులు కేజీహెచ్ కు చేరుకుని సావిత్రమ్మ కటుంభ సభ్యులను పరామర్శించి అనంతరం 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో బట్రాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉమ్మడి దేవల హరినాథ్ రాజ,ట్రెజరర్ పాండు రాజ్ మోహన్ రాజ్,ఉపాధ్యక్షుడు సీహెచ్ రాజు,కార్యదర్శి ఓకారం డివిఎన్ రాజు.ఎస్.నాగలక్ష్మి,కృష్ణ పాల్గొన్నారు.

## శబరి వాసులకు సీలేరు వరద పోటు

భయం గుప్పిట్లో ముంపుమండలాల ప్రజలు!!



మోతూగూడెం, జూలై, 28, ప్రభాతవార్త

వరుణుడు ఉగ్రరూపం దాల్చటంతో కేవలం వారం రోజుల్లోనే గుంటవాడ,డొంకరాయి పోరుబాయి జలాశయాలు పూర్తిస్థాయిలో నీటి మట్టం చెరుకుని ప్రమాద స్దాయిని మించి వరదనీరు చేరటం తో డ్యామ్ సేఫ్టీ మెజర్స్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు శుక్రవారం ఒక గేటు ఎత్తి 2 200 క్యూసెక్కుల నిరు దిగువకు వదిలివేసారు. నిండుకుమడలను తలపిస్తున్న జలాశయాలకు తోడు గత రెండు రొజులుగా కుండపోతా వర్షాలకు మరెంత వరద ఉధృతి పెరగటంతో నాలుగు గెట్లను మూడడుగుల ఎత్తు వరకు ఎత్తటం తో 16 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వదలటం తో శబరిబ నదికి వరదపోటు పెరిగింది.మరో ప్రక్క గోదవరి కూడా ప్రమాద స్దాయిని మించి పరుగులు తీస్తుండటంతో కూనవరం వద్ద శబరి గోదవరి నదుల సంగమం వద్ద వరదనిటి ప్రవాహం ఎగపోటు తొ చింతూరు కు మరెంతా వరద ఉదృతి పెరిగి చింతూరు చట్టి పరిసరాల రహదారులు మూసుకుపోయాయి. ప్రస్తుతం లారి ఆపీసు వరకు వరదనిరు చేరింది. ఇటు సీలేరు జలాశయాలకు వరద ఉధృతి కొంచెం తగ్గటంతొ సీలేరు కాంప్లెక్స్ జలవిద్యుత్ ప్రాజెక్టు ల చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు డొంకరాయి ప్రాజెక్టు ను ఈఇ విజయకుమార్ డిఇ బాలకృష్ణ ఆద్వర్యంలో ఆదివారం సాయంత్రం పర్యవేక్షించారు. నాలగు గేట్ల లెవల్స్ ను తగ్గించి ప్రస్తుతం వస్తున్న ఇన్ ఫ్లో వరద నీటిని దృష్టిలో ఉంచుకునీ13,124 క్యూసెక్కుల నీటిని సీలెరు నది ద్వారా శబరినదిలొకి వదులు చున్నారు.అటు గోదవరి ఉగ్రరూపం,,ఇటు సీలేరునది వరదనీరు తగ్గుముఖం పడితే తప్ప ముంపు వాసులు బయట అవకాశం లేదు.

## ప్రాణాలు పణంగా పెడితేనే వాగు దాటేది: వంతెన నిర్మించాలి

జామిగూడ పంచాయితీ గ్రామాల గిరిజనులు విజ్ఞప్తి:



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

పెదబయలు మండలం జామిగూడ పంచాయితీ పరిధిలో 10 గ్రామాలు, ఇంజరి పంచాయితీ పరిధిలో 7 గ్రామాలు నివాసముంటున్నాయని రెండు పంచాయితీల ప్రజలు తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాలంలో గుంజివాడ వాగు దాటేందుకు గిరిజనులు యుద్ధమే చేస్తున్నారు. ప్రాణాలు పణంగా పెట్టి దాటుతుంటారు. ఒతెన లేకపోవడంతో సత్యారావు అనే గిరిజనుడు కాళ్ళు చేతులు పనిచేయని, అనారోగ్యానికి గురైన వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించేందుకు ఆ వృద్ధురాలిని పెద్ద వంట పాత్రలో కూర్చోబెట్టి పాత్ర సహాయంతో వాగు దాటించాడు. ఈ వాగు దాటే సమయంలో ఏ మాత్రం పాత్ర బేలన్స్ తప్పినా నీటిలో కొట్టుకు పోక తప్పదు. అయినా ప్రాణాలకు తెగించి ఆ వృద్ధురాలు పాత్రలో కూర్చోవడం సాహసమే.. వంతెన నిర్మిస్తామంటున్న నేతల మాటలు నీటి మూటలే అవుతున్నాయని వీరు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, వంతెన నిర్మించి ఇవ్వాలని రెండు పంచాయితీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగంకు ఘన సత్కారం...



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన అరకు ఎమ్మెల్యే రేగం మాత్యలింగం ను ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు,వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబునాయుడు,ఆలయ ప్రతినిధి కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డులో గుడివాడ లతీష్ జన్మదిన వేడుకలు



గాజువాక, జూలై, 28,ప్రభాతవార్త

వార్డ్ వైకాపాఅధ్యక్షులు,జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ అనూష భర్త గుడివాడ లతీష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 68వార్డ్ మింది గ్రామంలో వార్డ్ వైకాపా శ్రేణులు,అభిమానులు, బంధువులు,స్నేహితులు సమక్షంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలలో కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,మరిన్ని పదవులు స్వీకరించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా జన్మదినం పురస్కరించుకొని గాజువాక లోని స్ఫూర్తి అనాథశ్రమలోని పిల్లలకు భోజనం ఏర్పాటు చేసారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తనపై ఎల్లపుడు ఇదే అభిమానాన్ని కొనసాగించాలని లతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలతో అప్రమత్తమైన పోలీసులు

వాహనాల తనిఖీలు అపరిచిత వ్యక్తులపై నిఘా

అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారమివ్వండి : సీఐ అప్పలనాయుడు



గూడెం కొత్తవీధి, జూలై, 28, ప్రభాతవార్త

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని జీకేవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు అన్నారు. ఆదివారం పూజారి పాకలు కూడలి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. అపరిచిత వ్యక్తుల వివరాలను సేకరించారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని మారుమూల గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోలకు ఆశ్రయం కల్పించొద్దన్నారు. సంఘవిద్రోహసక్తులను దూరం చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పోలీసు వ్యవస్థ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. మావోయిస్టులకు సహకరించినట్టు సమాచారం వస్తే కఠినమైన చర్యలు చేపడతామని పోలీసులకు సహకరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం పాఠశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి.



నర్సీపట్నం జూలై, 28, ప్రభాతవార్త

ప్రభుత్వం పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ పారిశుద్ధ కార్మికులు సమావేశం ఆదివారం నర్సీపట్నంలో జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 3000 మంది స్కూల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఉన్నారన్నారు. మీరందరూ మహిళలు, ఇందులో ఒంటరి మహిళలు కూడా ఎక్కువ మంది ఉన్నారన్నారు. నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోతే కుటుంబం ఎలా పోషించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏ నెలలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోరారు. వీళ్ళకి డ్రెస్సులు, గుర్తింపు కార్డు, బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే వీళ్ళ సమస్యలు పరిష్కారం చేసి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎలా వేత్తంగా ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం జిల్లా అధ్యక్షులు ప్రసన్న, మహిళా సంఘం నాయకులు ఎల్.గౌరీ పాల్గొన్నారు.

# వచ్చే నెలలో జంప్ జిలానీలు

విశాఖపట్నం , జూలై 28, ప్రభాతవార్త

వైసీపీ నుంచి జనసేనలోకి కీలక చేరికలు ఆగస్టు నెలలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో జనసేన సంస్థాగతంగా బలోపేతంపై ఫోకస్ పెట్టింది. తెలుగుదేశం పార్టీతో పవర్ షేరింగ్ చెడకుండా జనసేన పార్టీ రాష్ట్రంలో అంచెలంచెలుగా బలపడే యుక్తులు సిద్దం చేసుకుంటుంది. దీనిలో భాగంగానే గత కొన్ని రోజులుగా పార్టీ చేరికపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. నియోజకవర్గాల వారీగా కేడర్ పెంపుకు కసరత్తును ప్రారంభించింది. అదే సమయంలో వలసల్ని ప్రోత్సహించైనా నాయకత్వ లోటును భర్తీ చేసుకోవడంపై అదిష్టానం కేంద్రీకృతమైనట్లు కనిపిస్తోంది. ఈ నేపద్యంలో వచ్చేనెల ఆగస్టులో వైసీపీ నుంచి కీలకమైన నాయకులు జనసేనలోకి దూకేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తుంది. విశాఖ గ్రేటర్ పీటం ఎలాగైనా కైవసం చేసుకునే దిశగా కూటమి అడుగులు వేస్తున్నట్టు పార్టీ వర్గాలు బావిస్తున్నాయి. ఇందులో జనసేన కీలక భూమిక పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశాఖ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలంటే చట్ట సవరణ అవసరం ఏర్పడుతుంది. దీనికంటే ముందుగా వైసీపీని బలహీనపరిచే దిశగా జనసేన అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. గ్రేటర్ విశాఖలో టిడిపి గెట్లు ఎత్తివేయడంతో టిడిపిలోకి దూకేందుకు 20 మంది కార్పోరేటర్లు సిద్దంగా ఉన్నట్టు ప్రచారం సాగుతుంది. అయితే వీరిలో కొంతమంది చేరికపై ఆయా వార్డుల్లో వ్యతిరేఖత వస్తున్న నేపద్యంలో టిడిపి ఆచితూచి అడుగులు వేస్తుంది. ఇదిలా ఉండగా వీరిలో సుమారు 8 మంది కార్పోరేటర్లు వయా జనసేన ... అదికార కూటమిలోకి దూకేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నట్టు తెలుస్తుంది. టిడిపి, జనసేనలోకి వస్తున్న కార్పోరేటర్లు ఎవరనేది బయటకు పొక్కడంతో అదికార కూటమిలోకి రాకుండా ఆయా పార్టీలు జాగ్రత్తలు తీసుకోవడంతో వారికి జనసేన ఎంట్రీ కూడా బ్రేకులు పడ్డట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జనసేనలోకి వచ్చేందుకు సిద్దమవుతున్న కార్పోరేటర్ల పూర్తి సమాచారాన్ని అధిష్టానికి కూడా కొందరు చేరవేసినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జనసేన నాయకత్వంలో కూడా జడత్వం కనిపిస్తోందన్న విమర్శ లేకపోలేదు. పార్టీ అధ్యక్షులు విశాఖలో పర్యటించిన్పుడు హాడావుడి చేయడం , ఆయన విశాఖ విడిచిన తర్వాత స్లీప్‌మోడ్‌లోకి వెళ్ళిపోతున్నట్టు పార్టీ బావిస్తోంది. గత జీవియంసి ఎన్నికల్లో ముగ్గురు జనసేన కార్పోరేటర్లు గెలుపొందగా , మరో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. దీంతో జనసేన బలం అయిదుకు చేరింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీతో పీటు ఇతర పార్టీల నేతలు కూడా జనసేనలోకి దూకడంతో కొంతమేరకు సందడి ఏర్పడింది. సుందరపు విజయ్‌కుమార్ మినహా జనసేనలో గెలుపొందిన వారంతా ఎన్నికల ముందు పార్టీలో చేరినవారే. జనసేన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కేడర్ కూటమి సర్దుబాటు కారణంగా కొంత అసంతృప్తితోనే ఉన్నారు. జనసేన ద్వితీయ శ్రేణి నాయకత్వంతో సమన్వయం చాలెంజ్‌గా మారిందంటున్నారు. ఇలాంటి సమయంలో గ్రేటర్ వైసీపీ కార్పోరేటర్లను తీసుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్టు తెలుస్తోంది. జీవియంసి మేయర్ పీఠం మారితే, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు దక్కుతుందన్న ఆశాబావంతో పార్టీ కేడర్ ఉన్నట్టు తెలుస్తుంది. అనేక ఏళ్ళుగా వైసీపీతో అవస్థలు పడిన జనసేన కేడర్ చేరికలపై హైకమాండ్‌పై ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తుంది. వైసీపీ కేడర్‌ను జనసేనలోకి తీసుకుంటే ప్రజల్లో తప్పుడు సాంకేతాలు వెళ్ళే అవకాశాలున్నట్టు పలువురు పార్టీకి సూచిస్తున్నారు. అలాగే టిడిపి పార్టీ వ్యతిరేఖించిన కేడర్‌ను జనసేన అక్కున చేర్చుకుంటే భవిష్యత్‌లో వచ్చే సమస్యలు కూడా పరిశీలన చేయాలని జనసేన సీనియర్ నాయకత్వం అధిష్టానానికి సూచిస్తోంది. దీంతో మనకెందుకీ గొడవ అంటూ అధిష్టానం కూడా పక్కకు తప్పుకోవడంతో వైసీపీ కేడర్ వెనక్కువస్తున్నట్టు తెలుస్తుంది. జీవియంసి స్థాయి సంఘం ఎన్నికల్లో ఎలాగైనా కూటమి విజయం సాదించే దిశగా టిడిపి అడుగులు వేస్తుంది. దీనికి వైసీపీ చేరికలు అవసరమే, అంతర్గత కేడర్ కొంతమందిని వ్యతిరేఖిస్తున్న నేపద్యంలో టిడిపి కూడా ఆచీతూచి అడుగులు వేస్తుంది. అలాగని ఈ ఎన్నికల్లో ఓటమి చెందితే అదికార పార్టీకి అవమానభారంగా మారను ది. దీంతో కూటమిలోక జంప్ చేయాలనుకున్న వైసీపీ నాయకులకు అగ్నిపరీక్షగా మారింది. జనసేన అధిష్టానం తీసుకునే నిర్ణయపరీక్షలో ఎవరు జనసేనలోకి దూకుతారు ... ఎవరిని జనసేన తిరస్కరిస్తుందన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.


# విశాఖలో మళ్లీ వాళ్ళకే పెద్దపీట

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో కీలకమైన మండలాలకు తహసీల్దార్‌లుగా పని చేసి వందలు, వేల కోట్ల కుంభకోణాల ఆరోపణలు, వివాదాలు ఎదుర్కొన్న తహసీల్దార్‌లనే కూటమి ఎమ్మెల్యేలు ఏరి కోరి ఎంచుకున్నారు. నిజాయితీ పరుల కంటే అవినీతిపరులు, పైరవీకాలకే పెద్ద పీట వేశారు. ఎన్నికల సమయంలో పక్క జిల్లాలకు వెళ్లిన తహశీల్దార్లు తిరిగి రావడంతో జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్ వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు. వీటిని చూసిన జనం, కూటమి కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. వేల కోట్ల ప్రభుత్వ భూములు ఉన్న ఆనందపురం తహసీల్దారు పోస్టులో వివాదస్పదుడైన, వందల కోట్ల భూకుంభకోనాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న పి. శ్యాం ప్రసాద్‌ను నియమించారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో పెందుర్తి తహసీల్దారుగా వున్నప్పుడు ఈయన భాగోతాలపై హైకోర్టు కూడా తప్పుపట్టింది. పెందురి ఎంఎల్ఎ అదీప్ రాజుకు ముదపాక ల్యాండ్ పూలింగ్ భూముల్లో వందల కోట్ల భూ వ్యవహారాలు చేసిపెట్టారన్న భారీ ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సమయంలో ఈయన్ను పెందుర్తి నుంచి విజయనగరం జిల్లా భోగాపురం తహసీల్దారుగా బదిలీ చేశారు. అక్కడ కూడా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే ఎస్ జవహర్ రెడ్డికి సహాయ, సహకారాలు అందజేసినట్టు వార్తలు వచ్చాయి. ఆ సమయంలో ఫ్రీహోల్డ్ భూ కుంభకోణంలో ఏపీఐఐసీకి చెందిన భూములు ప్రైవేటు భూములను చూపించి సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అలా శ్యాంప్రసాద్ సుమారు 70 ఎకరాలలో 20 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిరాగానే ఇతనిపై వేటు వేస్తుందని భావిస్తున్న తరుణంలో మళ్లీ ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉండి, భూఆందేదారు వేయగలిగే అవకాశాలున్న ఆనందపురం మండలం పోస్టింగ్ దక్కడం ఆశ్చర్యపరిచే అంశమైంది. మరో వివాదాల తహశీల్దారు కె. వేణుగోపాల్‌కు పెందుర్తి మండలం దక్కింది. ఈయన వైసీపీ పాలనలో అత్యంత కీలకమైన ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల తహశీల్దార్‌గా పని చేసి అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఎలాంటి దర్యాప్తు లేకుండా తాజాగా పెందుర్తి నజరానాగా బహుకరించినట్లైంది. వందల కోట్ల విలువైన భూములను 22ఎ నుంచి తప్పించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే పెందుర్తి తహశీల్దారుగా పనిచేసే ముదపాక భూముల వ్యవహారంలో హైకోర్టు ఆగ్రహానికి గురైన ఆనందకుమార్‌కు పద్మనాభం మండలం కేటాయించారు. ఇక రెవెన్యూలో అతిపెద్దదైన తహశీల్దారుగా పేరున్న ఎల్. రామారావు వైసీపీ పాలనలో అత్యంత కీలకమైన పెందుర్తి, సబ్బవరం, ఆనందపురం మండలాలలో పనిచేశారు. తాజాగా ఆయనకు పారిశ్రామిక ప్రాంతాల పరిధి ఏపీఐఐసీ భూములు, పక్క భూములు ఉన్న పెద గంట్యాడ పోస్టింగ్ దక్కింది. గతంలో మరో వివాదాస్పదుడైన పి. రామారావుకు కీలకమైన భీమిలి పోస్టింగ్ దక్కింది. ఇలా భూ కుంభకోణాల్లో కూరుకుపోయి వైసీపీ ఎంఎల్‌ఎలు, పెద్దలకు గెద్దల్లా తన్నుకుపోయే భూములు చూపించి రికార్డులు మార్పు చేసే వందల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు దోచిపెట్టిన తహశీల్దార్లకు మళ్లీ కీలక స్థానాలు కేటాయించడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి ఎంఎల్ఎలు కావాలని భూ కుంభకోణాల్లో ఉన్న తహశీల్దారులే కావాలని కలెక్టర్‌తో వేయించుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిని పరిశీలిస్తే వైసీపీ బాటలోనే కూటమి శాసనసభ్యులు కూడా పయనించనే అవకాశాలు కనిపిస్తున్నాయి. శాసనసభ్యుల ప్రమేయం లేకుండా ఎన్నికల అనంతరం విదుల్లో చేరాల్సిన తహశీల్దారులను యాధృచ్ఛికంగా పోస్టింగ్లు ఇచ్చారా అనేది అనుమానాస్పదంగా మారింది. ఒకవేళ కలెక్టర్ కూడా కొత్త కావడం ముందు జరిగిన భూ కుంభకోణాలు కలెక్టర్ పర్యవేక్షణలో లేకపోవడంతోనే ఇదంతా జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. ఇదే నిజమైతే వైసీపీ పాలనలో ఎంఎల్‌ఎలు ఈ తహశీల్దారులు దోచిపెట్టిన వేల కోట్ల రూపాయల భూములను వెనక్కు రప్పించాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉంది. ఇవేవి కూడా నిమ్మకు నీరెత్తకుండా మిన్నకుంటే కూటమి ఎంఎల్‌ఎలను సందేహించే పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందా ... వారినే కంటిన్యూ చేస్తుందా అనేది వేచి చూడాలి.

# విశాఖ మ్యూజిక్ అకాడమి నూతన కార్యవర్గం

## అధ్యక్ష, కార్యదర్శులుగా కెవి రామ్మూర్తి,వీరఘంట చంద్రశేఖర్




జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త

విశాఖ మ్యూజిక్ అకాడమి నూతన కార్యవర్గం ఎంపిక ఆదివారం ఓ హోటల్లో జరిగింది. అకాడమి 52వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎంపికను నిర్వహించారు. సంగీత ప్రపంచానికి, విశాఖ మ్యూజిక్ అకాడమికి ఎనలేని సేవలందించిన పదవి విరమణ చేస్తున్న విభాగ అధ్యక్షులు డాక్టర్ ఎస్వీ రంగరాజన్, కార్యదర్శిగా అనన్య సేవలనందించిన ఎంఎస్ శ్రీనివాస్ సేవలను అకాడమి సభ్య బృందం కొనియాడింది. దక్షిణ భారతదేశ కళాకారులు, సంగీత ప్రియులకు ఈ అకాడమి ద్వారా వారు చేసిన సేవల్ని ప్రశంసించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది, సంగీత ప్రియులు కెవిరరామ్మూర్తి, కార్యదర్శిగా ప్రముఖ చార్టెర్డ్ అకౌంటెంట్ వీరఘంట చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా రపముఖ న్యాయవాది బిఎ రాజారావు ప్రముఖ వైద్యులు డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ, కోశాధికారిగా సిహెచ్ దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శులుగా ఎ.భుజంగరావు, ఎం.జ్వాలాప్రసాద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడురామ్మూర్తి మాట్లాడుతూ సంగీత రపపంచంలో ఇప్పటికే ఉన్నత స్థాయినందుకున్న ఈ అకాడమీ కీర్తిప్రతిష్టల్ని ఇనుమడింపచేసే ప్రయత్నాన్ని నూతన కార్యవర్గం చేస్తుందని హామీ ఇచ్చారు.

# బాల్యంలోనే వారి సత్తా చాటిన చిన్నారులు

జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త



వారంతా ఐదు నెలల నుంచి ఏడు నెలల బాలలు. వీరంతా ఆదివారం నగరంలోని వుడా చిల్డ్రన్‌స ఏరినాలో పేజ3 ఎంటర్టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో న్యూ ఇండియా ఒలింపిక్ బేబీ గేమ్స్-2024 ఆటల పోటీల్లో పాల్గొన్నారు. భారత దేశ జెండాను చేతపట్టుకుని చిన్న కుర్చీల్లో బుడిబుడి అడుగులు వేస్తు సైకిల్ నడపడం,పరుగుపందెం తదితర అంశాల్లో పాల్గొని వారి సత్తా చాటారు.బాల్యంలోనే ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో భయం, బెరుకు పోతాయని ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎన్ఐ బిఒజి వ్యవస్థాపకుడు శివ,ప్రీతమ్, సాంస్కృత్ పాఠశాల డైరెక్టర్లు పి.నిరుపమ,ధనలక్ష్మి పేర్కొన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన చిన్నారులకు అతిధుల చేతుల మీదుగా సర్టిఫికేట్‌లు,మెడల్స్ అందచేసి అభినందించారు.

# నాలుగు మండలాలలో సహాయక చర్యలు

చింతూరు జూలై 28 ప్రభాతవార్త

వరదలతో ముంచెత్తిన గ్రామాల్లో సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా వరదముంపుకు గురైన గ్రామాల ప్రజలను పునరావాకేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసిన కలెక్టర్ నాలుగు మండలాల్లో గత 10 రోజులుగా గోదావరి, శబరి వరదల ప్రభావంతో ముంపుకు గురైన,మునిగిన గ్రామాల్లో ప్రభుత్వ పరంగా చేపట్టిన చర్యలను ఆయన క్షుణ్ణంగా వివరించారు.ఈనెల 18 నుంచి ఇప్పటి వరకు వరద ప్రభావంతో 191 గ్రామాలు వరద ముంపునకు గురి అవ్వగా 35746 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని,నాలుగు మండలాలకు నలుగురు ఐఎయస్ అధికారులతో పాటు నోడల్ అధికారులను నియమించి, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, తాను చింతూరు కేంద్రంగా పరిస్థితిని పర్యావేక్షిస్తూ వరద సహాయక చర్యలను ముమ్మరం చేసినట్టు తెలిపారు.వరదలను దృష్టిలో ఉంచుకోని గ్రామ స్థాయిలో వరద సహాయక కమిటిలను ఏర్పాటుచేశామని,మొత్తం 149 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చింతూరు ఐటిడిఎ కేంద్రంగా 24గంటులు పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24గంటలు పరిస్దిని సమీక్షిస్తున్నామని,4800 టార్పానిల్‌లు పంపిణి చేశామని, ట్రస్టుల ద్వారా 4వేల దోమతెరలు పంపిణి చేస్తామని,ఇప్పటికే వెయ్యి దోమతెరలు సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.50వేల మంచినీటి ప్యాకెట్లుల వరద భాధితులకు అందించామని,79 మంది పారిశుద్య సిబ్బందితో పరిశుద్దంగా పనులు చేపడుతున్నట్టు తెలిపారు.కోరిన్ ట్యాబ్‌లెట్ల పంపిణి,రిలీఫ్ షల్లర్లలో 194 అంగన్‌వాడి కేంద్రాలు పనిచేసేలా చర్యలు తీసుకున్నామని, అదనపు డాక్టర్లను నియమించి వైద్యసదుపాయం అందరికి అందుబాటులో ఉండేలా క్యాంపులు ఏర్పాటు చేశామని,356 మంది గర్భిణిలను ఆసుపత్రులకు తరలించామని, 36మంది అత్యవసర చికిత్స అవసరం ఉన్నవారిని ఇసుపత్రికి తరలించటం జరిగినట్టు కలెక్టర్ తెలిపారు.59రోడ్లు నిటమునిగినాయని, 191 గ్రామాలు వరదనీటిలో చిక్కుకోగా 135 గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందని,విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉండి ఏమాత్రం అవకాశం ఉన్నా పడవల్లో వెళ్ళి మరి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారని, 61 ట్రాక్టర్లు,11లాంచిలు,42 పడవలను వరద సహాయక చర్యలు పనిచేస్తున్నాయని, యస్.డి.ఆర్.యఫ్,యన్‌డిఆర్‌యఫ్ టీమ్స్ అందుబాటులో ఉండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని,ఇప్పటి వరకు వరద భాధితులకు 1123.640 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణి చేశామని,26683 లీటర్ల పామాయిల్,బంగాళ దుంపలు,పాలపాకెట్లు, కూరగాయాలు పంపిణిచేసినట్టు తెలిపారు.ప్రస్తుతానికి గోదావరి, శబరి నదుల్లో వరద ఉదృతి క్రమంగా తగ్గుముఖం పడుతుందని,పరిశుద్ద కార్యక్రమాలను యుద్దప్రాతిపదిక చేపడుతామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వరద సహాయం కోసం రూ॥5కోట్లు విడుదల చేసిందని, వరద భాధితులకు కుటుంబానికి రూ॥3వేలు పంపిణి చేయటానికి ప్రభుత్వం అంగీకరించిందని, అది అదనం అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ గురించి,41.15 కాంటూరు పాయింట్ గురించి విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధాం చెపుతూనే, అనేక సలహాలను సైతం సేకరించారు.వరద ముంపుకు, 41.15 సంబంధం లేదనేదానిపై గత 2022 వరదల్లో పోలవరం వద్ద నీటి మట్టం 35 మీటర్లు మాత్రమే వచ్చిందని, సర్వేల కంటె ముందు పోలవరం వద్ద ఎట్లాడు వరద సమయం కాబట్టి గ్రామాలను ఖాళీ చేయించి 41.15 కాంటూరుకు నీటిని నిలిపితె ముంపునకు గురయ్యే గ్రామాలు స్పష్టం తెలుస్తాయని కలెక్టర్‌ను విలేఖరులు ప్రశ్నించగా ప్రభుత్వం దృష్టిలో పెడతామని ఆయన బదులిచ్చారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,స్పెషల్ కలెక్టర్ సరళవందనం పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధి విషయంలో ఒక తండ్రి పాత్ర పోషిస్తా

ఎలమంచిలి, జూలై 28, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క పాత్రికేయుడు అభివృద్ధి విషయంలో ఒక తండ్రిలా ఎంత బాధ్యతగా తీసుకొని నెరవేరుస్తారో ఆ పాత్ర పోషించి ప్రతి ఒక్కరు అభివృద్ధికి కృషి చేస్తానని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గంగాధర అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన ఏపీయూడబ్ల్యుజే ప్రెస్ క్లబ్ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొని ఎలమంచిలి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలందరికీ మేలు కలిగే విధంగా పనిచేస్తానని ఆ పని చేసే విషయంలో పాత్రికేయులు సహయ సహకారాలు అందించాలని తప్పు చేయాలని ఆలోచన లేదు తప్పు చేయనని అటువంటిది ఏమైనా జరిగితే తన దృష్టికి తీసుకురమ్మని అన్నారు. పాత్రికేయులు జీవితాలు మెరుగుపడాలని అందుకోసం ఏ పనిచేయడానికి అయిన సిద్ధంగా ఉన్నానన్నారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పాత్రికేయులు వృత్తి చాలా విలువైనదని అన్నారు. ఎలమంచిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా స్థాయిలో భవిష్యత్తులోశిక్షణ తరగతులు నిర్వహించేందుకు సహకరిస్తామని అన్నారు. అనంతరం పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈమేరకు సుందరపు విజయకుమార్ కుజర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపైన జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యుజే నాయకులు సిహెచ్ ఎల్బి స్వామి, చింతల కిషోర్, మద్దాల రాంబాబు, శర్మ, గుమ్మల్ల, గోవిందు, రమణ, శ్రీమాన్, సుబ్బరాజు, చిట్టిబాబు, సంతోష్ అందజేశారు. ఈసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్‌కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నగిరెడ్డి సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే నిధికి పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. వారిని జిల్లా నాయకత్వం అబినందించారు. ప్రింట్ అండ్ లెలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దును స్వాగతించిన మాజీ ఐఏఎస్ డాక్టర్ పి.వి.రమేష్

జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త



లోపభూఇష్టమైన రైతుల పాలిట యమపాసంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను నూతన రాష్ట్రప్రభు త్వం రద్దుచేయడం పట్ల రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, పూర్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ డా.పివి.రమేష్ హరా ష్నిని వ్యక్తంచేసారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం దసపల్లాహోటల్లో 'ఆందధ్రప్రదేశ్ ఆర్థికాబివృద్ధి-తక్షణ కర్తవ్యాల'పై జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్షణరెడ్డి అధ్యక్షతవహించారు. ప్రధానవక్తగా విచ్చేసిన డా.పివిరమేష్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతుల్లో గందరగోళ పరిస్థితి కల్పించిందన్నారు. కబ్జాలు, ఆక్రమణలకు అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర విభజన సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వనరులను కోల్పోయిందన్నారు. 58 శాతం జనాభాతో 46 శాతం మాత్రమే ఆదాయాన్ని పొందామన్నారు. 42శాతం జనాభా గల తెలంగాణ 54 శాతం ఆదాయాన్ని పొందిందన్నారు. దూరవిద్యా కేంద్రం పూర్వ డైరెక్టర్‌ప్రొఫెసర్ పిహరిప్రకాష్, పూర్వ వైస్‌చాన్స లర్స్ ఆర్.సుదర్శన్‌రావు, ఎస్.రామకృష్ణారావు, ప్రొఫెసర్‌లు అవధాని, మురళీకృష్ణ, ఉమామహేశ్వరరావు, డాక్టర్ గంగారామ్, మారుపల్లి పైడిరాజు, రామారావు, హనోక్, ప్రగడ వాసు తదితరులు ప్రసంగించారు.

# కాలేయ వ్యాధిపై అప్రమత్తత అవసరం

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

కాలేయ వ్యాధి పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యకరమైన జీవన శైలి ద్వారా ఈ వ్యాధిని అదుపులో ఉంచవచ్చని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జూలై 28న ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల వద్ద ఆంధ్ర మెడికల్ కాలేజ్, కేజీహెచ్, గ్యాస్ట్రోఎంటరాలజీ, మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ హెపటైటిస్ డే అవగాహన ర్యాలీ , క్యాంప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా కాళీమాత టెంపుల్ నుంచి పోలీసు అమరవీరుల స్థూపం వరకు హెపటైటిస్ డే అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పలు వైద్య విభాగ అధిపుతులతో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హెపటైటిస్ బి , సి వంటి కాలేయ వ్యాధులపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. క్రమంగా హెపటైటిస్ బి ,సి వ్యాధుల ప్రమాదం పెరుగుతోందని దీనిని నిర్లక్ష్యంచేస్తే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం కొన్ని కొట్ల మంది కాలేయ ఇనెఫక్షన్‌తో చనిపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా పిల్లలో హెపటైటిస్ బి వ్యాక్సిన్ పుట్టిన 24గంటలలోగా తప్పకుండా వేయించాలని అన్నారు. మద్యపానం సేవించేవారు అధికంగా ఈ కాలేయ వ్యాధికి గురి అవతున్నారని తెలిపారు. హెపటైటిస్ బి , సి వంటి కాలేయ వ్యాధులు సంక్రమిత రక్తంతో సంబంధం ఉన్న రక్త ఉత్పత్తులను వినియోగించడం సంక్రమిత సిరంజ్‌లు లేదా సూదులు రక్షణలేని లైంగిక సంబంధాలు కలిగి ఉండడం, ఇంజెక్షన్ డ్రగ్ వినియోగదారులు టాటూలేదా పియర్సింగ్ సమయంలో సరైన శానిటేషన్ పాటించకపోవడం వంతి కారణములు వలన ఈ వ్యాధి నుంచి రక్షణ పొందడానికి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ప్రధానమని పేర్కొన్నారు. ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ మెపటైటీస్ బి, సి అనే కాలేయ వ్యాధులు మద్యపానం తీసుకునే వారితో పాటు రక్షణ లేని సిరంజీలు డ్రగ్స్ వినియోగించే వారిలో ప్రభలుతుందని అన్నారు. గ్యాస్ట్రోఎంటరాలజీ సీనియర్ వైద్యులు పెద వీర్రాజు, కేజీహెచ్ గ్యాస్ట్రోఎంటారాజీ విబాగమతి ఎల్‌ఆర్‌ఎస్ గిరినాథ్ పలువురు వైద్యులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ధీటుగా మౌలిక సౌకర్యాలు

## ఎండాడలో రైతుబజార్

## ఎం.కె.గోల్డ్ కోస్ట్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమంలో గంటా హామీ

ఎండాడ, జూలై, 28, ప్రభాతవార్త

అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి జీవన ప్రమాణ స్థాయి పెంచుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మాజీ జడ్జి ధర్మారావు ఆధ్వర్యంలో ఎండాడ ఎం.కె.గోల్డ్ కోస్ట్ లో ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఎండాడ ప్రాంతంలో ప్రజల కోసం అధునాతన రైతు బజార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రికార్డు స్థాయిలో 92 వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడంతో ఎండాడ అపార్ట్మెంట్ వాసుల కీలక పాత్ర వహించారని కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనతో ప్రజలు విసిగిపోయారని, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కూటమికి 164 స్థానాలు ఇచ్చారన్నారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని, ఆ దిశగా విధివిధానాలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాజధాని అమరావతికి సమాంతరంగా విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేత, కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు 50 వేల కోట్ల కేటాయింపులు తీసుకురావడం కూటమి ప్రభుత్వం 50 రోజుల్లో సాధించిన ప్రగతిగా గంటా అభివర్ణించారు. ప్రజా సమస్యలపై చర్చకు అసెంబ్లీకి రాకుండా ఢిల్లీలో ఆందోళనలు చేయడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన గంటాను అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# ఘనంగా పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి శాకాంబరీ మహొత్సవాలు

## అమ్మవారిని దర్శించుకున్నపాడేరు,అరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే:



పాడేరు, జూలై, 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యాదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరుశ్రీమోద కొండమ్మ అమ్మవారి శాకాంబరీ మహొత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు ఆద్వర్యంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు పర్యవేక్షణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి శాకాంబరీ మహొత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి వివిధ రకాల కూరగాయలు,పండ్లుతో ఆకర్షణీయంగా అలంకరించారు.అలాగే ఆలయం లోపల,బయట కూరగాయలతో ఆలయాన్ని అలంకరించారు.శాకాంబరీ మహొత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే ఆలయం వద్ద బారులు తీరారు.శాకాంబరీ అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించు కోవడానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు,అరకు ఎమ్మెల్యే రిగం మత్యలింగం,తాజా మాజీ ఎమ్మెల్యే,వైసిపీ అల్లురి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డా.తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు వచ్చి అమ్మవారిని దర్శించుకొని వారి పేరిట పృత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అలాగే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన అరకు ఎమ్మెల్యే రెగం మత్యలి%శీ%గం కు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు,అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం,తాజా మాజీ ఎమ్మెల్యే,వైసిపీ అల్లురి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డా.తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడుఅమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తమర్భ ప్రసాద నాయుడు,కొట్టగుల్లి రామారావు,సల్లా రామకృష్ణ,బొనంగి రమణ ముకుందరావు,రత్నం,శివరాత్రి శ్రీనివాస్ కుమార్,కూడా సురేష్ కుమార్,ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి,సిద్దీనాతి కొండలరావు,దాన్నేనిపలాసి రాంబాబు,రొబ్బి శంకరరావు,మధు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శాకాంబరీ మహొత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఆలయకమిటీ ఆద్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయగా ఈ అన్న సమరాదనకు వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# సీపీ శంఖబ్రత నైట్ వాచ్

## బీచ్ రోడ్ వాస్తవ పరిస్థితిలను స్వయంగా పోలీసింగ్ చేసిన వైనం

## అసాంఘిక కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు



విశాఖ క్రైమ్, జూలై, 28, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనర్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు.. టోల్ ఫ్రీ నెంబర్ 7995095799 అనే ఆయుధాన్ని ప్రజలకు అందజేసి నగరంలో జరుగుతున్న నేరాలు,సమస్యలు,అవినీతి పోలీసుల బాగోతాన్ని ఫిర్యాదుల రూపంలో తెలుసుకొంటూ చర్యలు చేపడుతున్నారు.. ప్రజలనే తన కళ్ళు, చెవులుగా చేసుకొని ప్రక్షాళన చేస్తున్న సీపీ శంఖబ్రత కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.శనివారం రాత్రి అకస్మాత్తుగా కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకూ విస్తృతంగా పర్యటించి బీచ్ రోడ్ వాస్తవ పరిస్థితిలను స్వయంగా గమనించారు. టోల్ ఫ్రీ నెంబర్ కు బీచ్ రోడ్డులోని పలు ప్రాంతాలలో జరుగుతున్న చర్యలపై ఫిర్యాదులు రావడంతో ఆయనే స్వయంగా రంగంలోకి దిగారు.. పోలీసులు గస్తీ నిర్వహిస్తున్న తీరును గమనించారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, రేసింగ్, రాష్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ ఇతర అల్లరి మూకల చర్యల వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు.నగర పర్యాటకానికి కేంద్రంగా ఉన్న బీచ్ రోడ్డులో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని ఈ సందర్భముగా సిపి డా.శంఖబ్రత బాగ్చి తెలియజేశారు. ప్రజలు టోల్ ఫ్రీ 7995095799 నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు పట్టించుకోకపోయినా, లంచం అడిగినా లేదా తీసుకున్నా స్వయంగా తనకు తెలియజేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షానికి సుజన పేట వద్ద కూలిన ఆర్.అండ్.బీ. రోడ్డు కల్వర్టు



ముంచంగిపుట్టు, జూలై, 28, ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావంతో రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజన పేట గ్రామం వెళ్ళే మార్గంలో ముత్యాలమ్మ తల్లి గుడి సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు కల్వర్టు ఆదివారం కూలిపోయింది. కల్వర్టు కూలిపోయిన సమాచారం తెలుసుకున్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సుజన కోట పంచాయతీ సర్పంచ్ వెంగడ. రమేష్ హుటా హుటిన సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి వెను వెంటనే ఫోన్ ద్వారా ఆర్ అండ్ బి అధికారులకు సమాచారం అందించారు. ఈ రహదారి మార్గంలో ప్రయాణిస్తున్న ఆటోలు , ద్విచక్ర వాహన దారులు మరియు నడిచి ప్రయాణిస్తున్న ప్రయాణికులు కాస్త జాగ్రత్తగా వెళ్ళవలసిందిగా లిసర్పంచ్‌లిప్రజలకు సూచించారు. ఉన్నతాధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన కల్వర్టును వెంటనే నిర్మించి రాకపోకలకు ఇబ్బందులేకుండా చూడాలని అధికారులను సర్పంచ్ కోరారు

# భారీ వర్షాలకు ముంచంగిపుట్టు మండలంలో పలు గిరిజన గ్రామాల్లో పశువులు మృతి

## బాధితులను పరామర్శించిన వైయస్సార్సీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావుu-

## బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలియు-

ముంచంగిపుట్టు, జూలై, 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పలు పంచాయితీ గ్రామాలలో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చలి తీవ్రత అధికం కావడంతో ఉండడంలో మూగజీవులు మృత్యువాత పడడంతో విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు ఆదివారం జర్జుల, కుమ్మడ, లక్ష్మీపురం, ముద్దలబంధ, రంగినిగుడా, గుర్రాలబయలు, బుంగపుట్టు, గ్రామాలలో పర్యటించి మృతి చెందిన పశువులను పరిశీలించి బాధితులను పరామర్శించారు.జర్జుల గ్రామానికి చెందిన ఎం. కొండబాబు కు చెందిన ఒక ఆవు కె లొకినాథ్ కు చెందిన రెండు దుక్కిఎద్దులు లక్ష్మిపురం జబడ గ్రామానికి చెందిన కె. ధనుర్జయి కు చెందిన ఒక దుక్కిటేద్దు బుంగపుట్టు బిరంగినిగూడ గ్రామంలో బికె కొముల్లైచోన్ కు చెందిన ఒక ఆవు మృతి చెందాయని పద్మారావు తెలిపారు. యజమానులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# దిగ్విజయంగా జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ

## కుటుంబాలకు అండగా జనసేన పార్టీ నిలుస్తుంది

## జనసేన మండల అధ్యక్షుడు కోయ్యం బాలరాజు, పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్

గూడెం కొత్తవీధి, జూలై, 28, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు ప్రక్రియ దిగ్విజయంగా పూర్తి చేసుకుందని జనసేన మండలాధ్యక్షుడు కొయ్యం బాలరాజు, పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్ అన్నారు. ఆదివారం మండలంలో జనసేన శ్రేణులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం చేసుకున్న ప్రతి కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని దురదృష్టవసత్తు ప్రమాదం సంభవిస్తే 5 లక్షల రూపాయలతో కుటుంబానికి అందించి ఆదుకుంటుందని తెలిపారు.రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని ప్రజల ప్రయోజనమే లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేందుకు యాక్టివ్ మెంబర్షిప్ ని కూడ జనసేన పార్టీ అందిస్తుందని మండలంలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒకరికి ఫలితం లభిస్తుందని ఎవరు అధైర్య పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీది మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, నాయకులు పరమేశ్వరరావు, కోటేశ్వరరావు, రఘువంశి వెంకటేష్, బాబి, కళ్యాణ్ మత్య రాజు, సత్య సురేష్, జన సైనికులు పాల్గొన్నారు.

# లోకేష్‌తో సమావేశానికి కేబుల్ ఎక్స్ పో ఆపరేటర్లు తరలి రావాలి

అనకాపల్లి, జూలై, 28, ప్రభాతవార్త

ఈనెల 29, 30, 31 తేదీలలో విజయవాడ లో మూడు రోజులు పాటు భారీ ఎత్తున నిర్వహిస్తున్న కేబుల్ ఎక్స్పో కార్యక్రమంలో కేబుల్ టీవీ ఆపరేటర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకుడు కెవిఎస్ ప్రకాష్ ఆపరేట్లను కోరారు. ఆదివారం సంఘ నాయకులతో కలిసి ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని భారీ ఎత్తున నిర్వహిస్తున్న కనెక్ట్ ఏపీ 2024 కేబుల్ ఎక్స్ పో, టెక్నికల్ సెమినార్ కు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముఖ్యఅతిథిగాను, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వ్యవస్థకు చెందిన నిష్ణాతులు అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ ఎక్స్ పో లో అనేక విలువైన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా జాతీయస్థాయిలో పేరొందిన దేశ, విదేశీ బ్రాండెడ్ కంపెనీలు వందలాది స్టాల్స్ ఏర్పాటు చేసి, తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సాంకేతిక సెమినార్ లో దినదినాభివృద్ధి చెందుతున్న డిజిటల్ యుగంలో సాంకేతిక అంశాలను అవగతం చేసుకుని, రానున్న రోజుల్లో ఆపరేటర్లు తమ మనుగడను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అన్నది పెద్దలు దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఇటువంటి సాంకేతిక ఎక్స్పో మరియు సెమినార్ల ను పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, విజయవాడలో జరిగే ఎక్స్ ఫో ను ప్రభుత్వ%శీ% సహాయంతో, ఆపరేటర్ల సంక్షేమ కోసం నిరంతరం పరితపించే పెద్దలు విజయవంతం చేయడానికి కొన్ని నెలలుగా తీవ్రంగా కృషి చేయడం గొప్ప శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో దాడి ఈశ్వరరావు, పొలమరశెట్టి ఈశ్వరరావు, నడిపల్లి నాగేశ్వరరావు, భేతి వెంకటరమణ, గెద్దం భాస్కరరావు, తానాం అప్పారావు, దొడ్డి రాజు పాల్గొన్నారు.

# తోటపల్లికి సిడబ్ల్యుసి బృందం



గరుగుబిల్లి, జూలై 28 ప్రభాతవార్త :

తటపల్లి బారి సాగునీటి ప్రాజెక్టుకు ఆదివారం కేంద్ర జల వనరుల సంఘ ప్రతినిదులు సందర్శిం చారు. ఎఐబిపి నిధులు సుమారు 99 కోట్లతో చేపట్టిన పనులు కుడి ప్రదాన కాలువ స్పిల్వే రెగ్యులేటర్లు కేంద్ర జల వనరుల సంఘం డిడి రూపేస్ నిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సిఎంకెఎస్వై పథకంలో భాగంగా నిధులు సమకూరుస్తుందని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు ఉల్లిభద్ర సమీపంలో ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి కేంద్రానికి నివేదికల అందిస్తామన్నారు. కాలువల నుంచి ఎంత మేరకు విస్తీర్ణాన్ని సాగునీరు అందుతుంది పిల్ల కాలువల పరిస్థితిపై సమాచారం సేకరించారు. ప్రస్తుతం ఏ మేరకు పనులు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వహణఖు గత ఐదేళ్ళు వైసిపి ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని సకాలంలో బిల్లులు చెలించని కారణంగా పలు పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఈఈ రెడ్డి రామచంద్రరావు, డిఈ తమ్ముడు రఘునాతనాయుడు, జెఈలు బి.కిశర్, నవీన్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సరుకులు పంపిణీ

బలిజిపేట, జూలై 28 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఆదివారం ఇండియన్ ఆడ్వయిజింగ్ సర్వీస్ ద్వారా నిరుపేద కుటుంబా లకు ఆహార పదార్థాల సరుకులు వితరణ కార్యక్ర మాన్ని ట్రస్టు మార్కెటింగ్ మేనేజర్ కోట్ల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సుమారు వందమంది కుటుంబ సభ్యులకు ఉచితంగా ఐదు కేజీల బియ్యం, బంగాళాదుంపలు, గుడ్లు, దుప్పట్లు తదితర వాటిని పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిధులుగా ఎస్.ఐ వి.పాపారావు, సత్యసాయి సమితి కన్వీనర్ వెలిది సుబ్బారావు చేతుల మీదుగా పంపిణీ జరిగింది. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మినిస్టర్ పి.నారాయణస్వామి, మార్కెటింగ్ మేనేజర్ కెల్ల శ్రీనివాసరావు, మార్కెటింగ్ మేనేజర్ పి.వెంకి, కెల్ల చిన్నారావు, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడిఎఫ్ సర్వేని పరిశీలించిన ఎంపిడిఓ



లక్కవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామాలల జరుగుతున్న ఓడిఎఫ్ ప్లస్ సర్వేని ఎంపిడిఒ రూపేష్ పరిశీలిం చారు. జమ్మాదేవిపేట ఎల్.కోట తలారి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు చేస్తున్న సర్వేని పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఓడిఎఫ్ అంటే గ్రామాలలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకు నేలా ప్రజల్ని ప్రోత్సహించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పతకం అని ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ సర్వే చేయడానికి కారణం ఓడిఎఫ్లో నిర్మించు కున్న మరుగుదొడ్లకు డ్రైనేజి సెప్టిక్ టాంకు ఉన్నాయో లేవా మరుగుదొడ్లను వాడుతన్నారా లేదా తెలుసుకుని తగు పరిష్కారం కనుగొనేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేయిస్తుందన్నారు. బహిరంగ మల విసర్జన చేయడం ద్వారా వ్యాధుల్ని కలిగించే బ్యాక్టీరియా గాలిలో కలిసి వివిధ రకాల డయేరియా కలరా వంటి రోగాల బారిన పడతామని కాబట్టి బహిరంగ మలవిసర్జన చేయవద్దని వ్యక్తిగత మరుగుదొడ్లను వాడాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాదానం మహాదానం



గరివిడి, జూలై 28 ప్రభాతవార్త :

ఒక రైతు కుంటుంబం నుంచి వచ్చిన సాయి విద్యనభ్యసించి పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంతో కష్టపడాల్సిన వస్తుందో న్న చదువులకే తెలుసుకుని ఆన తన సొంత గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు గ్రూప్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్కి ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారు. స్టడీ మెటీరియల్ను కూడా తన మేనమామ అయిన ఎలక వెంకట నాయుడు సౌజన్యంతో వారికి ఉచితంగా ఇస్తుంటారు. ఆదివారం నాడు విద్యార్థుల మేధాశక్తికి పరీక్షించేందుకు కోడూరు ఎంపియుపి పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో ఒక కాంపిటీటివ్ క్విజ్ పోటీని నిర్వహించి పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్న వారికి నగదు గ్రామ పెద్దలు సమక్షంలో అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మీ గ్రామానికి సంబందించి ఎటువంటి కాంపిటీటీవ్ పరీక్షకైనా ఏ మెటిరియల్ కావాలన్నా వేరొక స్థలంకు వెళ్ళి పరీక్ష రాయాలన్నా చర్చీలకి సంబందించి ఎళ్లవేళలా నేను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడి మధుసూధనరావు, పంచాయతీ కార్యదర్శి జి.అచ్యుతరావు, సర్పంచ్ అడపా సూర్యనారాయణ త్రినాద్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం



చీపురుపల్లి, జూలై 28 ప్రభాతవార్త :

పుస్తక పఠనంతోనే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఆసియా రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి ఆశయ యూత్ అసోసియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో జిడిసి బాలుర వసతి భవనం, పట్టణంలో సంచార గ్రంథాలయం పర్యటన జరిగింది. యువతకు పుస్తకం పఠనంపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు నెల రోజులు పద్దతిలో పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధక్షుడు రెడ్డి రమణ మాట్డాడుతూ నేటి విద్యార్థులలో పుస్తక పఠనంపై ఉద్యమ స్థాయిలో వారికి అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని దానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ప్రస్తుత కాలంలో పోస్టు ప్రభావం నేటి విద్యార్థులలో యువతపై చాల ఎక్కువ ప్రభావం కనిపిస్తుందని పుస్తకాలు మెదడుకు వ్యాయామం వంటిదని, జ్ఞాపకశక్తిని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత గ్రంథాలయం పాఠకులు పాల్గొన్నారు.

# కళలను ప్రోత్సహించాలి



గరుగుబిల్లి, జూలై 28 ప్రభాతవార్త :

మండల పరిధిలో తోటపల్లి నూతన జట్టు ట్రస్టు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా కళా కారుల సంక్షేమ సంఘం ఆదివారం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర కళాకారుల సంఘ అధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కళలకు పుట్టినిల్లు భారతదేశం అని వివిద సంస్కృతుల సమ్మేళనంలో ఉన్నటువంటి ప్రజలు అనేక మైనటువంటి కళారూపాలను కలిగి ఉన్నారని అయితే రాచరిక వ్యవస్థ నుంచి కళాకారులకు ప్రభుత్వ నుంచి మంచి ఆదరణ లభించేదని, ఇప్పుడు గత ప్రభుత్వం కళాకారులను వారి కళలను నిర్వీర్యం చేసిందని ఆంధ్రప్రదేశ్ కళాకారుల సంఘం సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రౌతు వాసుదేవారావు అన్నారు. అలాగే వందేళ్ళ చరిత్ర కలిగినటువంటి చింతామణి నాటకాన్ని ఆపివేయడం అమానుషమని చింతామణి నాటకం నమ్ముకుని అనేక వేలమంది జీవనం సాగించి ఉన్నారని ప్రభుత్వం చింతామణి నాటకాన్ని నిలిపివేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా మిమిక్రి శివ, రాష్ట్ర కార్యదర్శి విశాఖపట్నం జిల్లాకు చెందిన మువ్వల వెంకటరమణ, కోశాధికారి కర్నూలు మహాలింగప్ప, అనంతరం కుళ్లయ్యప్ప, ప్రకాశం వరప్రసాద్, కాకినాడ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



లక్కవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త :

మండలంలోని రంగారాయపురం గ్రామ కేంద్రంగా పనిచేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ నెల సేవలో భాగంగా జులై మాసానికి గాను 16 మంది పేదకుటుంబాలకు నిత్యావసర సరుకులు అలాగే కొందరు రోగులకు నెలవారి ఆర్థిక సహాయం ట్రస్టు ముఖ్య సభ్యడు ద్వారా అందజేశామని ట్రస్టు అధ్యక్షుడు ఈశ్వరర రాఘవ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకి కోసూరి తాతారావు 6800, పెద్దాన మూడు వేలు, రంగారాయపురం సర్పంచ్ రామలక్ష్మి వెయ్యి రూపాయలు కోట పోలీస్స్టేషన్ కానిస్టేబుల్ యర్రా భవాని వెయ్యి రూపాయలు అంఇంచారని ఇఆరికి ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నామినేటెడ్ పదవికి వబ్బిన అర్హుడేనా?



శృంగవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త :

త్వరలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఎస్.కోట నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణకు నామినేటెడ్ పవికు అర్హుడా కాదా అని విషయం పరిశీలిస్తే వబ్బినకు నామినేటెడ్ పదవికు వందకు వంద శాతం అర్హుడనే గుసగుసలు నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు నుంచి ప్రస్తుతం వినవ స్తున్నాయి. ఎందుకంటే వబ్బినకు ఆయన చదువుకునే రోజుల నుంచి చిరంజీవి అంటే ఇష్టం ఆ తరువాతం చిరంజీవి 2008లో పెట్టిన ప్రజారాజ్యం పార్టీలో వబ్బిన కార్యకర్తగా చేరారు. ఇక 2014లో పవన్కల్యాణ్ జనసేన పార్టీని స్థాపిం చారు. జనసేన పార్టీలో ముందుగా వబ్బిన క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారు. ఆ తరువాత ఎస్.కోట నియోజకవర్గంలో జనసేన పార్టీలో అందరినీ కలుపుకుంటూ వబ్బిన పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఇక పార్టీ బలోపేతానికి కృషి చేసిన వబ్బినను జనసేన పార్టీ అదినేత పవన్ కల్యాణ్ గుర్తించిన ఆయనకు నియోజకవర్గ పార్టీ కన్వీనర్గా నియమించారు. అప్పటి నుంచి వబ్బిన నియోజకవర్గంలో పార్టీకు సంబందించి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటి నుంచి వబ్బిన నియోజకవర్గంలో పార్టీకు సంబందించి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వబ్బినకు పార్టీ అదినేత పవన్ కల్యాన్తో పాటు రాష్ట్ర జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి నాగబాబు అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్తో కూడా సన్నిహిత సంబందాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా వబ్బినకు నామినేటెడ్ పదవి వచ్చే అవకాశం ఉందని నియోజకవర్గ జనసేన పార్టీలో ప్రస్తుతం చర్చ జరుగుతోంది. మరి జనసేనపార్టీ అదిష్టానం వబ్బినకు ఏ మేరకు అవకాశం ఇస్తుందో వేచి చూడాల్సిందే.

# గంజాయి అక్రమ రవాణాకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు



## - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం, జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా నియంత్ర ణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గంజాయి నేరాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో జిల్లాకు వచ్చే అన్ని రహదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ దిశగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహన తనిఖీలు నిత్యం ఒకే ప్రాంతంలో కాకుండా ప్రతీ రోజూ వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించాలని ఆయన పోలీసు అధికారు లను ఆదేశించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కూడా నిశితంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వాహన దారులకు చలానాలు విధించాలని ఆదేశించారు. గంజాయి సేవించే వారు, వారికి అది ఎలా ఎక్కడి నుంచి వస్తోంది అనే సమాచా రాన్ని సేకరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ వివరించారు. గంజాయి సేవించి అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని ఆయన సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సెంచూరియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విజయనగరం, జూలై 28 ప్రభాతవార్త :



రక్తదానం చేస్తే ప్రాణ దనం చేసినట్టేనని సెంచూరి యన్ విశ్వవిద్యాలయం ఛాన్స లర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. నగరంలోని రోటరీ క్లబ్లో మెగా రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తం దొరకక ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎంతో మందిఉన్నారని అన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణాలు నిలబెట్టిన వారమవుతామని అన్నారు. అతిధిగా పాల్గొన్న వైస్చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్కుమార్ మహంతి మాట్టాడుతూ యువత రక్తదానం చేయడం వల్ల వారిలో కొత్త రక్తం తయారవుతుందని అన్నారు. రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రక్తం అనేది మనం పరిశ్రమలోతయారు చేయలేమని అది కేవలం ఇతరుల దానం చేయడం వల్లనే ఈ కొరతను తీర్చగలమని న్నారు. రక్తదానం చేసిన 60 మంది విద్యార్దులు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ చైతన్య, రోటరీక్లబ్ అధ్యక్షులు జి.వినోద్కుమార్, కార్యదర్శి డి.నాగ ప్రకాష్, కోశాదికారి ప్రవీణ్కుమార్ అంచాలియా, డి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు దాటవేత



మక్కువ, జూలై 28 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అదికారాల్లోకి వచ్చిన తరుణంలో ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంఇంచి క్యాలెంటర్ విడుల చేయాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. పీడిక రాజననదొర విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబనాయుడు భయాన్ని ప్రదర్శించడం దీనికి సంకేతమని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా ఎగవేసి దోరణిలో టీడీపీ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ఏకలవ్య నియామకాలపై మంత్రి విచారణ చేయాలన్నారు. గిరిజన సంఘం నాయకులు ప్రశ్నించిన దానిని తప్పుదోవ పట్టిం చేలా టీడీపీకి చెందిన గిరిజన నాయకులు తప్పించుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఎదుటి వారిపై నిందలు వేయడం కంటే అధికారంలో ఉన్న గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నిరుద్యోగ గిరిజనులకు న్యాయం చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోకజవర్గ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థం గాయత్రి పురశ్చరణ యాగం

బలిజిపేట, జూలై 28 ప్రభాతవార్త :





మండలంలోని పెదపెంకి గ్రామంలో తెలగా వీధిలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహాయజ్వ బిరుదాంకి తులు అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం శ్రీ గాయత్రి పురశ్చరణ యాగం కార్యక్రమంలో భాగంగా శ్రీ విద్య ఉపాసకులు పొందూరు గౌరీ ప్రశాంత్శర్మ పలు రకాల కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వర శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీ గాయత్రి పునర్చన యాగం కార్యక్రమంలో భాగంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పరిషత్తు పంచగవ్వ ప్రాసన, మండప ఆరాధనలు తదితర కార్యక్రమాలతో ప్రారంభిచడం జరిగిందని తెలిపారు. అలాగే సాయంత్రం గాయత్రి హోమం కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీ మహా విద్యాపారాయణ, చండీ పారాయణ, సాయంత్రం రుద్రాబిషేకం, గాయత్రి హోమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంపోలు రామప్రసాద్శర్మ, సాగర్ శర్మ, హరీష్శర్మ, సతీష్శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరి ఉబాల పనులు



ఆముదాలవలస, జూలై 28 ప్రభాతవార్త :

మండలంలోని నెల్లిపర్తి, వెదుర్లవలస, తురక పేట, బొబ్బిలిపేట, అక్కులపేట, శ్రీనివాసా చార్యులపేట తదితర గ్రామాల్లో వరి ఉబాల నాట్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతు లందరూ వ్యవసాయపనుల్లో నిమగ్నం కావడంతో పొలాలన్నీ కళకళలాడుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దమ్ము పట్టడం, వరినాట్లు తీయడం, వరి ఉబాలు నాటడం వంటి పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. దీంతో వ్యవసాయ కూలీలకు డిమాండ్ పెరిగింది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# ఆ ఇష్యూలో..!
# బొత్స వన్నీ బొంకులే..!



విజయనగరం, జులై 28 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలోని నెల్లిమర్ల మండలం దన్నానపేటలో జరిగిన సంఘటనకు సంబంధించి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం అశోక్ బంగ్లాలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బొత్సపై ఘాటైన విమర్శలు చేస్తూ సూటి ప్రశ్నలు సంధించారు. దన్నానపేట సంఘటనపై బొత్స చెప్పినవన్నీ బొంకులేనని మంత్రి కొండపల్లి ఎద్దేవా చేశారు. జరిగింది ఒకటైతే మరొకటిగా చిత్రీకరిస్తూ బొత్స చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కొండపల్లి వ్యాఖ్యానించారు. ఆర్మీ అంటే అందరికీ గౌరవమేనని స్పష్టం చేశారు. అలాంటి ఆర్మీకి సంబంధించిన వ్యక్తికి అన్యాయం చెయ్యాలని ఎవరూ అనుకోరని విస్పష్టంగా పేర్కొన్నారు. కానీ దన్నానపేటలో సదరు ఆర్మీ వ్యక్తి స్వంత భూముల్లోకి వెళ్ళి ఎవరూ ఎలాంటి కట్టడాలు కూల్చలేదని అంతకంటే స్పష్టంగా చెప్పారు. సదరు ఆర్మీ వ్యక్తి దన్నానపేట గ్రామంలో మూడు కూడళ్ళను కలుపుతూ వెళ్ళే మార్గాన్ని మూసివేస్తూ గోడ కట్టారని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. దీనిపై 2022లోనే ఆ గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు కూడా ఇచ్చారని గుర్తు చేస్తూ దీనికి సంబంధించి ఏడు నెలల క్రితమే అధికారులు సదరు వ్యక్తికి నోటీసు కూడా ఇచ్చారని వివరించారు. అయితే, అప్పట్లో ఎవరూ స్పందించకపోవడంతో ఇప్పుడు మళ్ళీ గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారని, కాబట్టే అధికారులు వెళ్ళి ప్రహరీ గోడను కూల్చారని చెప్పారు. జరిగింది ఇదయితే, బొత్స దీనిని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులుముతూ కక్ష సాధింపు చర్యగా అభివర్ణిస్తూ బొంకులు చెప్పడం కరెక్ట్ కాదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. ఈ సంఘటనకు ఇంతటి ప్రాధాన్యత ఇస్తున్న మాజీ మంత్రి బొత్స అమరావతిలో ప్రజావేదికను కూల్చేస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రజల కోసం నిర్మించిన అంతటి భవనాన్ని నేలమట్టం చేసిన రోజున ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. ఆ ప్రజా వేదికను కూల్చేయడం వల్ల ఇప్పుడు పెద్ద పెద్ద సమావేశాలు పెట్టుకోవాలంటే వేలు, లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేటు వేదికలను తీసుకోవాల్సి వస్తోందని, ఇది ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం కాదా అని, దీన్నేమంటారని మంత్రి కొండపల్లి సూటిగా బొత్సను ప్రశ్నించారు. దన్నానపేట సంఘటనపై నానా యాగీ, రాద్ధాంతం చేస్తున్న బొత్స అదే గ్రామంలో జగనన్న కాలనీ కోసం 150 మంది పోలీసు ఫోర్స్తో అక్కడి ఎస్సీలను ఎందుకు ఖాళీ చేయించారని, అంత అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు, పార్టీ నాయకుడు ఐవీపీ రాజు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన చిన్న శ్రీను..!



నెల్లిమర్ల, జులై 28 ప్రభాతవార్త :

మండలంలోని దన్నానపేటలో ఆర్మీ జవాను కుటుంబా నికి జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ ఉత్త రాంధ్రా రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అండగా నిలిచారు. ఈమేరకు ఆయన ఆదివారం దన్నాన పేట వెళ్ళి కూల్చివేతకు గురైన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వత్తిళ్ళ మేరకే అధికారులు ఆర్మీ జవాను కట్టడాన్ని కూల్చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలా జరగలేదని చెబుతూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. పలువురు వైసీపీ నాయకులు కూడా ఆయన వెంట ఉన్నారు.

# వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేసిన పోలీసులు

లక్కవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త :

మండలంలోని ప్రదాన కూడళ్ల వద్ద పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణే ప్రదాన ధ్యేయంగా హోమ్ మినిస్టర్ అనిత పోలీసులు పని చేసేలా ఆదేశించడంతో పోలీసులు గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి అ్కమ తరలింపునకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రి పగలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జామి మండలం ఎస్.ఐ ఆధ్వర్యంలో సిబ్బంది ఎల.కోట సోంపురం జంక్షన్ వద్ద ముమ్మర తనిఖీలతో గంజాయి రవాణా చేసి వారి గుండెట్ల పోలీసులు గుబులు పుట్టిస్తున్నారని చెప్పారు. ఈ మత్తుకు దూరం చేయాలని ప్రభుత్వం చేసి ప్రయత్నంలో సంపూర్ణ విజయం సాధించాలంటే దానికి ప్రజల సహకారం గంజాయి స్మగ్లర్లలో మార్పు రావడం తప్పనిసరి.

# జోగింపేట కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్!

పార్వతీపురం, జులై 28 ప్రభాతవార్త :



జోగింపేట ప్రతిభా కళాశాలను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర శ్యామ్ ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో వంట గది, సరుకుల నిల్వ గది, డార్మిటరీలు, పరిస రాలు, డైనింగ్ హాల్ను ఆయన పరిశీలించారు. సరుకుల రిజిస్టరు, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బందితో ముఖాముఖీగా మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలుకలు, ఏ ఇతర క్రిమి కీటకాలకు అందుబాటులో లేకుండా సరుకులను జాగ్రత్తగా నిల్వ చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందిని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో రాజీ పడేదే లేదని స్పష్టం చేస్తూ మెనూ ఖచ్చితంగా అమలు చేయాల్సిందేనని ఆదేశించారు.

# దొంగలు బాబోయ్ దొంగలు..

## - పోలీసులకు సవాల్గా మారుతున్న దొంగతనాలు

గజపతినగరం, జూలై 28 ప్రభాతవార్త :

గజపతినగరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలలుగా దొంగల బెడద ఎక్కువవుతోంది. దీంతో గజపతినగరం పోలీసులకు ఈ సంఘటనలు సవాల్గా మారుతున్నాయి. బుధవారం రాత్రి రెండు వరుస చోరీలు పోలీసులు దృష్టికి రాగా, అదే సమయంలో మరికొన్ని చోట్ల దొంగలు చోరీలకు పాల్పడినట్లు స్థానికులు చెబుతునానరు. అయితే ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లనట్లు తెలుస్తోంది. తాజాగా జరిగిన ఈ చోరీ సంఘటనలను అలా ఉంచితే...జూన్8వ తేదీన ఇదే పురిటిపెంట న్యూ కాలనీలో బుడ్డేపు తిరుపతి ఇంటిలో మూడు లక్షల 70 వేల రూపాయిలు విలువ గల బంగారం, నగదును దొంగలు దోచుకుపోయారు. ఆ తర్వాత పోలీసులు ఈ కేసును ఛేదించడం, దొంగను పట్టుకోవడం చోరీ సొత్తును స్వాదీనం చేసుకోవడం కూడా జరిగింది. అలాగే రామన్నపేట గ్రామంలో ట్రాక్టర్తో పాటు దమ్ము సెట్లు చోరీకి గురయ్యాయి. ఈ కేసుకు సంబంధించి పోలీసులు నలుగుర్ని పట్టుకుని వారి వద్ద నుంచి చోరీకి గురయిన దమ్ము సెట్లను, ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నార,ఉ. అయితే దొంగతనాలు జరగడం, ఆ తర్వాత పోలీసులు ఆ కేసులను ఛేదించి పట్టుకోవడం వరకు పర్వాలేదనిపించినా అసలు దొంగతనాలు నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు లేకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక దొంగతనం జరిగిన తర్వాత అప్రమత్తమై ముందస్తుచర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలం కావడం వల్లే గతంలో ఎన్నడూ లేని విధంగా గజపతినగరం పురిటిపెంట గ్రామాల్లో దొంగతనాలు వరుసుగా జరుగుతున్నాయన్న విమర్శలు ప్రజల నుంచి బాహాటంగా వినిపిస్తున్నాయి.

## మంత్రి లోకేష్‌ను కలిసిన కన్వీనర్ రాము

- నామినేటెడ్ పదవుల కేటాయింపులో రజకులకు ప్రాధాన్యత కల్పించాలని వినతి



రణస్థలం, జూలై 28 ప్రభాతవార్త : రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్‌ను విజయ వాడలో తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంట్ రజక సాదికారిక కన్వీనర్ గురజాపు రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రజకుల్లో 90శాతం తెదేపాలో ఉంటూ ఆపార్టీ అభివృద్ధికి, విజయానికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన మంత్రికి తెలిపారు. త్వరలో కేటాయించనున్న నామినేటెడ్ పదవుల్లో రజక సాధికారిక కమిటీ సభ్యులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రిని ఆయన కోరారు. అలాగే రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రజకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని మంత్రి హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత వైకాపా పాలనలో రాష్ట్రంలో రజకులపై దాడులు, దౌర్జన్యాలు తప్పా అభివృద్ధి లేదని ఆయన ఆరోపించారు. తెదేపా పాలనలోనే రజకుల అభివృద్ధి చెందుతున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 50ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటేన్లు పునరుద్ధరణ చాలా సంతోషకరమన్నారు.

## మూడు ఇసుక లారీలు పట్టివేత



ఆముదాలవలస, జూలై 28 ప్రభాతవార్త : మండలంలోని చేపనపేట సమీపంలో ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న మూడు లారీలను శనివారం అర్ధరాత్రి పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. గతంలో చాలాసార్లు ఆ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ అధికారులు గోతులు తవ్వి ఎటువంటి ఇసుక తరలించకుండా ఏర్పాట్లు చేసినప్పటికీ ఇసుక అక్రమదారులు రాత్రి సమయంలో ట్రాక్టర్ల ద్వారా, లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం నిఘా పెంచడంతో అధికారులు అప్రమత్తమై ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లును, లారీలను పట్టుకుంటున్నారు. దీనిలో భాగంగా చేపనపేట సమీపంలో ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న మూడు లారీలను పట్టుకుని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు. ఒక జెజిబితో పాటు ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా హరికృష్ణ



మెళియాపుట్టి, జూలై 28 ప్రభాతవార్త : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీకాకుళం జిల్లా ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం జిల్లా ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దుక్క శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా పిల్లా హరికృష్ణ జనరల్ సెక్రటరీగా దివాకర్, వైస్ ప్రెసిడెంట్‌గా కిల్లి ప్రశాంత్, ట్రెజరర్‌గా పిన్నింటి సంతోష్‌రెడ్డి, వెల్ఫేర్ సెక్రటరీగా గౌతమి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా షావుకారి నవీన్ చౌదరి, జాయింట్ సెక్రటరీగా ఆశ లత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహాలక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన హరికృష్ణ మాట్లాడుతూ గ్రామ ఉద్యాన సహాయకులకు ఎటువంటి సమస్యలున్నా పై అధికారులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఉద్యోగుల సమస్య మీద నిరంతరం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్, శ్రీరాములు, గంగరాజు, రాణమ్మ, నిర్మల, ఝాన్సీ, సుశీల, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఆర్ ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్‌కు అనూహ్య స్పందన

పాతపట్నం, జూలై 28 ప్రభాతవార్త : ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్సీపై పెట్టడం, పాతపట్నం నియోజకవర్గంలో డిఎస్సీ అభ్యర్థులు అభ్యర్ధన మేరకు రాష్ట్రస్థాయి అత్యున్నత ఫ్యాకల్టీతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రెండు వారాలు క్రితం ఏర్పాటు చేసిన ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ సెంటర్‌కు విశేష స్పందన రావడం జరిగింది. జిల్లాలోనే అత్యధిక పోస్టులు నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులకు రావాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణలో భాగంగా ఆదివారం రాష్ట్రస్థాయిలో సైకాలజీలో పేరొందిన జామి నాగరాజుతో క్లాస్‌లు ఇప్పించడం జరిగింది. అలాగే నేటికీ అభ్యర్థులు సంఖ్య పెరుగుతుండడంతో ఎమ్మెల్యే సూచన మేరకు రెండో బ్యాచ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### సిహెచ్‌సి, పిహెచ్‌సిలలో

## వైద్యులు, మందులు కొరత లేకుండా చూడాలి



పాతపట్నం, జూలై 28 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లలో వైద్యులు, పరికరాలు, మందులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సచివాలయంలో కలిసి విన్నవించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. అలాగే వైద్య సేవలను మరింత అందించేందుకు 50 పడకలు గల పాతపట్నం సిహెచ్‌సిని 100 పడకలకు పెంచాలని వినతిపత్రం సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా కొత్తూరులో గతంలో మంజూరై పాలకొండకు తరలించబడిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను యధావిధిగా కొత్తూరులోనే ఏర్పాటు చేసేటట్లు చూడాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## శ్రీ సత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా పథకానికి ఆర్థిక సాయం



పాతపట్నం, జూలై 28 ప్రభాతవార్త : టెక్కలి శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా పథకనకు పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు 18వేల రూపాయలు చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీసత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు చేతుల మీదుగా రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ బోయిన నరసింహమూర్తికి అందజేయడం జరిగింది. కార్యక్రమం శ్రీకాకుళంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## లైబ్రరీలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలి



విజయనగరం, జూలై 28 ప్రభాతవార్త : విజయనగరం పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంవిఆర్ కృష్ణాజి స్థానిక ఎమ్మెల్యేకు టిడిపి కార్యాలయం అశోక్‌బంగ్లాలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఇప్పటికే జిల్లా కేంద్రంలో మూడు చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. గతంలో గోషా, న్యూపూర్ణ మున్సిపల్ కార్యాలయం సెంటర్, కాంప్లెక్స్ పరిధిలో ఏవైతే ఏర్పాటు చేసామో వాటికీ ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం కొత్తగా అన్న క్యాంటీన్లకు ప్రతిపాదనలు పెడితే కచ్చితంగా లైబ్రరీలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇ.ఆనంద్, నగర అధ్యక్షులు ఎస్.శివాజీ, నగర ప్రధాన కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



ఇచ్ఛాపురం, జూలై 28 ప్రభాతవార్త : ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ పరామర్శించారు. దానంపేటకు చెందిన మాజీ సైనికోద్యోగి తిప్పన రమణారెడ్డి కుమారుడు తిప్పన విఘ్నేష్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సత్యసాయి స్కూల్ కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం కార్యకర్త బచ్చు శంకర్ కుమార్తె ఇటీవల మృతి చెందింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కంచిలి మార్కెట్ కమిటీ సెక్రటరీ సి.హెచ్.తాతారావు మృతి చెందారు. ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాళ్ల ధర్మారావు, ఆశి లీలారాణి, కృష్ణయ్య, జన్నెల సంతోష్, సుభాష్‌రౌళో, కాళ్ల జయదేవ్ యాదవ్, రెయ్యి జాని, నందికి జాని, కాళ్ల దిలీప్ యాదవ్, ఆశి చిరంజీవులురెడ్డి, పత్రి తవిటయ్య, నీలాపు వెంకటరెడ్డి, బబుల మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో సచివాలయం, పంచాయతీ కార్యలయం



కంచిలి, జూలై 28 ప్రభాతవార్త : కంచిలి మండల హెడ్‌క్వార్టర్ కంచిలి గ్రామంలో సచివాలయం, పంచాయతీ కార్యాలయం అంధకారం అలముకుంది. ఈ పంచాయతీలో లక్షలాది రూపాయలు నిధులు ఉన్నప్పటికీ అధికారులు ఖర్చు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. గత మూడు నెలలుగా కంచిలి మెయిన్ రోడ్డులో వీధిలైట్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సచివాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద కూడా వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం హాస్యాస్పదం. పంచాయతీ అధికారు లకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా అధికారులు గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి



హిరమండలం, జూలై 28 ప్రభాతవార్త : రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం హిరమండలం ఎంపిడిఓ సమావేశ మందిరంలో ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అన్నిశాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సభ్యుల ప్రశ్నలకు, సమస్యలకు ప్రభుత్వం తరపున సమాధానాలు చెబుతూ భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులపై శాఖలవారీగా ప్రణాళికలు సిద్ధం చేస్తే దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుద్ధయంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్‌రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ డి.వెంకటరమణ, ఎంపిడిఓ స్వరూపారాణి, జడ్పిటీసీ పోగిరి బుచ్చిబాబు, ఎంపిపి తులుగు మేనక, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నౌపడలో వైరల్ హెపటైటిస్ డే ర్యాలీ



సంతబొమ్మాలి, జూలై 28 ప్రభాతవార్త : మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని నందిని ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ హెపటైటిస్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ నందిని మాట్లాడుతూ కాలేయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఈ వ్యాధిని అదుపులో ఉంచవచ్చని ఆమె తెలిపారు. హెపటైటిస్‌పై అశ్రద్ధ వహిస్తే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని వివరించారు. హెపటైటిస్ వంటి కాలేయ వ్యాధులు సంక్రమిత రక్తంతో సంబంధం ఉన్న రక్త ఉత్పత్తులను సంక్రమిత సిరంజీలు లేదా సూదులు పంచుకోవడం, తల్లి నుండి శిశువు వరకు పుట్టుక సమయంలో సంక్రమణ రక్షణ లేని లైంగిక సంబంధాలు కలిగి ఉండడం శానిటేషన్ పాటించకపోవడం వంటి కారణాలు వలన ఈ వ్యాధి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఓ గోవిందరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్ధుల్లో నైపుణ్య సాధనే శిక్షా సప్తాహ్ లక్ష్యం



కంచిలి, జూలై 28 ప్రభాతవార్త : నూతన సాంకేతిక విద్యాబోధన ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను సాధించాలన్నదే శిక్షాసప్తాహు లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి 2 చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా విధానం అమలులో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చి నాలుగు ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 22 నుండి 29 వరకు శిక్షణ సప్తాహు పేరుతో రాష్ట్ర సమగ్ర శిక్ష వారోత్సవాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి నూతన పాఠ్యపుస్తకం పద్యభాగం నుండి శ్రీకృష్ణుని భక్తిరాగాలు వినిపిస్తూ మీరాబాయి కీర్తనలను ఆలపించారు. భాషోపాధ్యాయులు నిరంజన్ మాట్లాడుతూ పాఠ్యాంశాలకు సంబంధించి ఇతర అంశాలను ప్రాజెక్టు ద్వారా విద్యార్థులతో చేయించి తద్వారా విద్యార్థులకు బాసపై మక్కువ కల్పించే ప్రయత్నం చేస్తున్నానన్నారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షయ మీరాబాయి వేషధారణతో జీవన పరిచయాలను భక్తికాలానికి సంబంధించి వివిధ అంశాలను రచనలతో కూడిన గోడపత్రికను చూపుతూ రాధే రాధే కీర్తనలను చక్కగా ఆలపించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజారాణి, శంకర్, ధర్మారావు, కాంతారావు, మోహన్, జగన్, నిరంజన్ పాల్గొన్నారు.

## బజాజ్ ఫిన్ సర్వ్ లార్జ్ క్యాప్ ఫండ్ ప్రారంభం

టెక్కలి, జూలై 28 ప్రభాతవార్త : బజాజ్ ఫిన్ సర్వ్ అసైట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ బజాజ్ ఫిన్ సర్వ్ లార్జ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ విభాగంలో ఒక ప్రత్యేకమైన ఫండ్, అధిక యాక్టివ్ షేర్‌తో మరియు ఎంపిక చేసిన 25-30 స్టాక్‌లపై దృష్టి కేంద్రీకరించే కేంద్రీకృత వ్యూహం, ఈ ప్రత్యేకమైన విధానంద్వారా ఫండ్ దీర్ఘకాలికంగా మెరుగైన రిస్క్ సర్దుబాటు చేసిన రాబడిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బజాజ్ ఫిన్ సర్వ్ లార్జ్ క్యాప్ ఫండ్ హై-కన్విక్షన్ స్టాక్ ఎంపిక విధానంతో కేంద్రీకృత పోర్ట్ పోలియోను కలిగి ఉంటుంది. అధిక యాక్టివ్ షేర్ స్ట్రాటజీని ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలంలో బెంచ్‌మార్క్ కంటే మెరుగైన పనితీరును అందించాలనే లక్ష్యంతో ఉంది. స్థిరమైన వృద్ధికి బలమైన సంభావ్యత కలిగిన వ్యాపారాలను గుర్తించడం ద్వారా భారతదేశ వృద్ధి కథనంపై దృష్టి కేంద్రీకరించబడింది. బాటమ్ అప్ పెట్టుబడి విధానాన్ని ఉపయోగించి, ఇది వ్యక్తిగత కంపెనీలు, వాటి ప్రాథమిక అంశాలు మరియు వృద్ధి అవకాశాలను నిశితంగా విశ్లేషిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి గణేష్ మోహన్ తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

- ప్రమాదకరంగా ఐరన్ స్తంభాలు
- ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలకు అల్లుకున్న తీగలు
- చినుకుపడితే పవర్ కట్



సంతబొమ్మాలి, జూలై 28 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ అధికారులు నిర్ల్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండగా, మరో వైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చేలా ఉంది. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మల గుండా వెళుతున్నా, ట్రాన్స్‌ఫార్మర్లకు తీగలు అల్లుకున్న వారు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదకర పరిస్థితులు నెలకొని ఉన్నాఇయ. మండలంలో నౌపాడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు తీగలు అల్లుకున్నా, అదే గ్రామంలో పలు వీధులలో లోవోల్టేజి సమస్య ఉన్నప్పటికీ పాత మేఘవరంలో లోఓల్టేజీ సమస్య తో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మరువాడ పంచాయతీలో చొక్కరవానిపేట నుంచి సూరడ అచ్చమ్మ ఇంటి వరకు విద్యుత్‌కేబుల్ మొత్తం అతకులతో ఉందని, వర్షాకాలంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు కనీసం స్పందించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతబొమ్మాలి నౌపూడ సబ్ స్టేషన్ పరిధిలో కనీసం జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదు. ఫలితంగా విద్యుత్‌సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కొన్ని చోట్ల విద్యుత్ తీగల వరకు దట్టంగా పిచ్చి తీగలు పాకి ఉన్నాయి. దాంతో అటు ప్రజల ప్రాణాలకు ఇటు నోరులేని పశువుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో విద్యుత్‌తీగలు చెట్ల మధ్య నుంచి వెళుతున్నాయి. దాంతో ఆ ప్రాంతంలో అటు విద్యార్థులు ప్రాణాలకు ఇటు పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందది.. నౌపూడ సబ్ స్టేషన్ పరిధిలో గల రొయ్యల సాగుకు విద్యుత్ సిబ్బంది అధిక ప్రాధాన్యత ఇస్తుంటారని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. నౌపడ మెయిన్ రోడ్డు వద్ద, పెద్ద వీధిలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించడం లేదా ఎక్సే గ్రేషియా ప్రకటించడం కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిది కదా అని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మోసాల పట్ల పారా హుషార్!



ఇచ్ఛాపురం, జూలై 28, ప్రభాత వార్త : ఇటీవలి జరుగుతున్న మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ మేరకు జిల్లా క్లూస్ టీమ్ హెచ్చరికలను టౌన్ ఎస్ఐ వి.సత్యనారాయణ వివరించారు. బ్యాంకు నుండి మాట్లాడుతున్నాము మీ ఓటిపి చెప్పండి అని, మీ ఆధార్ అప్డేట్ ఓటిపి చెప్పండి అని,మీషో, ఫ్లిప్కార్ట్, అమెజాన్ నుండి స్క్రాచ్ కార్డ్, లాటరీ కార్, కాష్ అని ముందుగా టాక్స్ కోసం డబ్బులు పే చేయండి అని అన్నారు. ఆన్లైన్ ఉద్యోగాలు అని ఆర్డర్ ఇచ్చి తరువాత మీ వలన కంపెనీకి తీర నష్టం వచ్చిందని కేస్ అయింది అరెస్ట్ చేస్తామని బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అస్లీల వీడియో చాట్ చేసి ఫోటోలు తీసి డబ్బులు ఇమ్మని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఏటిఎంల వద్ద వాటి వినియోగం సరిగా తెలియని వారి దగ్గర వారి కార్డ్ తీసుకొని ఓటిపి తెలుసుకొని, వేరే కార్డ్ వాళ్లకు ఇచ్చి, కార్డ్‌లో వున్న సొమ్ము విత్ డ్రా చేస్తున్నారు(మోసగాడు టోపీ దరిస్తాడు అని చెప్పారు). నాకు డబ్బులు అవసరం, నేను హాస్పిటల్‌లో వున్నాను అని మనకు పరిచయం వున్న ఫేస్ బుక్ మిత్రుల ఫేక్ ప్రొఫైల్ చాట్ ద్వారా డబ్బులు అడగడం కూడా జరుగుతుంది అని అన్నారు. ఆన్లైన్ ఆర్డర్ కాన్సిల్ విషయంలో లింక్ ద్వారా మీ డబ్బులు వస్తాయి లింక్ క్లిక్ చేయండి అని అడిగి తద్వారా మోసం. మీ ఎకౌంట్ లో చాలా డబ్బులు ఉన్నాయి... మేము హోమ్ ఆఫైర్స్ నుండి కాల్ చేస్తున్నాము... మీ డబ్బులు వాళ్ళు ఒక నెంబర్ చెప్పి ట్రాన్స్ ఫర్ చేయమనడం. మీరు ఆన్లైన్ మోసానికి గురి అయినట్లు మీరు గుర్తిస్తే ఎట్టి ఆలస్యం చేయకుండా సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబరు 1930 కి కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని చెప్పారు. మీ ఏ టీ ఎం కార్డ్ బ్లాక్ అయింది ఓటిపి చెప్పమని అడగటం.. అపరిచిత వ్యక్తులు మన ఫోన్ అడిగి మాట్లాడి తద్వారా మోసం చేయడం. క్యూ అర్ కోడ్ పై మరొక క్యూ అర్ కోడ్ అంటించడం. (వీది వర్తకుల క్యూ అర్ కోడ్) కొనుగోలు దారుడు పే చేసిన డబ్బులు వర్తకుని ఖాతాలో పడవు. మీ వాహనం ఆక్సిడెంట్ అయింది డబ్బులు పంపండి అని. బంగారం తక్కువ రేటుకి ఇస్తామని, మహిమ గల నాణెము, విగ్రహం అమ్ముతాము అని, పేరు గల ఆన్లైన్ సైట్‌లో తప్ప తక్కువ రేటు చూసి గుర్తింపు లేని ఆన్లైన్ సైట్‌లో కొనుగోలు చేయడం. గుర్తింపు లెని ఆన్లైన్ సైట్ లో లోన్స్ తీసుకోవడం... ముఖ్యంగా లోన్ యాప్‌లు బెట్టింగ్ యాప్‌లు వాడడం. ఓ ఎల్ ఎక్స్‌లో వస్తువుల కొనుగోలులో ఫేక్ ఫోటోల మోసం.. మీ ఫోన్ నెంబర్ రాండమ్‌లో మీకు కార్ లేదా విలువైన వస్తువులు లాటరీ వచ్చిందని చెప్పడం మీ అకౌంట్‌లో డబ్బులు పొరపాటున పడ్డాయి దయచేసి తిరిగి మాకు పంపండి అని, కొత్త ప్రభుత్వ పథకాల పేర్లు చెప్పి మోసం (ఉదాహారణ కు ఉచిత గ్యాస్ సిలెండర్) నేరగాళ్లు నిరంతరం కొత్త కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారు కావున మన అప్రమత్తతే మనకు రక్ష అని అన్నారు. పై విషయంలో ఎట్టి పరిస్థితి ఎదురైనా ఆలస్యం చేయకుండా పోలీస్ వారిని సంప్రదించి తగు సహాయం పొందాలని చెప్పారు.

## కాలు ఇన్ఫెక్షన్ బాధితునికి హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత



కోటబొమ్మాలి, జూలై 28, ప్రభాత వార్త : కోటబొమ్మాలి మండలం సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన రోణంకి యుగంధర్ (22) కాలు ఇన్ఫెక్షన్ అయ్యి, మంచానికే పరిమితం అయ్యారు. వైద్య చికిత్స పొందుతున్నారు. వారి ఇబ్బందులు తెలుసుకున్న కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంఘం తరపున వైద్యఖర్చుల నిమిత్తం రూ.10,000 అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఇరానీ రాజు, జీరు రామకృష్ణ, కిట్టు , బాల, రమణ , రాము, రాజు, రవి, సంతు పాల్గొన్నారు.

## జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకువెళ్లాలి

### పార్టీలకతీతంగా అందరూ అభివృద్ధికి సహకరించాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పీరియా విజయ

శ్రీకాకుళం, జూలై 28, ప్రభాత వార్త : అన్ని శాఖల అధికారుల సమన్వయం తో జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకు వెళ్లాలని, పార్టీలకతీతంగా అందరూ అభివృద్ధికి సహకరించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పీరియా విజయ పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడు స్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనిం చేలా సమిష్టిగా పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మరియు స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. తొలిత 2వ స్థాయి సంఘ సమావేశం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు పిరియా విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## ఆట



# ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం


### ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మనూకు కాంస్యం

### ఫైనల్స్‌కు చేరిన మరో ముగ్గురు షూటర్లు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ షూటర్లు తొలి రోజు నిరాశపరిచినా, రెండో రోజు ఆదివారం పతకాలపై ఆశలు రేకెత్తిస్తున్నారు. ఇందులో భాగంగా భారత్ తొలి పతకంతో ఖాతా తెరిచింది. మరో ముగ్గురు ఫైనల్స్‌కు చేరుకున్నారు. పారిస్‌లో ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ మనూ బాకర్ పతకాన్ని సాధించగా, మనూ ఫైనల్స్‌లో 221.7 పాయింట్లతో 3వ స్థానం తెచ్చుకుని కాంస్య పతకాన్ని ముద్దాడి భారత్‌కు తొలి పతకాన్ని అందించిన ఘనత తెచ్చుకుంది. షూటింగ్ విభాగంలో పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా మనూ బాకర్ నిలిచింది. ఇక తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఓయె జిన్ 243.2 పాయింట్లతో స్వర్ణం, కిమ్ యోజి 241.3 పాయింట్లతో రజతం పతకాలను దక్కించుకున్నారు. కాగా శనివారం మనూ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటలో క్వాలిఫయర్స్‌లో అద్భుతమైన ప్రదర్శతో అదరగొట్టి 580.27 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఎయిర్ పిస్టల్ సింగిల్స్‌లో 20 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన భారత్ షూటరూ మను రికార్డు సృష్టించింది. ఈ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆరు సిరీస్‌లకు సంబంధించి మొదటి సిరీస్‌లో 97 పాయింట్లు, రెండో సిరీస్‌లో 97, మూడో సిరీస్‌లో 98, నాల్గో సిరీస్‌లో 96, ఐదో సిరీస్‌లో 96, ఆరవ సిరీస్‌లో 96 పాయింట్లు సాధించింది. మొదటి మూడు సిరీస్‌లలో సాధించిన పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో చేరింది. అనంతరం అదే జోరు కొనసాగించిన మూడో స్థానం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను బాకర్ సాధించిన 27 బుల్‌సీలే అత్యధికం, ఇతర షూటర్లు ఈ స్థాయిలో బుల్‌సీలు సాధించ లేకపోవడం గమనార్హం. తాజాగా ఆదివారం నాటి ప్రదర్శనలో మరోసారి సత్తా చాటి పతకాన్ని కైవసం చేసుకుంది.

**ఫైనల్‌కు చేరిన మరో ముగ్గురు షూటర్లు**

పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో మరో ముగ్గురు ఫైటర్లు ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరిలో మహిళల విభాగం నుండి ఒకరు,



పురుషుల విభాగం నుండి ఇరువురు ఉన్నారు. భారత్ మహిళా షూటర్ రమితా జిందాల్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఆదివారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో 10 మీటర్ల మహిళల విభాగంలో ఈ అర్హత సంపాదించింది. ఈ క్వాలిఫికేషన్ రౌండ్‌లో రమితా 631.5 పాయింట్లు సాధించి 5వ స్థానంలో నిలిచింది. అలాగే వీరితో పాటు ఇదే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్జున్ బాబుటా కూడా ఫైనల్‌కు చేరాడు. అతను 630.1 స్కోరుతో 7వ స్థానంలో నిలిచాడు. ఇదే విభాగంలో పోటీ పడిన మరో షూటర్ సందీప్ సింగ్ 12వ స్థానాన్ని తెచ్చుకున్నాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్స్ ఈ నెల 29వ తేదీన జరగనుంది.



# నేడు అర్జెంటీనాతో భారత్ ఢీ

### పారిస్ పతక పోరులో ఇప్పటికే కివీస్‌పై సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టుకు కఠిన పరీక్ష ఎదుర్కోనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌పై ఉత్కంఠ భరింతంగా జరిగిన తొలి పోరులో గెలుపొందిన భారత్ జట్టుకు, సోమవారం అసలు పరీక్ష ఎదురు కానుంది. ఈ నెల 29వ తేదీన అర్జెంటీనాతో తలపడాల్సి ఉంది. కాగా తొలి పోరులో భారత్ ప్లేయర్లు హర్మన ప్రీత్ సింగ్, వివేక్ సాగర్, మన్‌దీప్ సింగ్ గోల్స్ చేయగా,న్యూజిలాండ్ జట్టులో సైమన్ చైల్డ్, సామ్‌లేన్ తమ జట్టకు గోల్‌స అందించారు. మ్యాచ్ ప్రారంభంలో న్యూజిలాండ్ జట్టు దూకుడుగా ఆడింది. ఆట 8వ నిముషంలో సామన్ లేన్ ఓ సూపర్ గోలత్‌తో తమ పాయింట్ల ఖాతాతెరిచాడు. అలా తొలి క్వార్టర్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంతో టాప్‌లో చేరుకుంది. అయితే రెండో క్వార్టర్‌లోని 24వ నిముషంలో దక్కిన ఫెనాల్టీని మన్‌దీప్ సింగ్ గోల్‌గా మరిచి స్కోరును సమం చేశాడు. ఆ తర్వాత నుండి ఎంత ప్రయత్నించినా కూడా ఇరు జట్టకు ఒక్క గోల్ కూడా దక్క లేదు. ఈ నేపథ్యంలో మొదటి క్వార్టర్‌ను 1-1తో ముగించాల్సి వచ్చింది. ఇక వివేక్ సాగర్ కొట్టిన గోల్‌తో 2-1 స్కోర్‌తో భారత్ మూడో క్వార్టర్‌లో ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత కివీస్ గోల్ కొట్టేందుకు ప్రయత్నించినప్పటికీ భారత్ గోల్ కీపర్ శ్రీజేష్ వాటిని అడ్డుకుంటూ వచ్చాడు. అలా 2-1 ఆధిక్యంతో మూడో క్వార్టర్ పూర్తైయింది.

# భారత్ వరుస విజయాలు

### బ్యాడ్మింటన్‌లో సింధు ఫస్ట్ రౌండ్‌లో గెలుపు

### టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ క్వాలిఫై.. రోయింగ్‌లో ఫైనల్‌కు పన్వర్

### బాక్సింగ్‌లో పంచ్ పవర్ చూపిన నిఖత్ జరీన్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజు భారత్ వరుస విజయాలతో కొనసాగుతోంది. బ్యాడ్మింటన్‌లో తెలుగు తేజాలు భారత్ స్టార్ షట్లర్ విపి సింధు, టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ శుభారంభంతో అదరగొట్టారు. సింధు తొలి రౌండ్‌లో ఘన విజయంతో ఈ ఒలింపిక్స్ జర్నీని మొదలుపెట్టింది. ఒలింపిక్స్ పోటీల్లో భాగంగా ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆదివారం నిర్వహించిన బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో సింధు గెలిచింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన క్రీడాకారిణి ఫతీమత్ నబాబా అబ్దుల్ రజాక్‌పై సునాయాసంగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సింధుకు రజాక్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుస గేమ్‌ల్లో సింధు రజాక్‌ను చిత్తుగా ఓటమి పాల్చేసింది. కేవలం 29 నిముషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌ను సింధు 21-9, 21-6 తేడాతో గెలుపొందింది. సింధు తన రెండో గ్రూప్ మ్యాచ్‌లో ఎస్తోనియా షట్లర్ క్రిస్టిన్ కూబాతో తలపడనుంది. గ్రూప్ స్టేజ్‌లో ఈ నెల 31వ తేదీన క్రిస్టినా కూబాతో సింధు పోటీ జరుగుతుంది.

**టేబుల టెన్నిస్‌లో శ్రీజ, రోయింగ్‌ల పన్వర్ క్వాలిఫై న**

పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజు ఆదివారం టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ, రోయింగ్‌లో బల్‌రాజ్ పన్వర్ బోణీ కొట్టారు. తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. శ్రీజ తన ప్రత్యర్థిపై వరుస సెట్లలో విజయం సాధించింది. కేవలం 30 నిముషాల్లో ప్రత్యర్థిని చిత్తు చేసింది. శ్రీజ రౌండ్ ఆఫ్ 64 మ్యాచ్‌లో విజయం సాధించింది. స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కల్బర్గ్‌పై గెలుపొందింది. క్రిస్టినాపై 11-4, 11-9, 11-7, 11-8 తేడాతో నెగ్గింది. దీంతో శ్రీజ రౌండ్ ఆఫ్ 32కు క్వాలిఫై అయింది. మరోవైపు పురుషుల రోయింగ్ సింగిల్స్ స్కల్స్ రెపిచేజ్ రౌండ్‌లో భారత్‌కు చెందిన బల్‌రాజ్ పన్వర్ విజయం సాధించాడు. ఈ విజయంతో పన్వర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు.

**బాక్సింగ్‌లో తెలంగాణ అమ్మాయి నిఖత్ పంచ్**

ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ నిఖత్ జరీన్ పంచ్ పవర్ చూపించింది. 50 కిలోల విభాగంలో శుభారం చేసి 16వ రౌండ్‌లో అడుగు పెట్టింది. కఠిన మైన ప్రత్యర్థుల గ్రూఫ్‌లో ఉన్న నిఖత్ తొలి అడుగు ఘనంగా వేసింది. ఆదివారం జరిగిన బౌట్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరినా క్లొయొట్జర్‌ను నిచత్ చిత్తుగా ఓడించింది. ఆరంభం నుండే మాక్సీపై విరుచుకుపడింది. దాంతో మ్యాక్సీ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. ఏకపక్ష పోరులో 5-0తో గెలుపు సాధించింది. ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించిన తెలంగాణ అమ్మాయిని జడ్జీలు ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు.

# ఆసియా కప్ విజేత శ్రీలంక

### చెత్త ఫీల్డింగ్‌తో టైటిల్ పోరులో భారత్ ఓటమి



ఢిల్లీ: మహిళల ఆసియా కప్‌లో టీమిండియా ఫైనల్లో చేతులెత్తేసింది. చెత్త ఫీల్డింగ్‌తో భారత్ మహిళా జట్టు లంకేయుల చేతుల్లో ఘోర పరాభవానికి గురైంది. దీంతో ఆసియా కప్ విజేతగా శ్రీలంక మహిళా జట్టు నిలిచింది. స్వదేశంలో ఆదివారం జరిగిన మహిళల ఆసియా కప్ టోర్నీ ఫైనల్‌లో ఆతిథ్య శ్రీలంక జయభేరి మోగించింది. ఈ మెగా టోర్నీలో తొలిసారి విజేతగా అవతరించింది. అజేయంగా టైటిల్ పోరుకువచ్చిన భారత్ మహిళల జట్టుపై లంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 166 పరుగుల ఛేదనలో ఓపెనర్ చమరి ఆటపట్టు 61 పరుగులు, హర్షిత సమర విక్రమ్ 69 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి నాటౌట్‌గా టీమిండియాను ఉతికి ఆరేశారు.టీమిండియా చెత్త ఫీల్డింగ్ కూడా లంక బ్యాటర్లకు వరమైంది. కవిష దిల్హరి 30 పరుగులతో నాటౌట్‌గా కలిసి 73 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పిన సమర విక్రమ జట్టును విజయ తీరాలకు చేర్చింది. 18.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదిందిన లంక ట్రోఫీని సగర్వంగా అందుకుంది. దీంతో డిఫెండింగ్ ఛాంప్ టీమిండియా ఈసారి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. లంకతో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ జట్టు ఒక మోస్తరు స్కోరు మాత్రమే చేయగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. స్మృతి మంధాన 47 బంతుల్లో 60 పరులు, 10 ఫోర్లతో మెరుపు అర్ధ సెంచరీతో రాణించగా, ఆఖర్లో జెమీమా రోడ్రిగ్స్ 16 బంతుల్లో 29 పరుగులు,3 ఫోర్లు, ఒకసిక్స్, రిచా ఘోష్ 14 బంతుల్లో 30 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో భారత్ స్కోరు పెంచేందుకు కారణమయ్యారు. షఫాలీవర్మ 16 పరుగులు, ఉమా ఛత్రి 9 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 11 పరుగులు చేసి పేలవ ప్రదర్శనతో నిరాశ పరిచారు. పూజా వస్త్రాకర్ 5 పరుగులు, రాధా యాదవ్ ఒక్క పరుగుతో అజేయంగా నిలిచారు. శ్రీలంక బౌలర్లలో కవిష దిల్హరి 2 వికెట్లు, ప్రబోధిని, సచిని నిసంసల, చమారి ఆటపట్టు తలో వికెట్ పడగొట్టారు. దీంతో భారత్ స్వల్ప పరుగులకే పరిమితమైంది.

# అమ్మకానికి గుజరాత్ టైటాన్స్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్‌లో ఒకటిగా గుర్తింపు పొందిన గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ అమ్మకానికి వచ్చింది. దీంతో పలు ప్రముఖ సంస్థలు దీన్ని కైవసం చేసుకునేందుకు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్-2022 సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్‌ను సివిసి క్యాపిటల్స్ పార్టనర్స్ కంపెనీ 5,625 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. హార్థిక్ పాండ్యాని కెప్టెన్‌గా, ఆశీష్ నెహ్రా హెడ్ కోచ్‌గా ఎంచుకోవడంతో ఈ టీమ్‌పై అసలు ఎవరికీ సరైన అంచనాలు లేవు. పాయింట్ల పట్టికలో ఈ టీమ్ 10వ స్థానంలో నిలుస్తుందని చాలా మంది అంచనా వేశారు. అయితే 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అంచనాలకు మించి ఆడిన గుజరాత్ టైటాన్స్ హార్థిక్ పాండ్యా కెప్టెన్సీలో టైటిల్‌ను గెలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 సీజనులోనూ ఫైనల్‌కు చేరింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆఖరి బంతికి ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. రెండు సీజన్లతర్వాత హార్థిక్‌పాండ్యా,ముంబైఇండియన్స్‌కు తిరిగి వెళ్లిపోవడంతో 2024 సీజనుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# పసిడి నిల్వలున్న టాప్-20 దేశాలివే..


**న్యూఢిల్లీ, జులై 28:** బంగారానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉంది. పసిడికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఏ సీజన్‌లో అయినా బంగారం కొనుగోళ్లు జరుగుతూనే ఉంటాయి. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలలో అయితే పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. వినియోగదారులతో షాపులన్నీ కిటకిటలాడుతుంటాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా బంగారానికి డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. బంగారం అనేది పెట్టుబడుల్లో కీలక పాత్ర పోషిస్తుంటుంది. పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా బంగారం నిల్వకు డిమాండ్ పెరుగు



తోంది. సెంట్రల్ బ్యాంకులు మరోసారి బంగారానికి ప్రాధాన్యతనిచ్చే సురక్షిత ఆస్తిగా మొగ్గు చూపుతున్నాయి. ఇందులో అత్యధిక బంగారం నిల్వలు ఉన్న టాప్ 20దేశాల గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ ప్రకారం, దేశాలు తమ కరెన్సీ, నిర్దిష్ట పరిమాణంలో బంగారం మధ్య స్థిరమైన మారకపు రేటును నిర్ణయించడం ద్వారా తమ కాగితం కరెన్సీ విలువను బంగారంతో ముడిపెట్టాయి. ముఖ్యంగా జారీచేసిన ప్రతి యూనిట్ కరెన్సీ బంగారంలో సమానమైన విలువను కలిగి ఉంది. మొదటి స్థానంలో యుఎస్‌ఎ ప్రపంచంలో అత్యధికంగా 8,1336.46 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 2వ స్థానంలో జర్మనీ ఉంది. ఇక్కడ 3,352.65 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 3వ స్థానంలో ఇటలీ ఉంది. ఇక్కడ 2,451.84 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 4వ స్థానంలో ఫ్రాన్స్. ఇక్కడ 2,436.88 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 5వ స్థానంలో రష్యా. ఇక్కడ 2,332.74 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 6వ స్థానంలో చైనా ఉంది. ఇక్కడ 2,262.45 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 7వ స్థానంలో స్విట్జర్లాండ్ ఉంది. ఇక్కడ 1,040.00 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 8వ స్థానంలో జపాన్. ఇక్కడ 845.97 టన్నులు, 9వ స్థానంలో భారత్ ఉంది. మన దేశంలో 822.09 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 10వస్థానంలో నెదర్లాండ్స్. ఇక్కడ 612.45 టన్నులు, 11వ స్థానంలోటోక్యో. ఇక్కడ 570.30 టన్నుల బంగారం నిల్వలు, 12వ స్థానంలో తైవాన్ ఉంది. ఇక్కడ 423.63 టన్నుల బంగారం నిల్వలు, 13వ స్థానంలో పోర్చుగల్. ఇక్కడ 382.63 టన్నుల బంగారం నిల్వలు, 14వ స్థానంలో పోలాండ్ ఉంది. ఇక్కడ 359.89 టన్నుల బంగారం నిల్వలు, 15వ స్థానంలో ఉబ్బెకిస్థాన్. ఇక్కడ 357.69 టన్నుల బంగారం నిల్వలున్నాయి. 16వ స్థానంలో సౌదీ అరేబియా ఉంది. ఇక్కడ 323.07 టన్నుల బంగారం, 17వ స్థానంలో ఖాజాకిస్థాన్ ఉంది. ఇక్కడ 310.62 టన్నుల గోల్డ్ నిల్వలున్నాయి. 18వ స్థానంలో యూనైటెడ్ కింగ్‌డమ్ (యుకె) ఉంది. ఇక్కడ 310.29 టన్నుల బంగారం నిల్వలు, 19వ స్థానంలో లెబనాన్ ఉంది. ఇక్కడ 286.83 టన్నుల బంగారం నిల్వలు, 20వ స్థానంలో స్పెయిన్ ఉంది. ఇక్కడ 281.58 టన్నుల బంగారం నిల్వలున్నాయి. దేశాలు బంగారం నిల్వలను నిర్వహించడానికి ఒకటి కాదు, అనేక కారణాలున్నాయి. మొట్టమొదట బంగారం ఒక స్థిరమైన, ఆధారపడే విలువ గల స్టోర్‌గా గుర్తింపు ఉంది.

# ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్ అంటే..

**న్యూఢిల్లీ, జులై 28:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో మరో కొత్త పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే. అదే ఎన్‌పిఎస్ వాత్సల్య. దీని గురించి తెలుసుకుందాం. ఇది పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ దీర్ఘకాలిక పొదుపుపథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లలపేరుపై పాలసీలు తీసుకోవచ్చు. లేకపోతే పెట్టవచ్చు. పిల్లలకు మెజారిటీ వయసు వచ్చాక ఈ పథకాన్ని నేషనల్ పెన్షన్ సిస్టమ్ స్కీమ్ (ఎన్‌పిఎస్)గా మార్చుకునే వీలు కూడా ఉంటుంది. పిల్లల భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పిల్లల పేరుతో కొంత డబ్బును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉన్నది. పోస్టాఫీసులు, ఏదైనా జాతీయ బ్యాంకులో నేషనల్ పెన్షన్‌స్కీమ్ కింద వాత్సల్య ఖాతానుతెరవాలి. పిల్లల తల్లిదండ్రులు ప్రతి నెలా నిర్దిష్ట వ్యవధిలో ఖాతాకు డబ్బులను బదిలీ చేస్తూ పొదుపు చేయవచ్చు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్‌పిఎస్‌స్కీమ్ తరహాలోనే పని చేసినా, ఈ పథకం 18 యేళ్లలోపు స్కీమ్ అయినందున కాస్త భిన్నంగా ఉండనుంది. పిల్లలు మెజారిటీ వయసు దాటాక ఈ పథకాన్ని సాధారణ ఎన్‌పిఎస్ ఖాతాగా మార్చేందుకు అవకాశం ఉంది. ఈ పథకం కింద పిల్లలకు ప్రారంభంలో ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎన్‌పిఎస్‌లో పెట్టుబడి పెట్టడం 18యేండ్ల నుంచి 65 యేళ్ల వరకు లేదంటే, రిటైల్‌మెంట్ వరకు ఉంటుంది. 70యేండ్ల వరకు అకౌంట్‌ను కొనసాగించొచ్చు. రిటైర్‌మెంట్ తర్వాత మెచ్యూరిటీ సమయం, 60 సంవత్సరాలు వచ్చిన సమయంలో ఉద్యోగి మొత్తం ఫండ్‌లో కనీసం 40శాతంతో యాన్యుటీప్లాన్ తీసుకోవాలి. ఈ ఫండ్‌లో 60శాతం మొత్తాన్ని ఒకేసారి విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇందులో సాధారణంగా ఇతర పొదుపు పథకాలకంటే ప్రభుత్వం అందించే వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది. ఈక్రమంలో స్కీమ్‌లో పెట్టుబడి పెడితే లాభం ఎక్కువగా ఉండే అవకాశంఉంటుంది. సాధారణంగా ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడి పెట్టే వారికి పన్ను మినహాయింపు లభించేవిషయం విదితమే. వాత్సల్యయోజనలో చేసే పెట్టుబడులకు కూడా పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందులో పెట్టుబడి పెడితే ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం ఉండదు.



## వాణిజ్యం

# యువ ఇన్వెస్టర్లకు సెబి హెచ్చరిక!

**ముంబై, జులై 28:** ప్రస్తుత కాలంలో ఇండియాలో స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం ఒక ట్రెండుగా మారింది. ఎక్కువగా ప్రస్తుత కాలంలో యువత రాకతో రిటైల్ ఇన్వెస్టర్ల పార్టిసిపేషన్ ఈక్విటీ మార్కెట్లలో పెరిగింది. అయితే ఇది ఒక విధంగా మార్కెట్లకు మంచిదే అయినప్పటికీ ఫలితాలు పూర్తిగా ప్రతికూలంగా ఉన్నట్లు వెల్లడైంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయుల్లో స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే ధోరణి పెరుగుతోంది. దేశంలో ఇతర పెట్టుబడి సాధనాలు, అవకాశాలతో పోలిస్తే మెరుగైన రాబడి కారణంగా ప్రజలు స్టాక్ మార్కెట్ వైపు ఆకర్షితులవుతున్నారు. అయితే ఈ క్రమంలో మార్కెట్లోకి డబ్బులు తెచ్చిపెడుతున్న ప్రతి ఒక్కరికీ లాభాలు రావడం లేదన్నది నమ్మకతప్పదు. వాస్తవానికి వీరందరూ కష్టపడి సంపాదించిన తమ డబ్బును మార్కెట్లలోకి తెచ్చి పెడుతున్నారు. ఈ క్రమంలో సెబి గణాంకాలు ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి. చాలా మంది ఇన్వెస్టర్లు ప్రత్యేకించి చిన్న పెట్టుబడిదారులు డెరివేటివ్ విభాగంలో కాకుండా సెగ్మెంట్లో ఇన్వెస్ట్ చేసినా స్టాక్ మార్కెట్లో నష్టాలను మూటకట్టుకుంటున్నారు. మార్చి 2023తో ముగిసిన గత ఆర్థిక సంవత్సరంలో ఇంట్రాడేలో ట్రేడింగ్ చేసిన ప్రతి 10 మంది పెట్టుబడిదారుల్లో 7 మంది నష్టాలను పొందినట్లు సెబి నివేదిక బట్టబయలు చేసింది. మార్కెట్లో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతున్నా కొద్దీ ఇంట్రాడేలో ట్రేడింగ్ చేసే వ్యక్తిగత ఇన్వెస్టర్ల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు సెబి గుర్తించింది. ఈక్విటీ క్యాష్ విభాగంలో ఇంట్రాడే ట్రేడ్‌లు చేస్తున్న పెట్టుబడిదారుల సంఖ్య 2018-19 నుంచి 2022-23కి ఏకంగా 300 శాతానికి పైగా పెరిగినట్లు సెబి పేర్కొంది. ఎఫ్అండ్ఒ




మాదిరిగా చాలా మంది యువ పెట్టుబడిదారులు కూడా ఇంట్రాడేలో పాల్గొంటున్నారు. ఇంట్రాడే విభాగంలో నష్టపోయిన పెట్టుబడిదారుల్లో 76శాతం మంది 30యేళ్లలోపు వారుగా నివేదిక చెబుతోంది. దీనికి ముందు మార్కెట్ రెగ్యులేటర్ డెరివేటివ్స్ విభాగంలో 90శాతానికిపైగా రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోతున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో చిన్న పెట్టుబడిదారులు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లకు దూరంగా ఉండాలని సెబి ఇన్వెస్టర్లకు సూచించింది.

# ఫండ్స్‌లో పెరుగుతున్న ఇన్వెస్టర్లు..

**ముంబై, జులై 28:** ప్రజల్లో పెరుగుతున్న ఆర్థిక అక్షరాస్యతతో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరిగిపోతుంది. ఆర్‌బిఐ గవర్నర్ కూడా ఇటీవల కుటుంబ పొదుపు కాస్తా బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్ల నుంచి మ్యూచువల్ ఫండ్స్‌లోకి వెళ్లిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్విటీ ఆధారిత మ్యూచువల్‌ఫండ్స్‌పై స్వల్పకాలిక మూలధన లాభాలు (ఎస్‌టిసిజి), దీర్ఘకాలిక మూలధన లాభాలు (ఎల్‌టిసిజి)పై పన్ను పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. దీంతో ఈక్విటీ ఫండ్లలో 50వేల సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) పద్ధతిలో 5యేళ్లు ఇన్వెస్ట్ చేస్తే ఇప్పటి వరకు 77,456 పన్ను చెల్లించాల్సి వచ్చేది. తాజా బడ్జెట్ ప్రతిపాదనతో అదికాస్తా 94,095కి పెరిగింది. ఎందుకంటే మ్యూచువల్ ఫండ్స్‌పై ఎస్‌టిసిజి పన్నును ప్రస్తుతం ఉన్న 15శాతం నుంచి 20శాతానికి కేంద్రం పెంచింది. అదే విధంగా ఎల్‌టిసిజి కూడా గతంలో 10శాతం ఉండగా, అది ఇప్పుడు 12.5 శాతానికి చేరింది. అయితే కొంత ఉపశమనం ఇస్తూ, ఎల్‌టిసిజి పన్ను మినహాయింపు పరిమితిని ఓ ఆర్థిక సంవత్సరంలో లక్ష నుంచి 1.25 లక్షలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిప్ ద్వారా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో నెలకు 10వేలు పెట్టుబడి పెడితే, హోల్డింగ్ వ్యవధి, పన్ను రేటును నిర్ణయించడానికి ప్రతి ఇన్‌స్టాల్‌మెంట్ విడిగా పరిగణించబడుతుందని గమనించాల్సి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లు రిడీమ్ చేయబడే సందర్భాల్లో పన్ను విధానాన్ని నిర్ణయించడానికి ఫస్ట్-ఇన్-ఫస్ట్-అవుట్ విధానాన్ని అనుసరిస్తారు.

# ఇండెక్సేషన్ తొలగింపుతో రియల్ ఎస్టేట్ డీలా!

**న్యూఢిల్లీ, జులై 28:** ఇండెక్సేషన్ ప్రయోజనాలు తొలగించడం వల్ల రియల్ ఎస్టేట్ మార్కెట్లోని పెట్టుబడిదారులకు, ప్రత్యేకించి దీర్ఘకాలికంగా ఆస్తులను కలిగి ఉన్న వారికి నష్టాన్ని కలిగిస్తుంది. దీని వల్ల రియల్ ఎస్టేట్ అమ్మకాలపై పన్ను విధించే మూలధన లాభం పెరుగుతుందని, అలాగే విక్రేతలకు కూడా పన్నుభారం ఎక్కువుతుందని నిపుణులు చెబుతున్నారు. అధిక పన్ను కారణంగా వారి రాబడి తగ్గుతుందని, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు ఆటంకంగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు. రియల్ ఎస్టేట్‌పై దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్టీసిజి) పన్ను కోసం ఆర్థిక మంత్రి తీసుకున్న నిర్ణయం ఆ రంగంలో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తొలగించడం వల్ల పన్ను భారం పెరుగుతుంది. అయితే పన్ను విధానాన్ని సరళీకృతం, హేతుబద్ధం చేయాలన్నదే దీని వెనుక ఉద్దేశమని చెబుతున్నారు. అలాగే ఎల్‌టిసిజి పన్ను రేటును 12.50శాతానికి తగ్గించారు. ఏది ఏమైనప్పటికీ, ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తొలగించడం వల్ల రియల్ ఎస్టేట్ లావాదేవీలపై అధిక పన్నుభారం పడవచ్చు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తవిధానం రియల్‌ఎస్టేట్ ఆకర్షణను తగ్గించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసివేయడం అనేది రియల్‌ఎస్టేట్ మార్కెట్‌ను దెబ్బ తీస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే పన్ను నిర్మాణాలను సరళీకృతం చేయడానికి స్వాగతించదగిన చర్య అని అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నును 20శాతం నుంచి 12.50 శాతానికి తగ్గించడంపై పలువురు అభినందిస్తున్నారు. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తీసివేసేందుకు ఈ తగ్గింపును తీసుకువచ్చినప్పటికీ, ఆస్తి లావాదేవీలలో మరింత లిక్విడిటీని ప్రోత్సహిస్తుందన్నారు.



ఇండెక్సేషన్ అంటే ద్రవ్యోల్బణం వల్ల డబ్బుకు కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం వల్ల పన్ను విధించే మూలధన లాభం తగ్గుతుంది. దీనివల్ల పన్ను చెల్లింపులు చాలా తక్కువగా ఉంటాయి. అయితే ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసివేయడం వల్ల ద్రవ్యోల్బణం కోసం సర్దుబాటు చేయకుండా అసలు కొనుగోలుధర ఆధారంగా పన్నులు లెక్కిస్తారు. కొత్త విధానంలో ఎల్టీసిజి రేటు తక్కువగా ఉన్నప్పటికీ, మూలధన లాభంపై పన్ను అధికంగాపడుతుంది. రియల్ ఎస్టేట్ ఆస్తుల విక్రేతలకు ఇబ్బంది కలుగుతుంది. దీనివల్ల పాత ఆస్తులను విక్రయించేవారు అధికంగా పన్ను చెల్లించాల్సి వస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.